మణిమంజరి

వాఙ్మయ యోగ
పరిశోధన
విశేష సంచిక

9

వేటూరి ప్రభాకర శాస్త్రి
మెమోరియల్ ట్రస్టు
హైదరాబాదు.

REQUEST

1. Manimanjari is usually published and dispatched by end of February and August of every year and will be dispatched under Certificate of Posting. As limited number of copies are being published any complaints regarding non receipt can be entertained if made within 15 days of dispatch and if required the Journal will be sent by Registered Post at Party's expense.

2. Prompt Payment of subscription is requested.

గ మ ని క

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు

సభ్యత్వముతో నిమిత్తము లేక మా యీ ఉద్యమమునకై తమకు తోచిన రీతిని సహాయపడదలచిన సహృదయుల తోడ్పాటును ట్రస్టువారు కృతజ్ఞతతో స్వీకరించగలరని మనవి చేయుచున్నాము. రూ. 250/- లకు పైబడిన విరాళములకు ఆదాయపు పన్ను మినహాయింపు వర్తించును.

మేనేజింగ్ ట్రస్టీ,
2-2-18/15/D/1, బాగ్ అంబర్ పేట,
హైదరాబాద్-500 013

మణిమంజరి

వాఙ్మయ యోగ పరిశోధన

సంచిక

సంపుటం 9 ఫిబ్రవరి, 1985

సంపాదకులు

డా॥ వేటూరి ఆనందమూర్తి

హైదరాబాదు

వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్ట్
2-2-18/15/D/1. బాగ్ అంబర్ పేట,
దేశముఖ్ కాలనీ, హైదరాబాదు-500 013.

"మణిమంజరి"

శ్రీ ప్రభాకరుల తొంభై యేడవ జయంతిని
పురస్కరించుకొని వెలువడిన
ప్రత్యేక సంచిక

విడిప్రతి : పదిహేను రూపాయలు

ట్రస్టు సభ్యులందరికి ఉచితము

ప్రకాశకులు :
వేటూరి ప్రభాకరశాస్త్రి మెమోరియల్ ట్రస్టు,
2-2-18/15/D/1, బాగ్ అంబర్ పేట,
దేశ్ముఖ్ కాలనీ, హైదరాబాదు-500 013.

ముద్రణ :
మాస్టర్ ఆర్ట్ ప్రింటర్స్
1-1-694/2/ఎ, గాంధీనగర్,
హైదరాబాదు-500 380.

విషయసూచిక

అభిప్రాయాలు

— ఇందు బ్రౌను-బ్రైను ఇద్దరున్నారు. వారిద్దరిని మీరు క్రౌన్ శీర్ష మందుంచారు. ఇందలి విశేషములు, ఎప్పుడు పూజ్యపాదులు శ్రీ ప్రభాకర శాస్త్రిలవారు, మన కోసం, సాహిత్యాభిమానులకు, విమర్శకాగ్రేసరులకు, జాగ్రత్తపరచినారో, అట్టివి.... పొదిగి వాసన వెలార్చు పుష్ప గుచ్ఛములుగా అందిస్తున్నారు. చాలా సంతోషము ....

—గురుజాడ రాఘవశర్మ

బందరు, 27/10/84

— సర్వాంగ సుందరంగా సంపాదించి బ్రౌన్-ప్రభాకరుల కీర్తికి తమరు నవదరించిన 'వాఙ్మయ విశేష సంచిక' సాహిత్య సరస్వతికి అమూల్య కంఠాభరణమని నేను భావిస్తున్నాను. ఈ సంచిక పరమ విశేషంగా వుండనడంలో ఎలాటి సందేహము లేదు....బ్రౌన్ చేసిన సాహిత్యకృషిని విస్మరించిన నేటి విద్యార్థిలోకానికి మీ గ్రంథం ఒక కనువిప్పు. బ్రౌనును ప్రకాశింపజేసిన ఘనత ప్రభాకరులదే. ఆవిధంగా బ్రౌన్-ప్రభాకర వర్ధంతి సంస్మరణం సాభిప్రాయం.

—ముదివేడు ప్రభాకరరావు

తిరుపతి, 29/10/84

— మణిమంజరి 8వ సంచిక విశేష విషయ భరితముగా నున్నది బ్రౌన్ గారిని సాహిత్య లోకానికి ప్రథమంగా పరిచయం చేసి వివరించిన పూజ్య శాస్త్రిగారి కృషిని దీనిలో చేర్చడం బాగున్నది. ఇప్పటి శోధకులకు నాటిశాస్త్రిగారి పరిశోధనను శోధించే ఓపిక శ్రద్ధ లేదు. శాస్త్రిగారు సేకరించిన చాటువుల్లో అముద్రితాలను ప్రతి సంచికలోను ప్రచురించగలరని ఆశంస. ఈ 8వ సంచికలోని విషయాలు చర్చా పటువుగాను,పరిశోధనప్రమాణములతోను ఉన్నందుకు ధన్యవాదములు.

—శ్రీ రంగాచార్య

పాలెం 14/11/85

ప్రకటన

"వేటూరి వారి పీఠికలు" ప్రచురణపూర్వ విరాళానికై వెనుక మేము చేసిన ప్రకటనమేరకు ఈ క్రింది వారు రూ. 45 పంపి, గ్రంథము కావలెనని కోరియుండిరి.

సర్వశ్రీ 1. బి.వి.యస్.సి రావు - బెంగుళూరు

2. కె. గంగరాజు – విశాఖపట్టణము

3 కుమారి యం విజయలక్ష్మి – పాకాల

4. డా॥ ఎ. కృష్ణప్రసాద్ – కొత్తావులపల్లి

5. డా॥ గూడూరి నమశ్శివాయ – విజయవాడ

6. ఇంద్రకంటి భానుమూర్తి – తిరుపతి

7. బులుసు వెంకటరమణయ్య – మద్రాసు

8. విజ్ఞాన పుస్తక నిలయము – అచ్చమపల్లి

గ్రంథము పెద్దదీ వ్యయప్రయాసలతో కూడుకొన్నదీ కావడం వలన అనుకొన్న ప్రకారం వెంటనే ముద్రించి పై వారికి అందించలేకపోతిమి. సాధ్యమైనంత త్వరలో ముద్రణ ముగించే యత్నం చేస్తున్నాము.

ప్రస్తుతం మా వద్ద లభించే గ్రంథాలివి—

1. నీతినిధి (18/–) D.P.L. సైటేషను నెం 1743/వి.తె. 800/73

2. ప్రబంధ రత్నావళి (15/–)
D.P.L. సైటేషను నెం॥ 11550/తె/300/1727

3. మణిమంజరి 1, 2, 3, 4, 5, 7, 8, 9 సంచికలు. ఒక్కొక్కటి రూ. 15/– D.P.L. ఆర్.సి. నెం. 2–ఇ 1/82 తేది 21–7–1982

4. కామధేనువు కథ 10/–

5 తంజావూరి ఆంధ్రరాజుల చరిత్ర 10/–

అచ్చులో నున్నవి—

వేటూరి వారి పీఠికలు–I

శృంగార శ్రీనాథము

చాటుపద్య మణిమంజరి–I

వ్యాసమంజరి–I

సంపాదకీయం

నానాటికీ కాగితం ధర పెరిగిపోతున్నది. అదీ సమంగా దొరకడంలేదు అచ్చుపనులూ మందకొడిగానే సాగుతున్నవీ మహానగరంలో. ఎలక్షన్లో, కర్ఫ్యూలో, కరెంటు పోవడాలో ఏదో ఒక కారణం కనిపిస్తూనే ఉంటోంది పనులు స్తంభించిపోవడానికి. అందువలన 8, 9 సంచికలు అనుకొన్న సమయానికి కాక కాస్త ఆలస్యంగానే వచ్చినవి. అందుకు పాఠకులు మమ్మి అర్థం చేసుకోగలరని ఆశిస్తూనే ఆపకుండా సంచికను అప్పో సొప్పో చేస్తూ వెలువరిస్తున్నందుకు అభినందిస్తున్నారినీ తెలుపడానికి ఆనందిస్తున్నాము.

బ్రౌన్–ప్రభాకర వర్ధంతి సంచికగా గత ఆగస్టులో వెలువడిన మణిమంజరి పలువురి ప్రశంసలనందుకొన్నది సంచికను చదివి మెచ్చిన వారందరికి మా ధన్యవాదాలు.

ఈ సంచికలో విశేషించి లేఖా వాఙ్మయాన్ని అందిస్తున్నాము మేము సేకరించగలిగిన లేఖలే వందలకొలదిగా నున్నవి. అవి అన్నీ విడిగా ఒక సంపుటంగా వ్యాఖ్యతో వెలువడవలసినవి. ట్రస్టువారి ప్రచురణల్లో, అదీ ఒకటి కాగలదు. పై ఆగస్టు మణిమంజరి నన్నిచోడని కుమారసంభవమును గూర్చిన ప్రత్యేక సంచికగా రూపుదిద్దుకుంటున్నది.

ఇదీ అదీ కూడా బ్రౌన్ సంచికవలెనే పాఠకుల మన్నన లందుకోగలవని ఆశిస్తున్నాము

మరో మూడేళ్ళలో–ప్రభాకర శత జయంతి (1988) మహోత్సవం నాటికి–ట్రస్టువారు చేపట్టిన కార్యకలాపాలన్నీ మీ సహకారంతోనూ, ఈశ్వరానుగ్రహంవల్లనూ నిర్విఘ్నంగా నెరవేరగలవన్న విశ్వాసం మాకున్నది, అదే మమ్మి ముందుకు నడిపిస్తున్నది. పనిచేయడం మా వంతు. ఫలాన్నికై ప్రతీక్షించడం మీ వంతు ప్రభాకరులు అభిమానించిన తెలుగుదేశమో పని చేసిన తిరుపతి దేవస్థానమో తగిన వనరులను నిధులను సమకూర్చి పని జరిపించడమే ఇక జరుగవలసిన తంతు. వేచి ఉందాము.

–సంపాదకులు

ఆంధ్రచ్ఛందోవిశేషములు

టి. రామచంద్రాచార్యులు

౧

బ్రహ్మశ్రీ వజ్ఝల చినసీతారామస్వామిశాస్త్రిలుగారు క్రొత్తగా నీనడుమ 'వీరసింహుఁడు' అని స్వయంకృతమును మంజరీరచనము నొక దానిని బ్రకటించిరి. దానిలో ద్విపదరచనమును గూర్చి చర్చను గల్పించుకొని యీ క్రిందివ్రాఁత వ్రాసిరి :

"చిన్నన్నగారి యష్టమహిషీకల్యాణములోని ద్విపదలక్షణమును విశ్వసించుచు నేఁటి లాక్షణికు లీ క్రిందిరీతి నభిప్రాయపడుచున్నారు. "ద్విపదమున నితరు లెవ్వరును బాటింపని ప్రాసయతి నీతఁడు చేర్చెను. రంగనాథరామాయణమునఁగాని, గౌరన హరిశ్చంద్రచరితమునఁగాని ప్రాసయతి యెక్కడను గానరాదు. ఈతఁడును, నీతని కనుయాయులగు శివకవులు మఱికొందరు మాత్రమే యీద్విపదప్రాసయతిని జేర్చిరి."

—బసవపురాణపీఠిక ౮౮—వ పుట.

సరిగాఁ బరిశీలింపకయే పీఠికాకర్త లిట్లు వ్రాసిరిగాని రంగనాథరామాయణమునఁ బ్రాసయతి ప్రయోగములును పదమధ్యపద్యావసాన ప్రయోగములును ననేక స్థలములం దగపడుచున్నవి.

౧. ప్రాసయతి.

ఎనసి గోహత్య చేసినవాని గతికి

౨. శరణార్థిఁ బ్రోవని దురితాత్ముగతికి

(రంగనాథరామాయణము ౧౩౧ వ పుట.)

౩. రసరసాన్నములను మెసవెడువాడు

(రంగ. రా. ౧౩౬–వ పుట)

౪. నిలువగాకుండ చిచ్చులు నొసంగుదువె

(రంగ. రా. ౧౩౭-వ పుట)

౫. అని తన పెండ్లివార్త ను నంతదాను.

(రంగ. రా. ౧౪౯-వ పుట)

ఇది యెల్ల 'వీరసింహుఁడు' అను శ్రీసీతారామస్వామిశాస్త్రిగారి గ్రంథపుఁ బీఠిక. ౨౦-వ పుట.

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు బసవపురాణ పీఠికలో ద్విపద రచనమునందు పాల్కురికి సోమనాథాదులగు శివకవులయు, రంగనాథాదులగు తదితర కవులయు మార్గములు వేఱుతీరుగలవి యని వ్రాసిన పీఠికాభాగమునకు శ్రీ సీతారామస్వామి శాస్త్రిగారు నిక్షేపించిన యాక్షేపగ్రంథభాగమే మీఁద నే నుదాహరించినది.

ఇందు శ్రీ సీతారామస్వామిశాస్త్రిగారు రంగనాథరామాయణముననుండియే ప్రాసయతి ప్రయోగముల నెత్తి చూపిరి గాని, గౌరన హరిశ్చంద్ర చరిత్రమున నుండి చూపరయిరి సమ్యక్పరిష్కృతితో ముద్రితమయిన హరిశ్చంద్ర ద్విపద లోనవి యగపడమి కారణము కాఁబోలును. ఇంచుమించుగా నేడువేలద్విపదలు గల సోమనాథుని గ్రంథమున ప్రాసయతులు వేలకొలఁదిగా వేలు నగపడు చుండఁగా నించుమించుగా పదునాఱువేల ద్విపదలు గల రంగనాథరామాయణ మున, ప్రతి ద్విపదకు రెండు చోటులందుఁ గానరావలసిన యతులలో పదునైదు వేల తొమ్మిదివందలపైఁ గొన్నిపదులకుం బై చిలుకు ద్విపదలందుఁ గాన రాక వ్రేళ్ళ సంఖ్యతో లెక్కింపఁదగిన ద్విపదపాదములందే కానవచ్చిన ప్రాసయతి కవిప్రయుక్తము గాక లేఖ కాది ప్రమాదపతిత మగునేమో యని సందేహించు టయు, చక్కఁగాఁ బరిశీలించి తత్త్వము నిర్ణయించు కొనుటయు సహృదయ రీతి యగును. అందును రంగనాథరామాయణ మింతదాఁక సమ్యక్పరిష్కార ముతో ముద్రితము గాదయ్యెను. సరిగాఁ బరిశీలింపకయే యట్లు వ్రాసినారని ప్రభాకరశాస్త్రిగారి నాక్షేపించునపుడు సీతారామస్వామిశాస్త్రిగారు సరిగాఁ బరిశీ

లించియే వ్రాసినారని గదా సహృదయ సామాన్యదృష్టికిఁ దోచును ! ప్రభాకర శాస్త్రిగారే ప్రమాదముపాలయి రని నమ్మి నేను వారి నడుగఁగా వారిట్లు నాకు బదులు చెప్పిరి.

''ఇట్టి యాక్షేపము నింతకు ముందే శ్రీబండారు తమ్మయ్యగా రాంధ్ర సాహిత్యపరిషత్ పత్రికలోఁ గాఁబోలును ప్రకటించిరి. వాఙ్మయవివాదరంగమున నుండి పెక్కేండ్లకుముందే యెడదొలఁగిన నే నేమియు బదులు వ్రాయనయితిని. తత్త్వమెఱుఁగఁగోరెదవేని నీవే చక్కఁగాఁ బరిశీలనము జరుపుదువుగాక" యనిరి. వారి తోడ్పాటుతోనే నేను కడుఁగుతూహలినై ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమునఁగల రంగనాథరామాయణపు వ్రాఁతప్రతులఁ బరిశీలించితిని. అట్లు పరిశీలింపఁగా శ్రీసీతారామస్వామిశాస్త్రి గారి యాక్షేపము నిరాధారమయి నదిగాను, పరిశీలింపక యే వ్రాసినదిగాను స్పష్టపడినది. ఎట్లనఁగా క్రీ. ౧౮౩౯వ సంవత్సరమున బ్రౌనుదొరగారు పదునైదు తాళపత్రప్రతులలోని పాఠములను పండితుల సాహాయ్యమున సేకరించి, కాగితమున కొక్కప్రక్క మాత్రమే వ్రాయించి ఎదిరిపుటమీఁద పాఠభేదములనెల్లఁ జేర్పించి బైండు చేయించిన రంగ నాథరామాయణప్రతిలో (నెం. ౧౧-౧౨-౧౪) నీక్రిందిపాఠము లున్నవి.

౧. 'ఎనసి గోహత్యచేసిన వానిగతికి'

సీ.శా. ఇచ్చిన పాఠము.

'చెనసి గోహత్యచేసిన వానిగతికి'

బ్రౌనువ్రాయించిన పాఠము.

'ఎనసి'కంటె 'చెనసి' సముచితార్థ సందర్భముగలదిగదా !

౨. 'శరణార్థి బోవని దురితాత్ముగతికి' సీ.శా.పా.

శరణార్థి బోవని చపలాత్ముగతికి' బ్రౌన్.పా.

'దురితాత్ముగతికి' అన్నపాఠము సరియైనది గాదనుటకు తర్వాతి ద్విపద మిదిగూడ సాధకము.

'పరులసొమ్ములకాసపడువాని గతికి
పరసతిఁ గోరిన పాపాత్ముగతికి'

'పాపాత్ముగతికి' యనియు 'దురితాత్ముగతికి' యనియు రెండు ద్విపదలలో నేకార్థకపదములఁ జెప్పుట చతుర రచనము గాదుగదా!

౩. 'రసరసాన్నములను మెసవెడువాఁడు. సీ.కా.పా.

'పొనర దివ్యాంబరంబులు గట్టువాఁడు
మునివృత్తి వల్కలంబులు గట్టినాఁడు
పొసగ రసాన్నముల్ భుజియించువాఁడు
కసరుగాయలఁ బ్రొద్దు గడపుచున్నాఁడు.'

బ్రౌ.పా.

'పొనర దివ్యాంబరంబులు' 'పొసగ రసాన్నముల్' అనియున్న బ్రౌ పాఠములో రచనాసౌందర్యము గలదుగదా!

౪. 'నిలువగాకుండ నిచ్చలు నొసంగుదువె.'

సీ.కా.పాఠము.

'కొలిచినవారికిఁ గోరి జీతములు
నిలువగాకుండ సన్నిధి నొసంగుదునె'

బ్రౌన్ పాఠము.

జీతములిచ్చు క్రింది నౌకరులు మోసగింపకుండుటకు (తనసన్నిధి). కావున 'నిచ్చలు' కంటె 'సన్నిధి' పాఠము సమంజసముగదా!

౫. 'అని తన పెండ్లివార్తను నంతదాను.'

సీ.కా.పాఠము.

'అని తన పెండ్లివృత్తాంత మంతయును.'

బ్రౌను పాఠము.

ఈరెండిట నేది రచన మనిపించు కొనునో యెఱుఁగఁజెప్ప నక్కఱలేదు గదా!

పయిబ్రాఁత ప్రతులతో శ్రీసీతారామస్వామి శాస్త్రిలుగా రిచ్చిన పాఠ మేదిగాని, యెందునుగాని కానరాలేదు. మఱియు ముద్రితగ్రంథమునునుండి శ్రీ

సీతారామస్వామిశాస్త్రిగా రుదాహరింపని పాఠము నొకదానిఁ గూడఁజూపు చున్నాఁడను.

'కడవఁజేసెడు పాపకర్మురాలైతి
నడురేయి నిన్ గడువడినిఁ బొమ్మంటి'

(అచ్చుప్రతి, అయోధ్యాకాండము, దశరథహతుఁడగు మునిబాలుని వృత్తాంతము.)

ఈపాఠము తప్పు. పరిశీలింపఁగా వ్రాఁతప్రతిలో ని ట్లున్నది :
'నడిరేయి నిన్ను నే నదికిఁ బొమ్మంటి.'

ఇట్టి వెన్నో కలవు:

ఇట్లు పరిశీలింపఁగా రంగనాథ రామాయణమునఁ బ్రాసయతి గలదని తలఁచుట సరిగాదనియేర్పడుచున్నది గదా !

౨

మరియును బసవపురాణ పీఠికలో శ్రీ ప్రభాకరశాస్త్రిగా రిట్లు వ్రాసిరి :

"మఱియు ద్విపదయు ద్విపదయుఁగలయునప్పు డొక్కపదమే ఇటు గొంతయు, నటుగొంతయునై యుండునట్లు రంగనాథాదు లెక్కడనుగూర్పరయిరి. 'ద్విపదతోద్విపద సంధిల నేకశబ్ద, మపుడు ప్రయోగింప నదియయుక్తంబు' అని చిన్నన్న స్పష్టముగా నిర్వచించినాఁడు. అయినను మన సోమనాథుఁ డీ నిర్ణయముంబాటింపఁలేదు.

౧. జాతులు మాత్రానుసంధానగణవి॰
నీతులు గాన యనియత 'గణైర'
'నియుఁ' బ్రాసోవా యనియు యతిర్వాయ......

౨. అతిశయప్రీతి బ్రహ్మాండపురాణ
మత'మహో మోహస్య మాహాత్మ్య' మనము

దల(' 'ద్రిపుంద్రం మోక్షదం త్యక్త' మన 'వి–
రళ మేత దన్యత్ర రమతే' యనగను
చితసూక్తి యట్ల వాసిష్ఠలైంగంబు.

—పండితారాధ్య చరిత్రము.

ఇట్లు గూర్చుట పండితారాధ్యచరితమందే హెచ్చుగా(గానవచ్చును. బసవపురాణమున నేద్విపద కాద్విపద విడ(బడియే యున్నది.''

పయి, ప్రభాకరశాస్త్రిగారి నిరూపణమునకు విరుద్ధముగా రంగనాథరామాయణమున ప్రయోగములు గలవని శ్రీ సీతారామశాస్త్రిలవారు 'పదమధ్యపద్యావసాన ప్రయోగములు' అని పేర్వెట్టి యీ క్రిందిపట్టుల(జూపిరి.

౧. తమతమ యిండ్లకు(దారర్థి నరుగ
శమితాత్ములగు మునిసంఘంబు 'లప్పు'
'డంత' నావృత్తాంత మాయోగదృష్టి.

రంగనా. ౩౭ పుట.

౨ విశ్వంబు కలగొని వెదకి నాయెదుట
నశ్వంబు గానక మీ రరుదేర వలవ
దని పల్క నాగాక —రంగనా. ౪౦. పుట.

౩. చిన్నారినూగారు సింగంపుగౌను
పొన్నపూబొక్కిలి వొదలెడు పిఱుదు
లూరుల తీరు... రంగనా. ౬౦ పుట.

౪. కౌసల్యాసతి వామకర మంటబట్టి
కై సేత లుడివోయి గతపుష్పకర్ణి
కారశాఖయు బోలి —రంగనా. ౩౪ పుట.
("కర్ణికార, పు. కర్ణికామృచ్ఛతి" శబ్దస్తోమ మహానిధి).

౫. వసుధ రాలెడి విరుల్ వర్షోపలములు
ముసురుతేనియసోన ముంచినవాన
గా నొప్పుచు వసంతకాలంబు.—రంగనా. ౧౯౦ పు.

శ్రీ ప్రభాకరశాస్త్రిలుగారు చెప్పిన లక్షణమునకు నుదాహరణములకును, శ్రీ సీతారామస్వామి శాస్త్రిలుగారు తథావిధములే యని రంగనాథ రామాయణ మునసుండి యెత్తి చూపిన యుదాహరణములకును సంగతియే లేదు. సంస్కృత శ్లోకములలో ''యతిర్విచ్ఛేదసంజ్ఞకః'' అన్న చొప్పున యతిస్థలములందుఁ గల్గు పదసంధివంటిది శ్రీ సీతారామస్వామిశాస్త్రిలుగారు చూపిన పదసంధి. అది కూడదని యెవ్వరును జెప్పలేదు. చిన్నన్న,

''ద్విపదతో ద్విపద సంధిల నేకశబ్ద
మపుడు ప్రయోగింప నది యయుక్తము''

అనెను. ప్రభాకరశాస్త్రిలును ద్విపదయు ద్విపదయుఁ గలయునపుడు ఒక్క పదమే యటు గొంతయు నిటు గొంతయు నుండునట్లు గూర్పరాదని వ్రాసిరి. దానికి లక్ష్యములుగా ''గజై ర—నియు, అనమొ—దల ద్రిపుంద్రం, అనగను—చితసూక్తి'' యనువాటిని జూపిరి. సీతారామ శాస్త్రిలుగారు చూపిన ప్రయోగము లట్టివి గావుగదా! రెండు ద్విపదలకు సంధియే యుండరాదనుట చిన్నన్న మతముకాదు. అతఁడు 'ద్విపదతో ద్విపద సంధిల' అనెను. పూర్వపరద్విపదలు కందచంపకోత్పలాదుల వలె నంతాదులందు సంధియే లేక తెగిపోవలెనని ఎవ్వరును జెప్పలేదే!

మరియు చిన్నన్న,

''మరియు సంస్కృతపు సమాసరూపమున
నెఱయ నెన్నిటినైన నిర్మింపదగును'' అన్నాఁడు గదా!
కర్ణికారపరియోగ మీలక్షణము చొప్పునఁ జక్కఁ బడుచున్నదిగదా!

అనంతామాత్యుఁడు చెప్పిన ''సము గ్రసాహ సాయ.'' అన్న ప్రయోగమును ''పిబేచ్చ మృగతృష్ణికాసు సలిలం పిపాసార్దితః'' ''రామోనామ క్షితి మవతి కాకుత్థవంశ్యో నృపాలః'', ''రామోనామ క్షితిమవతి సీతాపతి ర్భూమి పాలః'' ఇత్యాది యతిస్థలములందలి పదమధ్య యతిచ్ఛేదములవంటివి యు, శ్రీ సీతారామస్వామిశాస్త్రిలుగారే తమ యక్షగానమునఁ బ్రయోగించిన

''కాణాచి స్వర్గలోకము వీడ దేవ
శముల సాహస్రింబులములందు విడిసి''
('సాహస్రంబులములందు' అనఁగా అర్థమేమో ?)

'విద్యాపురమహోచ్చ విభవంబయనున
యస్కాంతమణిచేత నాకృష్టుఁడగుచు''
'రాగకల్పవల్లి యీగతిన్ విఫలి
తంబుగాఁగ జయధ్వజం బెత్త లేదే''

ఇత్యాది ప్రయోగములను కూడనివని చిన్నన్న చెప్పెను. రంగనాథాదులును ప్రయోగింపరైరి. కాని 'రామోనామ క్షితిమపతి సీతాత్మనాథో మహాత్మా' ఇత్యాది విధముల నచ్చంధి గల స్థలములుమ. శ్రీ సీ. శాస్త్రిలు గారే ప్రయోగించిన

"దక్షిణ హైందవ స్థానయోధా గ్రి
ణీ ధైర్యమున రోహిణీ కుజగ్రిహము''

అన్నచోట అగ్రి+ణీ పదమును, రంగనాథుఁడు ప్రయోగించిన కర్ణి+కార (కర్ణికా+అర, కర్ణి+కార, ఎట్లయినను సరియే) అన్న పదమును 'ద్విపద సంధిలోఁ బ్రియుక్తములగుట దోషముగాదు. ఇట్లు పరిశీలింపఁగా చిన్నన్న చెప్పిన ద్విపదలక్షణమే పర్యాప్తమయినదని, రంగనాథాది ప్రాచీన కవి సంప్రదాయ సమ్మతమని తెలియనగుచున్నదిగదా!

మరియు పాల్కురికి సోమనాథుని ద్విపదరచనము రంగనాథాదుల ద్విపద రచనమునకును, తదనుసారియైన చిన్నన్న ద్విపదలక్షణమునకు విరుద్ధమైనదని స్పష్టముగాఁ దెలియనగుచున్నది గదా!

రంగనాథాదుల ద్విపదరచనావిధానమును కవిజనాశయాది లక్షణ గ్రంథములు బాగుగ నిరూపింపఁ జాలకున్నవని గుర్తించియే ప్రభాకరశాస్త్రిగారు పర్యాప్తమయిన చిన్నన్న ద్విపద లక్షణ నిర్వచనమును బసవపురాణ పీఠికలో నుదాహరించిరి.

'ద్విపదమునఁ బ్రాసయతిని జేర్చుట మొదలుగా సోమనాథుఁడు చూపిన ఛందస్స్వాతంత్ర్యమును శివకవులంగీకరించిరిగాని, యితరులు గర్హించిరి. కాకతి ప్రతాపరుద్రుని కాలముననే యిట్టిగర్హ యేర్పడినట్టు పద్యబసవపురాణము తెలుపుచున్నది. అర్వాచీనుఁడగు నొక శివకవి యిట్లు చెప్పినాఁడు.

....ఇలఁ బాలకురికి సోమేశుండు మున్న
తొలగక ప్రాసయతుల్ ద్విపదులను
లలి రచించుట యది లక్ష్యంబుగాను
నెలమి రేఫఱకారములు శివకావ్య
ములయందుఁ జెల్లుఁ దప్పులుగావు కాన
ఆపాల్కురికి సోము ననుమతి నేను
దీపితప్రాసయతిచ్ఛందసరణి
నామహాగురుదేవు ననుమతి యట్ల
శ్రీ మెఱయంగ రచించితి నిట్లు"

(బసవపు. పీఠిక ౯౭ పు.)

పయివాక్యములవలన ప్రతాపరుద్రునికాలముననే వారు పైమతభేదము వెలసినట్లు తెలియవచ్చుచున్నదిగదా! దీనిఁబట్టి సోమనాథు ననుసరించినవారు కొందఱును, రంగనాథాదుల ననుసరించినవారు కొందఱును నుండిరనుట స్పష్టమగుచున్నదిగదా!

పయిచర్చవలన శ్రీ చినసీతారామస్వామిశాస్త్రి గారు బసవపురాణపీఠికా వాక్యములమీఁదఁ జేసిన యాక్షేపము నిరాధారమయినదని విస్పష్టపడుచున్నది గదా!

— భారతి- యువ- భాద్రపదమాసము

[ఆంధ్రచ్ఛందోవిశేషములు; ఎసగు–ఒసగు—అను రెండు వ్యాసములను ఆనాడు భారతిలో ప్రకటించినవారు మా సంపాదక సలహామండలి సభ్యులగు శ్రీ తిరుమల రామచంద్రగారు. వారి సౌజన్యమును కొని యాడుచున్నాము–సం॥]

ఎసగు - ఒసగు

'ఎసగుఒసగులు' అరసున్నలతోనే నేఁటి పండితుల యెఱుకలోనున్నవి. నడిమికాలపు లాక్షణికులును వానిని సబిందుకములనియే తలఁచిరి. శబ్దరత్నాకరకారులు గూడనట్లే తమ నిఘంటువులందు గ్రహించిరి. శ్రీ ప్రభాకరశాస్త్రి గారును తమ బసవపురాణ పీఠికయందు ౧౯౨౭ సంవత్సరమున

"జగతి పద్మపురాణ సంహితలందె
సఁగె శంభు రాఘవ సంవాదమునను"

అను ద్విపదను సోమనాథుని సార్థబిందు నిర్బిందు ప్రాసమునకుదాహరణముగాఁ జూపిరి. నేఁడు వజ్ఝల చినసీతారామస్వామి శాస్త్రులుగారును తమ 'వీరసింహుఁ' డను నవ్యకావ్యము నందట్టి ప్రాసయతులఁ బ్రయోగించి" ఖండాఖండ ప్రాసము మహాకవి సమ్మతము— ఉదా॥ భార. ఆశ్రమవాస, ౨౪, ౧౨౧౫

"క. తగఁనా కురువృద్ధునకు నొ
సఁగె నాటికి దివ్యదృష్టి."

అని ప్రమాణమును జూపిరి. సార్థబిందు నిర్బిందు ప్రాసము మహాకవి సమ్మతమగుట సరియాయని నేను శ్రీ ప్రభాకరశాస్త్రిగారి నడిగితిని.

"బసవపురాణ పీఠికయందు పై ప్రాసమును సోమనాథుఁడు ప్రయోగించె ననుటకు సాధనములలో నొకదానినిగాఁ బూర్వోదాహృత ద్విపదను జూపితిని. అప్పటికి నాకది సందేహమును గొల్పుచునే యుండెను. తర్వాత భారతమునుఁ బరిశీలించుటలో నీక్రింది ప్రయోగములు దొరకినవి.

క. బిగువెడలక నిలిచి పడుఁ
నగమయివేతసచయంబు నమ్రంబై పె
ల్లగుమా వేగము గడపి యె
సఁగు పూర్వస్థితిన బ్రదుకు సమకూరంగఁ

భా. శాంతి. ౩౪ ౮౯

క. తగునా కురువృద్ధునకు నొ
సఁగె నాటికి దివ్యదృష్టి సాత్యవతే సుం
డ గణిత తపః ప్రభావం
బుగని యధిక విస్మయంబు బొందగ జనముల్.

ఆశ్రమ. ౨ ఆ. ౧౨౧ప.

తిక్కన గూడ నిట్లు 'ఎసగును' దానివంటిదే యగు 'ఒసగును' సార్థబిందుక నిర్బిందుక ప్రాసమునఁ బ్రయోగించుట నాకు మఱింత వింతను గొల్పినది. ప్రాచీన తాళపత్ర ప్రతులలోఁ బెక్కింట నీ పదములు సబిందుకములుగనే యుండుట గమనించితిని. కాని నేను శాసన పద్యములు సేకరించుచు శాసన బింబములఁ జూచునపు డీశబ్దము లరసున్న లేనివిగనే పెక్కుచోట్ల నగపడెను. అట్లు నిర్బిందుకముగా పై శబ్దములఁ జూపు శాసనములఁ గొన్నింటి నొసగుదును చూడుము'' అని వారు వ్రాసియుంచుకొన్న పద్య శాసనములఁ గొన్నింటిఁజూపిరి వానినీ క్రింద పొందుపఱచుచున్నాను.

౧ పెరవలి శాసనము.

South Indian inscriptions No 664 of 1920)

సీ. వననిధి వేష్టితావనిలోనంగల యగ్ర
హారంబులకు మణిహారలీల
మానైన పెరువలి మాధవ దేవర
కెత్తించె గుడి భక్తి యెసగం గొమ్మ
మాంబిక తత్సూనుండగు చోడదండే శుం
డద్దేవునకు నివేద్యమున కత్తిఁ.

౨ ద్రాక్షారామ భీమేశ్వరాలయ శాసనము (S. I. I. VOL IV No 1061)

శకము ౧౦౭౧

ఉ॥ అంబుజ గర్భ వంశమణి యైదయం బట్టపుమెట్ట యగ్రహా
రంబుగనిచ్చి యంద్ద యుడురాజశిఖామణి కిన్మరున్నివా

సం బెసగంగనిల్చి విలసన్మతి నొప్పిన దండనాథ ర
త్నంబగు నాగదేవ విబుధస్తుతు తముణ్ణు బ్రోలణ్ణున్నతిని.

3. నాదింద్ల శాసనము (No 330 of 1919 శకము ౧౦౭౯)

చ॥ అనుపమకీర్తిఙ్ మూల ఘటికాంబురుహాంబుజ మిత్రుణ్ణం బుణా
సనకులుండన్వయాన్నవ విశాల సుధాఘృణి యట్టి వానికిని
మనుమం డమాత్య వేముని కుమా[రికి వాజ్ని] భసూర మాంబ్బకుం
బెనుపెసగను జనించె రిపుబేక ఫణీంద్రుం దహార్యధీరుండు

4. ఏలూరు శాసనము (శకం ౧౧౦౩)

క॥ నరసపురి మంత్రి మాదము
వరభూమిని నాచమాంబ వనజాక్షునకుఙ్
ధరంబెట్టె సంధ్య దీపము
హరయన కభేందు శశి శకాబ్దములెసగఙ్

4. కొమ్మూరి శాసనము (శకము ౧౧౬౬)

(No 826 of 1922)

సీ॥ శ్రీ (ర?) యుతమైన కొమ్మూరి యగస్తేశ విభునకుజీవంబు విస్తరిల్ల
నెసగు దీపావలి వసుధలోంబంచనగ స్తీశ్వర స్వామి కర్థితోడ

౬. తాళ్ళ ప్రొద్దుటూరి శాసనము.

సీ॥ ఏను కతలలలో వెసగిన ము త్తియంబులుం గుంకుమాక్షతములుఁగంబోసి

౭. ఉప్పరపల్లె శాసనము (శకము ౧౧౫౭)

క। చరణ సరోరుహరాగ
స్ఫురణన్ మహిషుని శిరంబు వొలుపుగ సంధ్యా
భ్రరుచి నెనయ మెట్టిన స
త్కరుణాన్విత దుర్గిఙ్ వరము గాటయ కొసగున్

౮. గణపేశ్వర గ్రామ శాసనము (౧౨౩౫)

(S. I. I. VOL IV No 952)

సీ. స్వస్తి సమస్త రాజన్య చూడామణి కిరణ రంజిత పాదసరసిజాతుం
డగుకాకతియ్య ధరాధీశు శ్రీవాకిలికి నంగరక్షయై ప్రకట శౌర్య
ధనుం డనంబరగి యమ్మనుజేంద్రుడు డొసగిన"

పై శాసనముననే మరొకచోట

"యింటి నొసగి పెయ్య లే. భది వెరసి నూ"

క్రీస్తుశకము పదునొకండవ శతాబ్దపు ప్రారంభమునుండి పదమూఁడవ శతాబ్దము తుదిదాఁకఁగల పైశాసనములయందు పయి శబ్దములు నిర్బిందుకములుగనే కలవు. కాని శ్రీనాథుఁడు తన హరవిలాసమున,

ఉ. ఇంటికిఁ దెచ్చి యోగిపరమేశునకున్ వణిజుండు తానువా
ల్గంటియు భక్తియున్ భయము గౌరవము న్వినయంబు నాత్మలో
నంటు కొనంగ నప్డు ముసలమ్మకు నైతము కమ్మనూనె మై
నంటి నలుంగుతో జలకమార్చి యొసంగిరి ధౌత వస్త్రముల్.

అని 'ఒసగు'ను బిందుకముగానే ప్రయోగించినాఁడు. ఈ పాఠము వ్రాయస కాండ్ర ప్రమాదమున వచ్చినదేమో యనికొట్టి వేయుదమన్న శ్రీనాథుఁడు స్వయముగఁ జెక్కించినదని తలఁపఁబడుచున్న పద్యశాసనమునందుగూడ నిట్లే యున్నది.

"ఈ గ్రామములు మూంటికెల్ల కాలంబు భోగైశ్వర సర్వ మాన్యతల నొసంగె" పయి ప్రయోగములనన్నిటిని బరిశీలింపగా నీ శబ్దములలో శ్రీనాథుని కాలము వఱకరసున్నలేమియు, శ్రీనాథాదుల కాలమునఁ గలిమియుఁ దోచుచున్నది.

కాని యాఱ (?) శతాబ్దము వాఁడగు పింగళిసూరన గూడ 'ఎసగు'నందు బిందువు ప్రాచీన ప్రయోగములందు లేకుండుట గమనించియే రాఘవ పాండవీయమున శ్లేషయందు,

మ. స్వసిదేశోన్నతి నంతటన్ నెఱయుచు శక్తిం జతుర్దిజ్నరేం
ద్రుని కాయంబునుగెల్చి తమ్ములసమానప్రాప్త విత్తార్పణం

బునదన్నన్ వశులైన బ్రాహ్మణుఁ తో పూర్ణాధ్వరారంభుఁడై
యనఘశ్రీ పృధివీశుఁడొప్పె నగరూఢా పూర్వ సత్కీర్తితోన్

అని నిరనుస్వారముగనే ప్రయోగించెను. తరువాతి వ్యాఖ్యాతలు 'ఎసగు 'నందు బిందువున్నదను భ్రాంతితో "రామాయణార్థమున "ఒప్పెసగున్" అనుచో సకారోత్తరార్థానుస్వారవిశిష్టరూపంబును, భారతార్థమున ఒప్పెన్+సగురూఢాపూర్వ సత్కీర్తితోన్' అనుచో నర్ధానుస్వార రహిత రూపంబును గూర్చునెడ సమాధానంబుగల్ప నీయం''బని "వ్యాఖ్యయోనర్చుచు'' శ్లేషే సఖండ నిర్బంధోర్వైకేళనం కుత్రచిన్మత'మ్మని లక్షణ వాక్యము ను ముడిపెట్టిరి.

ఎసగు, ఒసగులలో ననుస్వారము నర్వాచీనులుంచుటకు వీనితో సారూప్యముగల పొసఁగు ఆదినుండియు సానుస్వారమగుట కారణము కావచ్చును.

''సంధికినేగి కార్యము పొసంగగ కృష్ణునిరాకయున్''

భార. ఉద్యో. ౪ ఆ

ఎసగు ఒసగులకుంబోలె చీకటి, తీగ, దాగు, డాచు పీపు మొదలగువానియం దర సున్న యిటీవల వచ్చినది. వీనియందన్నిట నరసున్న కలదని యప్పకవి తప్పనుదాహరించినాఁడు.

మరియునిట్లే ''ఏగు'' మొదలగువాని యందున్న సున్న యిటీవల లోపించినది. ప్రాచీన ప్రయోగముల 'నేగు' నందరసున్న యుండుట గమనించియే సూరన రాఘవ పాండవీయమున,

క. విని యత నిం దనపై నిడు
కొనియేగి నియమికిందగని ఘోరా త్రి యొన
ర్చినవాఁడ మీకు దండ్యుఁడ
నని తెలుపుచును వారికప్పున జేసెన్'

అని ప్రయోగించెను. "ఏగు" నందరసున్న లేదను తలఁపున వ్యాఖ్యాతలు రామాయణార్థమున "ఏగి+నియమికిన్" అనియు, భారతార్థమున 'ఏన్+కిని యమికిన్' అని భేదము సరిపడుటకై శ్లేషేసఖ-డే' త్యాది లక్షణమునకుఁ దావొసగిరి.

కవిలోక చింతామణిలో తాతంభట్టు,

'త। వాఁగు దరికేఁగి యుయ్యేల
లూఁగెడు గోపికల గుబ్బలొగి బిగియరతిన్
దోఁగుచు దొంగతనంబున
నేఁగితి వన సర్ధబిందు లిలనివి కృష్ణా!' అనెను.

కాన పయి శాసన ప్రమాణముల వలన 'ఎసగు ఒసగు' లందు సున్న లేకుండుటయు, సార్ధబిందు నిర్బిందు ప్రాసము భారతకవి సమ్మతముగాకుండుటయు రాద్ధాంతిత మగుచున్నదిగదా!

[యువసంవత్సర (రారా౧–రారా౪)భారతి నుండి కాపీ చేయఁబడినది.]

పండితారాధ్య చరిత్రము

వేటూరి ప్రభాకరశాస్త్రి

పండితారాధ్య చరిత్రము, చరిత్రమే యేమి, సోమనాథుని గ్రంథము లెల్లను భాషాచ్ఛందో వ్యాకరణాది రీతులందు వింతతీరులు గలవి. బసవపురాణ ప్రకటనమునకుఁ బూర్వము వర్తమానాంధ్ర పండితు లెవ్వరుగాని వాని నంతగాఁ బరిశీలించి యెఱుఁగరు. శబ్దరత్నాకరకారులు సోమనాథుని గ్రంథములఁ బరిశీలింపనేలేదు. ప్రౌఢ్యమునఁగల తత్ప్రయోగములనే వారు గయికొనిరి. ప్రౌఢ్యమున సోమనాథ ద్విపద లన్యదీయములుగా నుదాహరింపఁ బడినవి.

1910 నుండి 1914 దాఁక నే నదేపనిగా ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోని యముద్రిత గ్రంథములనెల్లఁ జదువుట, పరిశీలించుట, విశేష విషయములనెత్తి వ్రాసి యుంచుకొనుట, మొదలగు కార్యముల జరపుచుంటిని. 1914 సంవత్సరమున నేను పండితారాధ్య చరిత్రమున విశేష విషయముల గుర్తించి నోటుబుక్కులో వ్రాసికొనుచుఁ జదువుచు నుండగా భయంకరమయిన వ్యాధికిఁ బాల్పడితిని. 1916లో నా జబ్బు కుదిరినది. జబ్బు కుదురఁగానే మరల పాల్కురికి సోమనాథుని గ్రంథముల పరిశీలనశేషము ముగించితిని. 1914 సం॥ నాఁడు వ్రాసిన యా నోటుబుక్కులు నేఁడు నా దగ్గఱ నున్నవి. మద్రాసులో శ్రీ. తం. తేవప్పెరుమాళ్ళయ్యగారు నాకు మిత్రులు. వారికి సోమనాథుని గ్రంథముల యోగ్యతా విశేషము లెఱిఁగించి ఆనంద ముద్రణాలయము వారిచేఁ బ్రకటింపఁ జేయఁగోరితిని. శైవగ్రంథములను మా సెట్టిగారు ప్రకటింప నంగీకరింపరని వారనిరి. "అభిమానకత్తె" అన్న సోమనాథుని ప్రయోగమును దెలుపఁగా తేవప్పెరుమాళ్ళయ్యగారు "ఇది సర్వాంధ్రకవి ప్రయోగ విరుద్ధముగా నున్నదే" యనిరి. కోపగాఁడు, కోపగత్తె యన్న శ్రీనాథుని ప్రయోగము లేతదనుసారులు గదా యంటిని అటుపైఁ గొన్నాళ్ళకు మిత్రులు శ్రీ కె.వి. లక్ష్మణరావుగారును నేనును ప్రోత్సహింపఁగా శ్రీ నాగేశ్వరరావు గారు బసవపురాణ ప్రకటనమున

కంగీకరించిరి. ఆనాఁడు ఓరియంటల్ లైబ్రరి వ్రాఁతపుస్తకముల నితరుల కింట్ల కెరవిచ్చు సంప్రదాయము లేదు. లైబ్రరికి వచ్చియే వానిఁ బరిశీలింపవలెను. అందువలన బసవపురాణపాఠముల సేకరింపించుట కెక్కువకాలము పట్టెను. నేను దేశాటనము చేయవలసి యుండుటచే చాల జాగయ్యెను. మఱియు నా జబ్బు కుదిరినది మొదలు నా చిత్తవృత్తులు వాఙ్మయ పరిశీలనాది విషయములందు మెలమెల్లఁగా విముఖములు కాఁజొచ్చెను. ఎట్లో బసవపురాణ ముద్రణము ముగిసినది. గ్రంథ పరిష్కరణ పీఠికారచనాదులందు నా కనేకవిధములయిన క్లేశములు కలిగినవి.

ఆ కాలమున ఆంధ్రదేశమున శైవ వాఙ్మయమును గూర్చి పరిశ్రమ చేసినవారు లేరు. కవులలో "శివకవులు" అన్న విభేదమునే యెవ్వరు నెఱుఁగరు. పాల్కురికి సోమనాథుని గ్రంథములఁ బట్టియు మఱికొన్ని శైవ గ్రంథములఁ బట్టియు కర్ణాట శైవగ్రంథములఁ బట్టియు దొలుత దాని గుర్తించితిని. పరిశీలింపఁగాఁ గ్రొత్తలు గోచరించెను.

క. "శివకవులకు నవకవులకు
శివలోక ప్రమథులకును జింతామణికిన్"

అన్న వేమనపద్యము తొలుత నాకు శివకవు లాంధ్రమునం దాదికవు లగుదు రనుటకు స్ఫోరకమయ్యెను. శివకవుల రచనావిభేదము లెన్నో యప్పుడు నేను గుర్తించితిని. బసవపురాణ పీఠికారచనమున భాషావిషయమునను, చరిత్ర విషయమునను నా పరిశీలనమును గూర్చి వివాదములు సాగునని నేను వెఱవ లేదు గాని, మతవిషయమున, అందును ఆంధ్రదేశీయారాధ్య శైవ సంప్రదాయ విషయమున నాకు గోచరించిన విషయములు సప్రమాణములని నేను నమ్మిన విషయములు వివాదగ్రస్తము లగునేమో యని వెఱచితిని. నా యంతరాత్మ నాకు సరియని తోపించినది, నేను పరిశీలించిన శైవమతగ్రంథములఁ బట్టి నిర్ణయింప ననువుపడినది, నేను వ్రాసితిని. ఆనాఁడు ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో నుపలభ్యమానమగు శైవగ్రంథ సంచయమునెల్ల నెంతో కష్టపడి చదివితిని. నేను బసవపురాణ పీఠికలోఁ బేర్కొన్న శైవమతగ్రంథముల నానాఁడు కర్ణాట శైవులే పలువురెఱుఁగరు. మైసూరనుండి, ధార్వారునుండి, ఇంక గొందఱు శైవమతాభి

పతుల దగ్గఱనుండి ఆయా గ్రంథముల యెఱుకకొఱకు నాకు బెక్కు జాబులు వచ్చినవి. మైసూరు శైవ విద్వాంసులకు గొందఱ కా గ్రంథముల యానుపూర్వ్యా దుల నేఁదెలిపితిని. కొందఱకా గ్రంథముల ప్రతులు ప్రాచ్యలిఖిత పుస్తకాలయమున నుండి వ్రాయించి పంపితిమి. అనాఁడు నా యెఱుక కందిన సన్నిహితులయిన యాంధ్ర ద్రవిడ కర్ణాట శైవ పండితులతో మతవిషయములఁ జర్చించి కొన్ని విశేషములు తెలిసికొంటిని తిరుత్తొండర్ తుఘై యన్న ద్రవిడ శైవస్తుతి గ్రంథమును సోమనాథుఁడు బసవపురాణమునఁ దెలిఁగించినాఁడు. తానా గ్రంథమును దెలిఁగించుటను బసవపురాణమున నాతఁడు తెలుపలేదు ద్రవిడ శైవ పండితులతో సంప్రతించుటలో దానిఁ గుర్తింపగల్గితిని. అఱువత్తుమూవుర చరిత్ర పరిశీలనమున నెంతో క్లేశపడితిని. వీరశైవమత స్వరూపమును గుర్తించుట కెంతో పరిశ్రమించితిని. నాకు శక్య మయినంత చేయఁగల్గితిని. ఎవరినిగాని కొంచెపఱుపవలెనన్న పాపబుద్ధి నాకు పొడమఁ గారణము లేదు.

బసపపురాణ పీఠిక యచ్చు సాగుచుండెను. మతవిషయపు రచన మచ్చు పడవలసి యున్నది. శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి యింటికేఁగితిని. నాఁడు వారు తీవ్రజ్వరముతో నుండిరి. వారి దర్శనమున కెవ్వరిని బోనిచ్చుట లేదు. నారాక నెట్లో తెలిసికొని శ్రీవారు నన్ను రప్పించుకొని రాకకుఁ గారణ మడిగిరి. బసవపురాణ పీఠికలో మతవిషయ మచ్చు కానున్నది. మీరు గాని మీకును నాకును నాప్త మిత్రులు శ్రీమల్లమపల్లి మల్లికార్జునశాస్త్రులు గారుగాని, మీరు పలుమాఱు నాతోఁ బ్రశంసించుచుండు పూజ్యులు శ్రీ అమృతలింగము అయ్యవార్లంగారు గాని నాయీ పీఠికాభాగమును జదివి యుక్తాయుక్తములఁ జర్చించిన పిదప మార్పులేవేని చేయవలసినట్లేర్పడినచోఁ జేసి మఱి ప్రకటింపఁదగు ననుకొందును. ఇది మీకు నివేదింప వచ్చితి,నంటిని. వారు నవ్వి "అక్కఱలేదు, మీరు వ్రాసినది ప్రకటింపుఁడు", ఇత్యాదిగా నొక కొంత చెప్పిరి. విడువక నే నాంధ్రారాధ్య సంప్రదాయమును గూర్చి వ్రాసినదాని సంగ్రహము వారి కెఱిఁగించితిని. జ్వరితులుగా నుండియు సావధానముగా నా యుపన్యస్తమును విని, మీకు సత్యమని తోచినది ప్రకటించుట యుచితమే యనిరి. వారి సమ్మతితోనే నేనది ప్రకటించితిని.

నాకు సత్యముగా సప్రమాణముగా గోచరించినది నేఁ బ్రకటించితిని. ఇందాక్షేపార్హ విషయములు గోచరించినచో నితర విద్వాంసులు వానిని ప్రకటింప నర్హులు. సహృదయలోకము వానిలో యుక్తాయుక్తములు చర్చించి తత్త్వనిర్ణయము చేసికొనును. నేను ప్రత్యుత్తరింపఁ దగినదిగాని సముచితమయి యంగీకరింపఁ దగినదిగాని యుండిన నట్లే చేయుదును.

నా పీఠికలో వీరశైవము బసవేశ్వరాద్యుపజ్ఞమని వ్రాసితిని. నిజముగా నేనట్లు నమ్మి వ్రాసితిని. కర్ణాట వాఙ్మయము, సంస్కృత శైవమత వాఙ్మయము, శాసనములు, నా కీ యర్థము నే నిరూపించినవిగాఁ గానవచ్చినవి. దీని వల్ల నా మతమున కవనతి గల్గు ననుకొనను. నే నెవ్వరిని దూఱలేదు.

బసవపురాణము ప్రకటితమయిన పిదపఁ గొన్నాళ్లకు శ్రీ నాగేశ్వరరావు గారు పండితారాధ్య చరిత్రముఁ గూడఁ బ్రకటింపఁ దలపోసి దీనిని గూడ మీరు పరిష్కరించి యిత్తురా యని నన్ను హెచ్చరించిరి. బసవపురాణ పరిష్కరణాది కార్యములఁబట్టి నేను బిట్టు సంక్షోభము పాలయితిని. క్షమింపుఁడు, నేఁడు నా మనఃప్రవృత్తి వాఙ్మయ విషయ పరిశీలనమునఁ జాల విముఖముగా నున్నది. బసవపురాణ పీఠికపై నాక్షేపము లెన్నో వెలసియున్నను వానికి నేను జెప్పఁదగిన సమాధానము లున్ననుఁ గూడ నేఁజెప్ప నుత్సహింపఁ జాలకున్నాను. శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు దాని ససిగా సంస్కరించి ప్రకటింప సమర్థులు. మీ దిష్టపడుదు రేని వారిని గోరవచ్చునంటిని. వారు నెంతో సంతోషించిరి. తొలిపుస్తకమును నేను పరిష్కరించితిని గాన దీని నాతోఁ జెప్పక యితరులచేఁ బరిష్కరింపించుట బాగుకాదన్న తలఁపుతో నేని శ్రీ నాగేశ్వరరావుగారు నాతో నట్లు ముచ్చటించి యుండవచ్చును. శ్రీరామమూర్తి పంతులుగారు శ్రీ నాగేశ్వరరావుగారి కోరికపై పండితారాధ్యచరిత్ర పరిష్కరణమున కనుమతించిరి. శ్రీరామమూర్తి పంతులుగారి కూలంకష ప్రజ్ఞా ప్రయోగ మీ పరిష్కరణమునఁ గాననగునని పండితారాధ్య చరిత్రము ప్రశస్తతరముగాఁ బ్రకటితము గాఁగలదని పరితోషించితిని.

పెక్కేండ్లు గడచినవి. అప్పుడు పండితారాధ్యచరిత్ర పరిష్కరణాది కార్యమును డాక్టరు శ్రీ చిలుకూరి నారాయణరావుగారు జరపుచున్నారని వింటిని.

అయినను నందుఁ దద్గురువర్యులగు శ్రీరామమూర్తి పంతులుగారి యుపరిపరిశీలన ముండుననియే విశ్వసించితిని.

గ్రంథ మీ నడుమ ప్రకటితమయినది. ప్రకటితముకాఁగానే ప్రకాశకులు నాకొక ప్రతి నంపిరి. ఆదరముతో నందుకొంటిని. ఆకృతి యాకృతి మహత్తరముగాఁ గానవచ్చినది. విశేషవిషయ జిజ్ఞాసోత్సాహముతో విచ్చి చూచితిని. పీఠిక, ఉపోద్ఘాతము, మూలము, రెండనుబంధములు గలిగి యనఁటి మొవ్వుల వంటి కాగితములపైఁ జాల నందముగా నది ముద్రితమై యానందము గొల్పుచున్నది శ్రీనాగేశ్వరరావుగారు శ్రీరామమూర్తి పంతులుగారు సజీవులయి యుండఁగా వారు పరిశీలించి పరితోషింపఁ దగిన ట్లీది ప్రకటితము కాక పోయెఁ గదాయని వగచితిని. శ్రీ నారాయణరావుగారు పట్టుదలతో బిట్టు పరిశ్రమించి దీని సంధానించిరి. గ్రంథాంతమున సంజ్ఞావాచకముల పట్టిక అచ్చిక పదముల పట్టిక యని రెండనుబంధములు గూర్చిరి. తుది పట్టిక యారాధ్య చరితలోని యచ్చ తెలుఁగు పలుకులకెల్ల జాబితా. గ్రంథమునందలి యచ్చ తెలుఁగు పలుకులనెల్లఁ బుటసంఖ్యలతో నుద్ధరించి యకారాది క్రమమునకుఁదార్చి యిట్లు ప్రకటించిరి. ఇది భాషాజిజ్ఞాసువులకుఁ బరమోపకారకము. చాల నోపికతో దీనిని సమకూర్చినందుకు శ్రీ నారాయణరావుగారి నభినందించుచున్నాఁడను. కాని యిఁదింతకు ముందు నేను విలువగల పదములని యారాధ్య చరిత్రము నుండి యుద్ధరించి యుంచుకొన్న పదములు కొన్ని గానరాలేదు. ఇట్లేల కానరాకపోవలెనని పరిశీలింతును గదా మూలగ్రంథమున నా పట్టులు నేను సరియనుకొన్న పాఠములతోఁగాక యన్య విధములఁగానవచ్చెను. అంతట దాని నాపి శ్రీనారాయణరావుగారి పీఠికను మహత్తరమైన యుపోద్ఘాతమును జదివితిని. బసవపురాణ పీఠికలో నే నెంతో కష్టపడియిదమిత్థమని నిర్ణయించుకొని సూత్రప్రాయముగా వెల్లడించిన సిద్ధాంతముల నెన్నిటినో శ్రీ నారాయణరావుగారుపోద్ఘాతమునఁ బూర్వపక్షముచేసిరి. నేను వ్రాసిన దానిని సరిగా వారు పర్యాలోచించినట్లు తోపదయ్యెను. శ్రీరామమూర్తి పంతులుగారి యుపరిపరిశీలనమున్నచో నాయీవిషయము లట్లట్లు విపరీతస్థితిని బొరసియుండకపోవు ననుకొంటిని. కాని పీఠికలో నారాయణరావుగారిట్లు వ్రాసిరి. ''శ్రీరామమూర్తి పంతులుగారు (పెక్కుప్రతులు) దగ్గఱ పెట్టుకొని తమ కుమారులు శ్రీ వేంకటసీతాపతిగారి

సహాయముతో వివిధ పాఠములగుర్తిస్తూ ఉండిరి. 1932 సం॥ ఎండకాలపు నెలవులలో నేను పర్లాకిమిడిపోయినపుడు శ్రీరామమూర్తి పంతులుగారితో ఒక నెల్లాళ్ళుండడము తటస్థించినది. అప్పుడు మేము ముగ్గురమున్ను కలిసి వాద ప్రకరణములో కొంత సరిచూచినాము. నేనింటికి రావలసిన తొందరకలగడము చేతను, మా గురువుగారికి నామీద నమ్మకముండడముచేతను పండితారాధ్య చరిత్రమును పరిష్కరించి అచ్చుకు సిద్ధముచేసేభారము నామీదఁవేసి తామప్పటికి చేసిన కృషికి ఫలితముగా తేలిన సమస్త సామగ్రిని తమవద్దనుండిన వ్రాఁత ప్రతులను నాకిచ్చివేసిరి.....................నేను సరిచేసిన మహిమ పర్వత ప్రకరణములను ఈలోగా శ్రీరామమూర్తి పంతులుగారు చూస్తేబాగుంటుందని వారికి పంపినాను." దీనిఁబట్టి వాద ప్రకరణమునఁ గొంతభాగము శ్రీరామమూర్తి పంతులుగారి సమ్యక్పరిశీలనమునను దక్కిన భాగములు వారు సేకరించిన సాధన సామగ్రితో శ్రీనారాయణరావుగారి పరిశీలనమునను బరిష్కృతమైనట్లు స్పష్టపడినది. తక్కిన గ్రంథభాగములకేమికాని వాదప్రకరణమునఁ గొంతయేని పసిగా శ్రీ రామమూర్తి పంతులుగారి పరిష్కరణముఁ బడసినదిగాన చక్కఁగా నుండునన్న కుతూహలముతో దానిఁదెఱచితిని. దాని తీరును జూడఁగా నందు శ్రీ రామమూర్తిగారి ప్రతిభాప్రయోగమున్నదన్నపీఠికావాక్యము విశ్వాస్యముగాఁ దోప దయ్యెను. శ్రీ రామమూర్తిగారి వైదుష్యము నెరిగినఁవారీ వాద ప్రకరణమును జదువుదురేని నా మాట నిజ మనఁగలరు. ఇది నిజమని నిరూపింపఁ దగ్గపట్టులఁ గొన్నింటి నిక్కడ చూపుచున్నాఁడను. ప్రకరణారంభ ద్విపదమే యిట్లున్నది.

1. శ్రీ గురులింగ! సంచిత దయాపాంగ!
భాగమహోదార! పాల్కురికి సూర!

ఈ ద్విపదమున సంబోధనాంత పదములు రెండే, నాల్గుకావు. శ్రీ గురు లింగ సంచిత దయాపాంగ భాగమహోదార! పాల్కురికి సూర! అని,

2. తొలఁగని భేదవాదుల కెక్కుఁగొఱ్ఱు,

ఇక్కడ "అక్కుఁగొఱ్ఱు" ఉండవలెను. పూర్వోత్తరములందు వీపు గోల, తలగుండు, హృదయశల్యము, రొమ్ముగూటము, కంటికసువు ఇత్యాదులున్నవి. పయి సమాసములందుఁ బ్రథమపదము శరీరావయవ వాచకము. కాన యిందుఁ

గూడ 'అక్కు' ఉండును. ప్రాచీనకవుల పలుకుబడి 'అకు్కగొఱ్ఱు' అనియే. మారన మార్కండేయ పురాణమున ప్రయోగ మిదిగో 'అమరాదులకు నెల్ల నక్కుగొఱ్ఱె''–మార్కం. 7–279

3. అత్తటి భట్లు కై వారంబుసేయ,—యతిభ్రంశము.

4. గొబ్బి । పదములు వెన్నెల పదములు సంజ । వర్ణనమటి గణ వర్ణన పదము । లు

సజ్జ వర్ణనకాని సంజవర్ణనకాదు. పెక్కు ప్రతులలో సజ్జవర్ణన మనియే కలదు.

5. ''ఆశ్వ । లాయని మొదలు నాయాయి శాఖలును
న్యాయసూత్రంబు లామ్నాయభాగములు
మానిత తదుపశా ఖాది సూత్రప్ర
తానంబులును బవమానకై వల్య''
శ్యామమాధ్యందిన..........కాత్యాయనీయాశ్వ
లాయనీయములాదియైన శాఖలు స
మాయతతదుపశాఖాది సూత్రప్ర
తానంబులును బవమానకై వల్య.........

అని యుండవలెను. ఈ పట్టున బెక్కుద్విపదలు సరిగాలేవు.

6. అలరారు పంచమహా వాద్యవితతు
లొలయంగ గాహళలొక్కటమ్రోయ
'ులియంగ' ఉండదగును.

7. (ప్రణుత వాఙ్మణులు) నీరాజనదీప
మణులును (భక్తదృఙ్మణులు) సంధిల్ల
(నందగ) వివిధపుష్పాంజలులిచ్చి
మంగళారతులెత్తి మహిమ్రొక్కిచనగ

(అధోరేఖాంకిత) స్థలములు "ప్రణుతివాఙ్మణులు," "భక్తిదృఙ్మణులు" "అంగనల్" ఉండఁదగును. 'చనఁగ' కు—కర్త అంగనల్—పూర్వోత్తరములు చదివి చూడఁదగును.

8. నినుపారభద్రతోఽతి నిర్మలంబనుచు

"భద్రతంతు" ఉండవలెను. ఇక్కడ రెండు చరణములు సాధు పాఠములు గలవిగావు

9. చాకులకును మఱి సంగవులకును
నేకత్వమున్నదే లోకంబునందు
సత్కవులకును — ఉండవలెను. "సంగవులకును" అన్న నర్థమేమి?

10. రురువర్ణ దేహంబు ఋగ్వేదమునకు — యతి ?

11. శ్రుతి శివోఽమేవ మేపితరావనంగ
శ్రుతులకుఁ దండ్రి యీశుండయియుండ

శ్రుతి "శివావేవ మే పితరా" వనంగ అనియుండవలెనేమో? 'శివోఽమేవ' అని యుండదు ఇందు, శ్రుతి—అనునది పయి సంస్కృతగ్రంథభాగము శ్రుతి వాక్యమనుటకుఁ జేర్చినదిగా నాకుఁదోచదు. శ్రుతి=వేదము, పార్వతీ పరమేశ్వరులే నాకు జనకులు అనుచున్నది. అని యర్థము వచ్చునట్లు 'అనంగ' అన్నపదమునకు 'శ్రుతి' కర్తృపదముగాఁ జేర్పఁబడినది. ఈ వాక్యమే శ్రీకరభాష్యమున శాస్త్రయోనిత్వాధికరణమున రెండుచోట్ల నుదాహరింపఁబడినది. కాని యక్కడ "శివోమామేవ పితరః" అని కలదు. అది శ్రీ హయవదన రావుగారి పరిష్కరణము గాన యెట్లయిన నుండఁగలదు. గ్రంథ ప్రస్తావనలో రావుగా రిట్లు వ్రాసిరి. "భాష్యేఽస్మిన్నన్వర్గృహీత బహ్వాభిః పరిశిష్టైః అస్య గ్రన్థస్య పరిశీలనే పఠనేచ తేషా మత్యన్తోపకారికాం భవితుమర్హతీతి సంప్రత్యాశావిష్టామః, కేచిద్భి ర్వ్యాఖ్యాతృభి" రిత్యాది. ఈ భాష్యమును తెల్గక్షరములతో మరల విభూతి పత్రికలో శ్రీ వీరభద్ర శర్మగారు ప్రకటించుచున్నారు. వారును "శివోమామేవ పితరః" అనియే ప్రక

టించిరి "శివావేవమే పితరౌ" అని కాని "శివోమే ఏవ పితరౌ" అని కాని యుండఁబోలును.

12. మిళింద వోన్మేష నిమేషేభ్య యనఁగ— దీనికి ఫుట్‌నోటులో: —
" 'తదో (వో ?) న్మేష నిమేషాభ్యాం' అని యుండవలెను. కాని యది ద్విపదపాదమున నిముడక పోవుటచే నిమేషేభ్య యని కవి సరిపెట్టినాఁడు. అట్లు చేయుట సంస్కృతభాషా విరుద్ధమైనను ప్రాకృత సంప్రదాయానురోధియై యున్నది." అని శ్రీనారాయణ రావుగారు వ్రాసిరి.

ఉన్మేషాశ్చ నిమేషాశ్చ ఉన్మేష నిమేషాః తేభ్యః అని కాఁగూడదా ? ఇట్టిచోట్ల బహుత్వము వివక్షాయత్తము కాదా ? ఇది సంస్కృత భాషా విరుద్ధమా ?

13. " భవుని మహిమఁ జదువ పాఠకుల్ వొగడు "

గణభంగము. ఇట్లు గణభంగములు యతిభంగములు పెక్కుచోట్ల నున్నవి, ఇందు 'ని' తీసివేయవలెను.

14. చనుజీవ ఘటకర్మ చక్రసూర్యేందు
వినుత బలీవర్ద విభ్రమణమునఁ
గూడంగ భవము బం గొలు రావటన
మాడించు కర్త విశ్వాధికుం డుండ

ఇందు " రావటనమా " కు " రావటమునా " అని పాఠాంతరము చూపడినది. పాఠము తప్పు. పాఠాంతరమూ తప్పు. " రాటనము నాడించు " ఉండవలెను జీవు లనుఘటములను కర్మచక్రమునఁ దగిలించి సూర్యచంద్రులను నెద్దులచే లాగించుచు సంసారమను రాట్నము (జలయంత్రము) శివుఁ డాడించు చున్నాఁడు. అని పై ద్విపదల యర్థము పోలికగల నన్నిచోడని పద్యము.

క. ఎగయు శిరంబులు నభమున
కొగిఁ గ్రమ్మెడు రక్తజలము లొలుకుచు భువిపై

మగుడఁబడుఁ జూడఁ గడు రం
గుగ నోలిన రాటనమున గుంద్ర (ద ?) లు వోలెన్.
' గుంద్రలు ' రూపమును సాధువే.

15. గోపతిచేతఁ బాశోపేతమయిన
యా పశువుల యట్ల యవికల జీవు
లాశావిరహితులై యీశుని యంద
పాశమోక్షము నొందు బంధముల్ వాసి

ఇందు "పాశాపేతులయిన" "ఈశునిచేత" అన్న పాఠము లుండఁ దగును. దీనికి మూలము.

క. గోపతి కృతమున భువి పా
శాపేతము లయిన జీవులట్టులు భవపా
శోపేతులయిన జీవులు
ప్రాపింతురు మోక్షపదము పశుపతి నీచేన్.

శివతత్వసారము.

16. ప్రమితి పండిత మభేద మదర్శనంబు
ఇక్కడ ' ప్రమితి పీడితము ' ఉండును.

17. కలుగదానుత్పత్తి కర్తయ్యునొక్కఁ
డలరునొకనిచే నఖిలాండములును.
ఇక్కడ గణము తప్పిపోయినది యతితప్పి పోయినది.
"అలరారు నొకనిచే నఖిలాండములును" అని యుండవలెను.

18. భావజాంతకు భక్త వరుఁడు వెండియును.
ఇది సరియయిన పాఠముగానేరదు.
భావజాంతకుభక్తి పరుఁడు వెండియును—ఉండవలెను.
విశాఖపట్టణముద్రణ పాఠ మిట్లేకలదు.

19. వావిరి జినలేఖ వఙతి పాలయ్యే.
వఙీతిపాఽయ్యేనని యుండవలెను.

20. అంగుష్ఠతర్జనీభ్యాం సభస్మా య
నంగ నిశుఁడు జటాసంగతిభూతి.

ఇక్కడ శ్రీ నారాయణరావుగారు ఫుట్ నోటులో సభస్మాయన్నచోట స్మాకు గణముకోసము దీర్ఘము వచ్చినదని వ్రాసిరి. గణముకోసము దీర్ఘము రాలేదు. అది బహువ్రీహిసమాసపదము పుంలింగముగాన దీర్ఘమువచ్చినదని తెలియఁదగును.

21, తలఁప నెచ్చటనైనఁ దానూరులేక
పొలమేరగల్గనే భువిఁబురాణోక్తిఁ
జనఁగ గ్రామోనాస్తి యనఁగఁదత్సీమ
యనఁగాలులేకనీరది యెట్లుగలుగు.

ఇక్కడ—

చనఁగ 'గ్రామోనాస్తి' యనఁ ' గుతస్సీమ"

యనఁగాలులేక అని యుండవలెను.

ఈ కవియే యనుభవసారమున నిట్లుచెప్పినాఁడు.

క. ప్రస్తుతకీర్తి గ్రామో
నాస్తి కుతస్సీమ యనినయా క్రియ,
గ్రామోనాస్తి కుతస్సీమా= ఊరు లేదుపొలమేర యెట్లుండును?

22. ధృతి హర ఇత్యుచ్యసేతతోయనఁగ.

పాఠాంతరముగా 'ఉచ్యతే' ఫుట్ నోటులో నున్నది ఉండనేకూడనిది. ఉచ్యసే' ప్రధానపాఠమా? ఉండవలసిన 'ఉచ్యతే' ఫుట్ నోట్ పాఠమా?

23. 'లక్షింపహరి హరునకుఁగానిలేవా'
'హరిహరులకు' అని యుండవలెను గదా?

24. యోగయోగ్యుండుగాఁ డని ధిఃకరింప.
'ధిక్కరింప' అని యుండవలెనుగదా?

25. చాలు— నే వ్యాజమేల యజ్ఞేశ్వరోహవ్య
కవ్యసమస్తభోక్త్తవ్య మాత్మాయ నంగ అని యున్నది.
యజ్ఞేశ్వరోహవ్య సమస్తకవ్య
భోక్తా వ్యయాత్మా హరి రీశ్వరోత్ర

అని కదా శ్లోక పాఠము. భోక్తవ్యమాత్మా యనుచోట 'భోక్తావ్యయాత్మా' ఉండవలెను.

26. మానుగా శ్రీ రుద్రమహిమయన్ శ్రుతి న
దానందుడగు శ్రీ మహాదేవు మహిమ
నారూఢముగమల్లి కార్జునపండి
తారాధ్యులాద్యులౌనన(బ్రతిష్ఠించె.

'రుద్రమహిమయన్‌కృతి' నని యుండవలెను పండితారాధ్యులవారు 'రుద్ర మహిమ' యన్నకృతిని రచించిరి. అదిశ్రుతికాదు.

స్థూలదృష్టిని జూడఁగా నీ వాదప్రకరణమున నిన్నియసందర్భములు గానవచ్చినవి తక్కిన ప్రకరణములలో నసందర్భములు త్రవ్వితండములు. వాద ప్రకరణమును శ్రీ రామమూర్తిపంతులుగారు పరిష్కరించిరనుట నే విశ్వసింపఁ జాలను. వారి వైదుష్యమున కపప్రథ కలుగకుండుఁగాక! తక్కిన ప్రకరణ ములలోని తప్పులఁజూపుట నా కక్కఱలేని పని. కాని యుపోద్ఘాతములో చరిత్ర విషయమునందు వాఙ్మయ విషయమునందు మతవిషయమునందు శ్రీ నారా యణరావుగారెన్నో యపసిద్ధాంతములఁ గల్పించిరి. నాతలఁపుల నెన్నింటినో వారు తార్మారుచేసిరి. యుక్తమని నేను నమ్మిన విషయములను వ్యక్తపఱచుటకై వాఙ్మయము, చరిత్రము మతము నను నను క్రమమునఁ గ్రమముగా శ్రీ నారా యణరావుగారి యుపోద్ఘాత గ్రంథమునుమాత్రమే నేనిఁక విమర్శింపజూతును.

చాటుపద్య - మణిమంజరి

[సంకలనము]

వేటూరి ప్రభాకరశాస్త్రి

హాస్యము

సీ. లెక్కలపై పదరొక్కము దెమ్మన్నఁ
బలుక మానితివి మాబాబుగారి
తద్దినమ్మునకు లేదనక యిమ్మొక వరా
యన్నను దాని కేమనక యుంటి
వందుకుపోని, మాయక్కగారి నిసేక
మూరతం బన్న నీ వూరకుంటి
వందుకు తాళితి నమవసనాఁడు నే
సానిదానింటికి సాగునపుడు
సుట్టకరుసున కేమైన చూడు మన్న
వొల్లకుండితి వౌర నీపల్లపుమడి
లో నిదొక పట్టె సరకారులోను గలప
కున్న నాపేరు కాపుగా దెన్నిచూడు.

సీ. కనుగొని మాన్యపు కదపాలు వ్రాసినం
దుకు రెండు, యివి వెంట దొరకు సెలవు
డయి వీని జమకట్టుటకు రెండు మీతండ్రి
పేరనున్నది కొండవార చెలిక
అది లెక్కలోన వ్రాయఁగవలె మీపేర
నందుకు రెండు మీ రల్లనాఁడు
కొన్న మాన్యపు పద్దు తిన్నఁగాఁ జేసి స
మ్మాళించుటకు నొకమాడ వేగ

తెమ్మ లేకున్న నిప్పుడే తెలియఁ జెప్పె
దను యినాముల లెక్కలు తారసిల్లి
యున్నవిఁకఁ జేరవందు నీకున్న మాన్య
ములని పీడించుదురు గణకులు ద్విజులను.

సీ. పాతలెక్కలలోన పరికించితిని గాని
యందులో నీదు మాన్యంబు లేదు
కొత్తలెక్కను జేరుకొని యున్నదేమొ చూ
తామంటె నీమీఁద తలపురాదు
బూబందులోన నెప్పుడుఁ జేర దంచు నా
జాబితాలోనైన జాడలేదు
మీతాత మాతాత మాతామహున కిచ్చి
నాడని యంటావు నాటిమాట
నేటి దాకున్నదా పోసి! నేరటోత
ఇన్ని దమ్ముల జత దెచ్చి యెన్నఁడైన
నిచ్చినావేమొ చెప్పుమీ యెందుకింత
వెంటబడి వేడుతావు నాకంటబడకు.

సీ. కడుపు వెన్నున కంటఁ గష్టించు వానికి
మిఱ్ఱుగా గూనంత బొఱ్ఱ పెఱిఁగె
వరిగోసి చోడి యంబలి త్రాగు వానికిఁ
గడుఁ బొత్తిపంచెలు గట్టఁ గలిగె
పొలములోఁ ద్రాటిటెంకలు సీఁకువానికిఁ
దమలముల్ పలుమాఱు నమలఁగలిగె
తలయుగడ్డము బుట్టవలెఁ బెంచు వానికిఁ
బ్రతివారమునకు క్షౌరమ్ము గలిగె
అల్పునకుఁ గల్మివచ్చిన నర్ధరాత్రి
గొడుగు దెమ్మన్న కత యయ్యె నొడ లెఱుంగఁ
డేడిపించుచు నున్నాఁడు పీడవోలె
పీడి పోడేమి పీడాలిత్రాడు తెంచ.

బాపనోడు

సీ. కొత్తొడ్లు తెచ్చుకు కొట్టిన యటుకులు
తొల్త గుండానాకు దోసెఁడైన
పంపినావా తాలు, పాడావు నిమ్మంటె
యెగిరిపడేవు నీకెక్కడొచ్చె
మాయయ్య యిచ్చిన మాన్నెములో గింజ
యమ్మికొన్నది గదా యాలపడ్డ
జిమ్మసచ్చుడిగితే రమ్మసి కాసంత
యటకెక్కి యొజ్జని యావకాయ
ముక్కచై చూపవైతివి యెక్కడోడ
వోసి పొమ్మంటె పోవేమి నూరికాటి
పీడలాగున నాయెంట గూడినావు
బాపడా ! నీకు కాపోడి భయము లేదు.

సీ. ఇంటి కొచ్చిననాడు యేకాసి పొమ్మని
దొబ్బితింటివి లోన నిబ్బరముగ
తోటి పెద్దొ స్తేను తొంగిసూస్తివి గాని
అడ్డిగైనను నీయవైతి వపుడు
సిగరదానికిలోన తొగరోసి యిస్తేను
గడె తాళవైతివి కట్నమునకు
మా యయ్యయిచ్చిన మళ్లద్దు లెరగనా
యెక్కడిదోసి నీకింతమాన్నె

....

....

ముంచితే కాపుకొడక నాఉత్తమాట
గాదు రేపెల్లి సూసేవు కాపుమహిమ.

గయ్యాళి గంప

సీ. అవునటే, పిలుతునా ఆకొన్న పరదేశి
పొండి మీరిద్దఱూ బుగ్గి తినుడి!
చెప్పితే చేయవే చెడిపోక, గయ్యాళి,
పోకిళ్లు పుట్టెనా నీకుఁ దోడు
కుయ్యకువే రోఁతకూటి కట్టిడి తొత్త
వాగక పోరోరి వదరుబోత
చెప్పనఁ గొడుదునా చీఁకు గాడిదె ముండ
బుఱ్ఱంట గొఱిగింతు పో గులామ!

తప్పుఁదారులు మొఱిగేవు దాసిముండ,
కుక్కవలె నేలకూసేవు కుంటివాఁడ,
అన్న పురుషుండు దండుకో లంది తడవ
మగువ రోకటఁ దలపెంకు పగుల నడిచె.

సీ. వంటచేయక పండుకొంటి వేమే పాపి!
పాపి నీయబ్బ నీప్రాఁతయబ్బ
ముండ వాగెద వదేమో బుఱ్ఱ గొఱిగింతు
నట్టైకా నీతోడబుట్టువునకు
నాయింట నింక నుండకువే చెడిపకుంక,
యింక నీకేదిరా యిల్లు బోడి!
పిచ్చికుక్కా చాలు చచ్చినట్టు పడుండు,
నాచావొ నీచావొ కాచుకోర,

శంకరా చాలు నిట్టి సంసార సుఖము
సత్వర మనుగ్రహింపుమీ చావు నాకు.
వట్టి బెదరింపులేల నీవిట్టె చచ్చి
పోతివా యొక్క వెంట్రుక పోక నాకు.

శ్రీకాకుళక్షేత్రము

వేటూరి ప్రభాకరశాస్త్రి

[గత ఫిబ్రవరి 1984 మణిమంజరి సంచికలో శ్రీకాకుళ క్షేత్రమును గూర్చిన ప్రభాకారుల వ్యాసమొకటి ప్రకటిపబడినది. ఇది దాని తరువాయి భాగము.]

కేయూర బాహు చరిత్రమున–''పాటించి కాకుళేశ్వరు తిరునాళ్లలో నర్థుల కేటేట నర్థమిచ్చు'' చ. నలువుగ గాకుళేశు తిరునాళులలోపల గుండ మంత్రి నిర్మలమతిఁ బెట్ట వేగమయి (?) మాడలు రత్న చయంబుఁ జల్లఁగా। నలవడు హేమవృష్టి క్రియ నర్థులు చాతకకోటిగాఁగ లోఁ। గలగొనరాలు ముత్యములు గానఁబడున్ వడగండ్ల కైవడిన్. ఈ గుండమంత్రి పొన్నూరి జేరువనున్న నండూరునం దున్నవాడు. వెలనాటి రాజగు రాజేంద్ర చోడని మంత్రి.

'భోజరాజీయమున–సీ. విలసితంబగు కృష్ణవేణ్ణమలాపహారిణీభీమరథినా ధరిత్రియందుఁ। దనరు నదీత్రయాంతర్వేది యగు పావన క్షేత్రమున శోభ నమున కెల్ల। ధరనివాసంబైన పెరుమగూరు పురంబునందు విద్వజ్జనా నంద మైన। జీవనస్థితిచేతఁ జెన్నొందు వంశ కర్తృత్వ సంపత్తిఁ బ్రభుత్వమంది। నెమ్మిఁ బ్రత్యక్ష పరమ పదమ్మనంగ। నొప్పు శ్రీకాకుళంబున కొడయఁడైన యంధ్రవల్లభ హరిసేవ నలరుచుండు। బెక్కు విధముల ముమ్మడి తిక్కవిభుడు.

భోజరాజీయకర్త యనంతామాత్యుని తండ్రి యీతడు. ఇందు బేర్కొనఁబడిన పెరుమగూ రిప్పుడు నున్నది. కందుకూరి వీరేశలింగము పంతులు గారి పద్యము నుదాహరించి శ్రీకాకుళము నాంధ్ర వల్లభుని (తెలుఁగు రాయని) అగు పరిపాలన కాలము స్పష్టపడుచున్నదని కవుల చరిత్రమున దొలుత వ్రాసిరి. ఇప్పటి కొత్తకూర్పునందు పూర్వపు వ్రాతను బూర్తిగా దిద్దుకొన నొల్లక యటునిటు గాకుండ నించుక సవరించినారు.

క్రీడాభిరామమున—స్రగ్ధర. గరుడ స్తంభ ప్రతిష్ఠా కలన మొదలుగాఁ గల్పమంత్రోక్త పుష్పాధ్వర పర్యంతంబు కృష్ణాతటిని తటమునన్ ద్వాదశక్రోశ ధాత్రీ పరివేషాభ్యంతర శ్రీ పరమ పదమునన్ బర్వకాలంబునందుం.... భగ వదనుమతిం బాపముల్ గాకయుండున్—ఇందు శ్రీకాకుళ క్షేత్రము చుట్టుకొలత పండ్రెండు క్రోశములని యున్నది. ఈ గ్రంథమున శ్రీకాకుళ ప్రస్తావము మఱి కొంత కలదు. ఉదాహరింపరానిది.

శ్రీకాకుళేస్తవే—

శ్లో. భావస్సాన్షా జ్జలధి దుహితుర్భావనా యోగ భాజాం కల్యాణానా మహ మహ మికా కాంక్షితం వేదనాదైః, సౌభాగ్యస్య ప్రథమ గణనా సన్నివేశః కృపాయాః పారే కృష్ణం వసతి భగవాన్ పావనః కాకుళేశః

ఈ స్తోత్రమును రచియించిన వరదదేశికుఁడు విశిష్టాద్వైత ప్రవర్తక ప్రవ రులగు వేదాంత దేశికుల కుమారుఁడు. ఈయన శ్రీకాకుళేశ్వరుని దర్శించి పై స్తోత్రము రచించి యున్నాఁడు.

'శ్రీకృష్ణదేవరాయఁడు కళింగదేశ విజిగీషను దండు వెడలి విజయ వాడలోఁ గొంతకాల ముండెను. అప్పుడు శ్రీకాకుళ క్షేత్రము వచ్చి యాంధ్ర నాయక స్వామి కైంకర్యము జరిపి శాసన మొకటి చెక్కించినాడు. ఆ శాసన మిది—హారేర్లీలా వరాహస్య దంష్ట్రా దండస్సపాతునః । హేమాద్రి కలశాయత్ర ధాత్రీ ఛత్ర శ్రియందధౌ॥ స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులు ౧౪౪౦ అగు నేటి బహుధాన్య నామ సం॥ ఫాల్గున శుద్ధ ౧౧ శుక్రవారం శ్రీకా కుళపు తెలుంగు రాయలకు శ్రీ మన్మహారాజాధిరాజ రాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప కృష్ణదేవ మహారాయలుంగారు దణ్ణం సమర్పించి యిచ్చిన ధర్మశాసనము. స్వామికి కుంభ సంక్రమణ పుణ్యకాలమందున దర్శించి కొండపల్లి సీమకుం జేరి వచ్చిన దేవరపుం గోట స్థలంలోపలి యేర్లగడ్డ గ్రామం ౧న్ని మేడూరు స్థలం లోపలి లంకపల్లి గ్రామం ౧న్ని శ్రీకాకుళానను స్వామి ప్రతి గ్రహలబ్ధమయిన సత్రాలభూమి తోటలు, నిత్యావసరాలు, శ్రీరామానుజ కూటము, ద్వాదసులు, సహితమయిన భూమిన్ని, కొత్తలంక, చింతల్లంక, ఉండ్రిసలంక, పిరాట్లంక పురుగుడులంక, కోరిసూరు, నంజెల్లి వచ్చిన కంభాల దొడ్డిన్ని, కొండవీటి సీమ

లోని కారుమంచిన్నీ,స్వామి సన్నిధిని ధారా పూర్వకముగాను స్వామి నిత్యనైవే ద్యాలకున్ను అంగ రంగ వైభవాలకున్ను యెడమడవక జరుగుటకై శ్రీకాకుళని తెలుంగు వల్లభునికి సమర్పిస్తిమి గనుక ఆచంద్రార్క స్థాయిగాను అవధరించేది. స్వదత్తాద్ద్విగుణం (ఇట్టిది కొంత) ఈ అయిదు గ్రామాదులున్ను శ్రీవల్లభునికి సమర్పించి యీ అయిదు గ్రామాదులలో యిందువల్లను వచ్చిన నిత్య నైవేద్యం కట్టడి దద్ధోజనం పళ్ళాలు ౪, అలంకార ప్రసాదం పళ్ళాలు ౪, అప్పాలు ౨౬ పళ్ళెం ౧కి, అతి రసాలు పళ్ళెం ౧ వడలు పళ్ళెం ౧. ఇడ్డెన కుడుముల పళ్ళెం ౧ ..పప్పు కూరలు నెయ్యి పచ్చళ్లు.... ఆరగించే పళ్ళాలు ౦న్ని ఆన వాల ప్రసాద పళ్ళాలున్ను వెరశి ఆరగించే పళ్ళాలు ౨౪. ఇంటికి పళ్ళెంవారి అమృతపడిని.

ఈ శాసనమున బేర్కొనబడిన యేకాదశీ తిథియే, యాముక్త మాల్యద రచియింప నాంధ్ర నాయకస్వామి కృష్ణరాయలను ప్రబోధించిన యేకా దశీ దినముగా మనము తలంపదగును. కే.వి లక్ష్మణరావుగా రీవిషయమును పరిష్పత్రికలో వ్రాసి యున్నారు.

శ్రీకృష్ణరాయలవారి యాస్థాన విద్వాంసుడును బహుగ్రంథకర్తయునగు లొల్ల లక్ష్మీధర పండితుడొక శాసనమున నీ శ్రీకాకుళాంధ్ర నాయకస్వామి నిట్లు స్తుతియించినాడు.

శ్లో. ఉరసి నిహితలక్ష్మీ బాహుసల్లీయుగేన
స్వకరయుగళమేకీకృత్య కేళీ వినోదే
కువలయదళదామా నద్ధమందార మాలాం
దధదివవితనోతుశ్రీకలాం కాకులేశః

ఈ లక్ష్మీధర పండితుని వంశమువా రిప్పటికిని శ్రీకాకుళ క్షేత్రము దగ్గఅనే కృష్ణకద్దరిని గల వెల్లటూరునం దున్నారు.

శ్రీకృష్ణదేవరాయల వారి నాటివఱకు నీ శ్రీకాకుళ క్షేత్రము మహోన్నత దశ నంది యున్నది. ఆంధ్రనాయక స్వామి నిత్య కైంకర్యములకు వార్షికోత్స వములకును ననేక గ్రామములు చెల్లుచుండినవి. అనర్ఘరత్నాభరణములనేకములీ

స్వామికి సమర్పితములయినట్టు శాసనములందుఁ దెలియుచున్నది. పద్యరూపముననున్న శాసన మొక్కటి—

చ॥ వరశకరాజవర్షములు వార్ధి విలోచన విశ్వసంఖ్యలం । బరగు స్వభానువత్సరము భాసిలు చైత్రము పౌర్ణమాసియం । దురుతర భక్తిబల్ల నృపుఁ డుబ్బుల కాకుళ తెల్గురాయలం దిరముగఁ గాంచి కాన్కయని దేవరకిచ్చె దెలుంగు పాలెమున్.

గీ॥ తెల్గు రాయని కల్యాణ తిరుమహోత్సవాములకుఁ దెల్గురాయల వారి పేర । గల్గు పాలెంబు నిచ్చెఁ దా ఘనత మీఱ సర్వకర పరిహారమై శాశ్వతముగ

గీ॥ దీని నెవ్వఁడు కాపాడుఁ దేజముగను స్వామి తిరునాళ్ళు సాగించు వారలకును । మ్రొక్కులిడి వారి పాదము లోమ్మదమునను, శిరమునను దాల్తు వారల శిష్యజనుఁడ ।

క॥ ఈ ధర్మ మెవ్వఁడేనియు । గాదని సాగింపకున్న కఠినుండయినన్ । మాధవ పదముల దప్పునరాధముఁ డాశమనుపురికి నరుగుచు నుండున్.

స్వస్తిశ్రీ శక వర్షంబులు ౧౩౨౪ అగు నేటి స్వభాను నామ సంవత్సర చైత్ర శు॥ పౌర్ణమీ గురువారం నాడు స్వస్తి సమస్త గుణ గణాలంకార శ్రీ మదన్నమాంబాదయ సుపుత్రులయిన బల్లమహారాజ శ్రీ మత్కాకుళ తెలుంగు రాయలకు తిరు కళ్యాణ మహోత్సవార్థమయి దేవర స్వనామాభిధేయంబైన తెల్గురాయని పాలెము ఆచంద్రార్క స్థాయిగాను ధారాపూర్వకం చేసి యిస్తిమి గనుక యందుల స్థానాధిపతులు సాగించంగలవారు—

కంచర్ల శరభన కవి రచియించిన యధ్యాత్మ రామాయణమున నీ శ్రీకాకుళ క్షేత్ర ప్రశంస కలదు. శా॥ ౧౩౬౧ కాలమున వీర ప్రతాపరాయల పేర, శ్రీకాకుళాంధ్ర నాయకునికి పండ్రెండు పుట్ల విత్తనాల వట్టుభూమి దానము చేయబడిన ట్లందుఁ గలదు.

శ్రీకృష్ణరాయల యనంతరము, శ్రీకాకుళ క్షేత్రము మిక్కిలి తార్మా రయినట్లు తెలియుచున్నది. గ్రామ సన్నివేశము కొంత కృష్ణా మహానదీ

ప్రవాహ పతితమయినది. ఇప్పుడున్న యాంధ్ర నాయకస్వామి దేవాలయము ప్రాచీనమయినదిగాఁ దోఁపదు. ప్రాచీన దేవాలయము కృష్ణా ప్రవాహ పతితము కాఁగాఁ దర్వాత నిప్పటి దేవాలయము కట్టబడినట్టు గోచరించుచున్నది. ఏలనగా, పంద్రెండు పదమూఁడు శతాబ్దులలోఁ జెక్కఁబడిన శాసనములు గల రాళ్లు కొన్ని యిప్పటి దేవాలయము కట్టడము గోడలోఁ బడియున్నవి. ఇప్పుడున్న యాలయము ప్రాచీనమే యగునాడు శాసనముల కీ స్థితి తటస్థింపదు గదా! నూట యిర్వదేండ్ల క్రిందట నీ శ్రీకాకుళ క్షేత్రము ప్రాచీన వైభవము చెడి, తిరునాళ్లు జరుగక, నిత్యోత్సవములకుఁ గూడ నభావము తటస్థించి యుండఁగా, కాసుల పుల్లంరాజు (పురుషోత్తమ కవి) యను దిట్టడగు బట్టురాజు, నిందా స్తుతితో నిప్పుడు సుప్రఖ్యాత మయియున్న "శ్రీకాకుళాంధ్రదేవ" శతకము రచియించినాఁడు.

శ్రీకాకుళ శ్రీహరీ యను మకుటము గల శతకమొకటి ప్రాచ్య లిఖిత పుస్తకశాలలో నున్నది. వల్లభాభ్యుదయమను పేరు గల స్థలమాహాత్మ్యపు దెలుగు ప్రబంధమొకటి యున్నది. ఇవిగాక కొన్ని సంస్కృత భాణములలో గూడ నీ శ్రీకాకుళ క్షేత్ర ప్రశంస కలదు.

పదుమూడు పదునాల్గవ శతాబ్దులలో నీ స్వామిపేరు పెట్టుకొన్న ప్రఖ్యాత రాజపురుషులు కొందఱు ఎఱుగవచ్చుచున్నారు శ్రీనాథునికిఁ గస్తూరి యొసఁగుచున్న తెలుంగు రాయఁడును రామగిరిరాజు తెలుఁగు రాయఁడును మొదలగువారు. ఇప్పటికిని తెనగన్న, తెలగయ్య అను విధమున బెట్టబడుచుండెడి పేళ్లీ శ్రీకాకుళపు తెలుగు రాయని పేరును బట్టి పారంపర్యముగా వచ్చుచున్నవే యని నా తలంపు.

ఈ శ్రీకాకుళస్వామి కిట్లు ఆంధ్ర వల్లభుఁడని తెలుగు రాయఁడని పేళ్లుండుటలో, నాంధ్ర దేశముతోను నాంధ్ర భాషతోను సంబంధ విశేష ముండఁదగును. ఇప్పుడక్కడ నున్న శిలాశాసనములన్నియును ముద్రితములై వెల్లడి యగునేని మఱి కొన్ని విశేష విషయములేవేని బయల్పడఁ గలవేమో! గవర్న్మెంటువారీ శాసనములను ద్వరలో వెల్లడింపనున్నారు.

మ॥ కలలోఁ గన్పడి కృష్ణరాయ విభుచేఁ
గబ్బంబు చెప్పించెఁ బే
ర్వెలయన్ మున్నొకనాఁటి సేవగొని యా
శ్రీకాకుళాంధ్రేశ్వరుం
డలరంగా నిపు డంకినీణ్ణపతి సే
యంబూను నిత్యోత్సవా
కలనన్ దా నిఁక నెన్ని సన్నుత కృతుల్
కావింపఁగాఁజేయునో !

—ఆంధ్ర పత్రిక సారస్వతానుబంధము,
1921 దుర్మతి, మాఘ బ॥ ౧౪, శనివారము.

కాలకంఠశతకము

[వేటూరి జోగయార్యపుత్ర సుందరకవికృత కాలకంఠ సీసపద్యావళి]

సీ. దురితసంహార నిన్ దూషించితి నటంచు
        దొలగి యుండితివేమొ దెలుపవేర;
ఫాలాక్ష నీతోడ బంతగించితి నంచు
        పలుకకుండితివేమొ పరమపురుష ;
కందర్పవైరి నే కలహించితి నటంచు
        కరుణరాకుండెనా గరళకంఠ ;
పురహర నిన్ను నే భూషింప లేదంచు
        మరచియుండెదవేమొ మంజుభాష ;

తంద్ర చిత్తుడ మూర్ఖుడ తామసుండ
పుత్రు నపరాధములు తండ్రి బోవజేసి
రక్షజేసుట విధికాదె రాక్షసారి
కదళిపురవాస గౌరీశ! కాలకంఠ!

సీ. దారిద్ర్య మొకరికి ధనధాన్య మొకరికి
        సుతులు లే మొకరికి సుతులొకరికి
బలహీన మొకరికి బహుబల మొకరికి
        రాజ్యంబు లొకరికి రణ మొకరికి
దుర్గుణం బొకరికి సద్గుణం బొకరికి
        శౌర్యంబు లొకరికి శమ మొకరికి
మోదంబులొకరికి ఖేదంబులొకరికి
        చదువు లే మొకరికి చదు వొకరికి

గలుగ జేసితి వన వారి కర్మమనుచు
బల్కుటిది నీకు న్యాయమా పాపహరణ

పశుపతి యటన్న బిరుదు నిన్బాసి పోదె
కదళిపురవాస ! గౌరీశ ! కాలకంఠ !

సీ. జితదైత్య నిన్ను నే జేరి వేడితి గాని
వేరె దైవంబుల వేడలేదు
ఫాలాక్ష నీ కృతి బాడుచుంటినిగాని
పామర జనులపై బల్కలేదు
శివ నీ పదాబ్జ సంసేవ జేసితిగాని
నీచుల సేవనే నేర్వలేదు
శంకర భక్తుల చెలిమి చేసితిగాని
దుష్టుల త్రోవనే ద్రొక్కలేదు
ఇంత కాఠిన్యమది మది నేల కలిగె
భక్త జనులెల్ల నీపాలబడరె మున్ను
నేను నీ భక్తుడనె సుమ్మ నిజము నమ్ము
కదళిపురవాస ! గౌరీశ ! కాలకంఠ !

సీ. శివ నేనొనర్చిన సీసపద్యావళి
బుధమానసంబుల బొంగునటుల
రవిచంద్రు లెందాక రాజిల్లు చుందురో
యందాక వ్యాపించు నటుల జేసి
తప్పు లొప్పుగ దిద్ది దయ జూపి యీ కృతి
పుష్పదామంబను పొలుపు దలచి
కంఠంబు నందుంచి కరుణచే గైకొమ్ము
జాగుసేయక రమ్ము సనకవంద్య
శైలజానాథ ప్రమథసంచయ సనాథ
మేరు నగధీర భాసిత మృగధరాంక
విగత భవపాశ లోకేశ విమల చరిత
కదళిపురవాస ! గౌరీశ ! కాలకంఠ !

(శ్రీ ప్రభాకరుల పితృపాదులగు వేటూరి సుందరశాస్త్రిగారి
అముద్రిత కృతుల నుండి గ్రహించినవి —సం॥)

నాడీగ్రంథాలు - మరికొందరు అభిజ్ఞుల అభిప్రాయాలు

సేకరణ — వివరణ

—ముదివేడు ప్రభాకరరావు

[మణిమంజరి — ఫిబ్రవరి 1983 (3-1) సంచిక తరువాయి]

"నాడీ గ్రంథాలు - అభిజ్ఞుల అభిప్రాయాలు" అనే శీర్షికతో నేను 'మణిమంజరి' (సంపుటి-3, సంచిక-1, ఫిబ్రవరి-1983, పుటలు 4-16)లో ఒక వ్యాసం వ్రాసి ప్రచురింపజేసియున్నాను. ప్రస్తుతం మరికొందరు అభిజ్ఞుల అభిప్రాయాలను సేకరించి జిజ్ఞాసువులైన పాఠకుల నిమిత్తం పొందుపరుస్తున్నాను.

శ్రీమాన్ రాళ్ళపల్లి గోపాలకృష్ణమాచార్యులు

"జాతకశాస్త్రమును గూర్చిన గ్రంథములు మనదేశములో అనేకము లున్నవి. వానిలోనెల్ల నాడీగ్రంథములు అపూర్వములయినవి. అత్యాశ్చర్య కరమైనవి కూడ. లోకకల్యాణార్థమై మన ప్రాచీన మహర్షులు వీనిని రచియించినారని ప్రతీతి. మన దక్షిణదేశమందు ఈ నాడీగ్రంథములకు చాలప్రచారము కలదు. చాల వరకు ఇవి అరవ భాషలోనో సంస్కృతభాషలోనే వ్రాయబడియున్నవి. తెలుగు, కన్నడము మున్నగు ఇతర దేశభాషలలో సయితము కొన్ని చూపట్టుచున్నవి. ఉత్తర హిందూస్థానములో కూడ ఇట్టివే కొన్ని గలవేమో, ఈ గ్రంథములలో కొన్ని పద్యరూపముగా, మరికొన్ని ప్రశ్నోత్తరరూపమయిన వచనముగా నిబంధింపబడియున్నవి. వశిష్ఠ విశ్వామిత్ర సంవాదముగనో, నారదుడు పార్వతీదేవికి ఉపదేశించినట్లో, మరి ఎవ్వరో వేరొకరికి చెప్పినట్లో ఈ గ్రంథములు వ్రాయబడి యుండుట. భృగునాడి, శుక్రనాడి, బుధనాడి చంద్రనాడి, నందినాడి, ధ్రువనాడి, కుమారనాడి, కౌశికనాడి, నారదనాడి ఇత్యాదులు మనము వినుచున్నాము.

ఈ నాడీ గ్రంథములు శాస్త్రగ్రంథములు కావు. అనగా బృహజ్జాతకము, బృహత్పరాశర హోర, జైమినీ సూత్రములు, సారావళి మున్నగువాని వంటివి కాదనుట. ఒక్కొక్క నాడీగ్రంథములో అసంఖ్యాకములయిన వ్యక్తిజాతకములు వ్రాయబడియున్నవట! అగుటచే ఇవి జాతకముల సంపుటములు. ఎన్నినూర్ల. అథవా, వేల సంవత్సరముల క్రింద ఈ గ్రంథములు రచియింపబడినవో మనకు తెలియదు.

ఈ గ్రంథముల రహస్యము అభేద్యమైనది. విశేష మేమనగా, ప్రతి జాతకమునకును జాతకుని జన్మగ్రామాదుల వర్ణనము, పూర్తిపేరు, తల్లితండ్రుల నామములు, అన్నదమ్ముల యొక్కయు, అక్కసెల్లెండ్ర యొక్కయు వివరములు, వారిలో గతించిన అభాగ్యుల సంఖ్య, ప్రశ్నించిన నాటిదాక జరిగిన ముఖ్య సంఘటనలు ఇత్యాదులు స్పష్టముగా, అత్యాశ్చర్యకరముగా వ్రాయబడి యుండును. ఇట్టి పరిస్థితులలో నాడీ గ్రంథములపై జనులకు అపార విశ్వాసము కలుగుట వింతకాదు.

ఇంతేకాదు, కొన్ని నాడీ గ్రంథములలో జాతకుల పూర్వజన్మ వృత్తాంతములు, పునర్జన్మముల పరిణామము, ఎన్ని జన్మములకు ముక్తియో, కైవల్యమో రాగలదను సూచన మున్నగు విచిత్రాంశములు చెప్పబడియున్నవి. ఈ జన్మములో ఊరు, పేరు, వృత్తి మున్నగు వివరములు మనస్సునకు నచ్చునట్లుగా సరిపోయినవని తోచినపుడు పూర్వజన్మ పునర్జన్మముల కథలు నయితము విశ్వాసపాత్రము లేల కారాదు? మహర్షుల సూక్తులు అమోఘములు కదా?

మొదటికే మోసం తెచ్చిన నాడీ జాతకాలు :

నా మిత్రులలో సోదరు లిద్దరు (దాదాపుగా పాతిక సంవత్సరముల నాటి మాట) ఒక నాడీగ్రంథము నుండి తమ జాతకములను వ్రాయించుకొనిరి. మామూలు పద్ధతిలో పేర్లు, సంబంధములు, అనుభవములు ఇంచుమించుగా అప్పటిదాక సరిపడుటచే, ఆ జాతకఫలములపై అపారవిశ్వాసము వచ్చినది వారికి. స్నేహితులు నలుగురు చేరినచోట్ల తమ పూర్వజన్మ పునర్జన్మ

కథలను విస్తారముగా అభివర్ణించుచు సంతోషించుట వీరికి అలవాటు. వారిలో జ్యేష్ఠునికి ఆధ్యాత్మిక విద్యపై ఎక్కువ అభిమానము. తమ్ముడు మంచి ప్రాపంచిక విద్యావంతుడు. అపారమైన సంపత్తి, కొల్లలుగా భోగభాగ్యములు ఇతనికి రాగలవని నాడీ గ్రంథము జాతక ఫలము చెప్పినది. అన్న గొప్ప పుణ్యపురుషుడనియు, ఈ సృష్టి క్రమములో రాగల జన్మమే అతనికి కట్ట కడపటి దనియు అప్పుడు తప్పక మోక్షము సిద్ధించుననియు నాడీ గ్రంథములో ఏర్పడినది. అపారమైన సంపత్తితో భోగభాగ్యములు సామాన్య పద్ధతులతో సర్వసాధారణ వృత్తితో వచ్చుట అసాధ్యమని వివేకశాలియగు తమ్ముడు నిర్ణయించుకొని అభివృద్ధి సూచకమై నెలకు అయిదువందల రూపాయల నిచ్చు చున్న వృత్తిని పరిత్యజించి గుర్రపు పందెముల లాటరీలను వాడుక చేసుకొని ఆ వృత్తిలో సర్వస్వము కోలుపోయి, వేల కొలదిగా అప్పులు చేసి, కుటుంబ భరణ సామర్థ్యము నశింపగా, మతిభ్రమపాలయి, దేశ ద్రిమ్మరిగా పడరాని పాట్లననుభవించి, హీన పరిస్థితులలో నడివయస్సు వచ్చీ రాకయే, ఇహలోక యాత్ర చాలించుకొన్నాడు. అతని పునర్జన్మ మెట్లున్నదో తెలుసుకోగల భాగ్యము మనకులేదు. ఇతని అన్న మాత్రము అతికష్టముతో శరీరయాత్ర గడపుచు, మోక్ష మతిసన్నిహితముగా నుండుట వలన, తానొక అవతార పురుషుడనియే విశ్వసించుచు ముక్తికొరకై యెదురు చూచుచున్నాడు. ఒక విధముగా ఇతడు యోగియే.

ఈ నాడీ జాతకములలో ఒక వైచిత్ర్యము చూపట్టుచున్నది. గ్రంథ మును చదివించి, జాతకమును వ్రాసుకొను వయస్సుదాక ఫలములు సమగ్ర ముగా చెల్లివచ్చుటయు, అటు తరువాతి ఫలములు చాలవరకు తారుమారగు టయు అనేకుల అనుభవము. మహర్షుల వాక్యములు అసత్యము లగుట ఈ కలికాల ప్రభావమనుకొని వారిలో పలువురు తృప్తి చెందుచున్నారు. ఇదేమో మోసమో, కనుకట్టో కావచ్చు ననుకొనువారు మరికొందరు. భావి ఫలములు చెప్పు సందర్భములో "పూర్వజన్మ పాపము శాంతించినచో (ఇది) జరుగును, (అది) జరుగును'' అను మాటలు నాడీ గ్రంథములలో వ్రాయబడియుండుట సామాన్యాధారమగుటచే తమ పాపఫలము పరిహారము కాలేదేమో అని వేరు

కొందరు నెమ్మది పడుచుండుటయు కలదు. మొత్తము మీద ఈ నాడీగ్రంథములు అర్థముకాని వ్యాసపట్టములు.

కాని, ఈ గ్రంథములను వాసిన వారెవరో వారు వాస్తవముగా మహానుభావులే. వారి శక్తి సామాన్య మానవులు ఊహింప వీలులేనట్టిది. నారదుడు, విశ్వామిత్రుడు, వశిష్ఠుడు, పార్వతి, నందీశ్వరుడు మున్నగువారు అరవ భాషలోనో, ఆంధ్రభాషలోనో జాతక ఫల చర్య జరిపిరని కాని జాతకములు వ్రాయించిరనికాని విశ్వసించుట సాహసకార్యము కదా! ఈ కథాకలాపమంతయు దేవభాషలోనే జరిగియుండవలయును. అయినచో, దేశభాషలలోనికి ఆ గ్రంథములను ఎవరు, ఎందరు, ఏ కాలములో పరివర్తనము చేసిరో? ఆ మూల గ్రంథము లెందున్నవో చెప్పువారు లేరు. ఒకవేళ, ఇవే మూల గ్రంథము లేమో!

ఏది ఎట్లయిన నేమి, ఈ నాడీ జాతకములలో చెప్పబడిన ఫలితములు మాత్రము ఆశ్చర్యకరము లయినవి ఏయే గ్రహస్థితి యోగములు కారణముగా ఇంత సూక్ష్మఫలములు సాధింపబడినవో ఆ రహస్యము మన మీ గ్రంథముల నుండి తెలుసుకొనజాలకున్నాము. మనకిపుడు లభించు జ్యోతిశ్శాస్త్ర గ్రంథములలో చెప్పబడిన గ్రహయోగాదుల వలన ఊరు, పేరు, బంధువుల కథలు మున్నగా నాడీగ్రంథములు వర్ణించు రీతిగా సాధించుట సాధ్యముకానిపని

ఈ నాడీ గ్రంథముల వలన జ్యోతిశ్శాస్త్రమునకే కీడు వచ్చిన దన వచ్చును. ఏలందురా? జాతక ఫలములు తెలుసుకొనగోరువారు ప్రాచీన సంప్రదాయము ననుసరించి హోరాశాస్త్రవేత్తలతో జాతకములు వ్రాయించుకొనుటకు మారు నాడీజాతకములకు ప్రాకులాడుట పరిపాటి అయినది. నాడీ జాతకములు అనుభవమునకు రానివారు శాస్త్రములపైననే విశ్వాసము కోలుపోవుచున్నారు. జ్యోతిశ్శాస్త్రముపై జనాదరము తగ్గుటచే జ్యోతిష్కులకు సాధారణముగా జీవిక నశించింది.''

నారదనాడి తెచ్చి పెట్టిన నానా అగచాట్లు:

''1913 వ సంవత్సరమున ఏప్రెలు నెలలో 7 వ తేదీనాడు (18 ఉత్తరాక్షాంశలో, 81 పూర్వరేఖాంశలో) జనించిన నా మిత్రుడొకడు కలడు.

సాయంకాలము 6 గంటల వేళ జననమని అతని పెద్దలు వ్రాసియుంచినారు. పసితనమందే 1924వ సంవత్సరమున ఏప్రెలు నెలలో నా మిత్రుని తండ్రి ఇహలోకయాత్ర చాలించుకొన్నాడు. 18 1/2 వయస్సులో (1931 డిశంబరు) వివాహమైనది. 1944 వ సంవత్సరమున ఫిబ్రవరి నెలలో (31 వ యేట) బంగారు వంటి భార్యకాలధర్మము నొందుటచే నా మిత్రుని జీవితమున అంధకార మావరించెను. ఆంగ్ల భాషాభ్యాసము చేసి, ఉపాధ్యాయ వృత్తిలో పట్టభద్రుడై నిర్మలమయిన జీవయాత్ర సాగించుచున్న సాధుశీలుడతడు.

చిన్న వయస్సులోనే గృహిణి గతించినది. ఆమె వలన కలిగిన సంతానము నయితము చేతికందలేదు. ఇట్టి పరిస్థితులలో పునర్వివాహ సమస్య బయలుదేరక మానదు కదా! కాని, భావి జీవితములో నయినా సుఖమున్నదో లేదోయని నా మిత్రునికి భయము. మిత్రుల ప్రోద్బలమువలన తన జాతకమునకు ప్రాచీన మహర్షులేమి ఫలము చెప్పినారో కనుగొనవలయునను బుద్ధి నా మిత్రునికి కలిగినది. నారదనాడి నాశ్రయించి ముడుపు చెల్లించి తన జాతకమునకు సప్తమ (కళత్ర) భావమును మాత్రము చదివించి వ్రాయించుకొన్నాడు.

ఆ వ్రాతలు నారద పార్వతీ సంవాదరూపముగానున్నవి. ప్రథమ కళత్రము శ్వాసరోగముతో మరణించినదని నారదుడు చెప్పినాడు. మరి రెండవ భార్య విషయము వచ్చునప్పటికి నారదుడు 11వ భావమును గురించిన కాండలో చెప్పితినని ఆకాండ జాతకుడే వినవలయును. ఇంకెవ్వరూ విన కూడదు. అని ఆంక్ష పెట్టినాడు. పార్వతి రెండవ భార్య వలన అతనికి మంచి యోగమున్నదాలేదా? అనగా నారదుడు దీనిలో చెప్పను. జాతకుడే 11 వ కాండ విని తెలుసుకోవలెను; కళత్ర దోషము పోవుటకు కళత్రములు రెండు మూడయిన దోషముపోవలెను. 11వ కాండలో రెండవ భార్య విషయము చెప్పబడును. ఇంతే ఏడవ భావఫలము''

ఈ నారదుడెవ్వరో బలే అసాధ్యుడుగానున్నాడు. కలియుగానికి తగినవాడే. పార్వతి కుచ్చికుచ్చి అడిగినా చెప్పనని మొండిచేయుచున్నాడు.... రత్నము వంటి అర్థాంగిని పోగొట్టుకొని దుఃఖించుచున్న నా మిత్రునికి నారద మహర్షి మరింత ఆందోళనము తెచ్చిపెట్టినట్లయినది. రెండవమారు వివాహము చేసుకొన్నా లాభములేదేమోనని. ఆయుర్దాయమును తెలుసుకొనుట ముఖ్యమని

నా మిత్రునికి తోచినది. మరల నారద నాడి నాశ్రయించి దక్షిణ సమర్పించి అష్టమ భావకాండను చదివించి వ్రాసుకొన్నాడు. 'పునః కాచన, పూచన' ఆరంభమైనది. మామూలు పద్ధతితో, మరల అదే రాశికుండలి, అవే పేర్లు, అవే సంబంధములు ఏకరువు పెట్టబడినవి. విశేషమేమనగా ఇతనికే గండము ఉండి ఆ ఫలము ప్రథమ భార్య పైన వెళ్లిన దనియు, ఇంకను కొన్ని కష్టములు వచ్చుననియు. ఇతని ఆయుస్సును గూర్చియు, ఇతని రెండవ భార్య గండములను గూర్చియు, ఇతర యోగములను గురించియు 11వ కాండలో విస్తారముగా చెప్పుదునని నారదుడు పార్వతీదేవిని నిరుత్తరను కావించినాడు. ఎనిమిదవ భావకాండను చదివించుకొన్న తరువాత నామిత్రుని సందేహములు తీరుటకుమారుగా శంకలు అధికమయినవి. ఇక, 11వ కాండకు ముడుపు చెల్లించి చదివించినచో, 12వ కాండను చదువవలెనని నారదుని ఆజ్ఞ అగునే మోనని నా మిత్రుడు భయపడినాడు. నారదునికొక్క నమస్కారము పెట్టి నా మిత్రుడు అంతటితో చాలించుకొన్నాడు.

ఏడెనిమిది నెలలు గడచి పోయినవి. నారదుడు తెచ్చిపెట్టిన సందిగ్ధావస్థతో కాలము గడచుట నా మిత్రునికి చాల కష్టమయ్యెను. కొంత విరక్తిని తెచ్చుకొన్నాడు. కాని ప్రాపంచికముగా ఎంతో కథ జరుపవలసిన చిన్న వయస్సు. కాని ఇంట గృహలక్ష్మిలేదు. ఇట్టి పరిస్థితులలో మనస్సునకు శాంతి లభించినది కాదు. ఏదో, బండపగల గొట్టినట్లు ఖచ్చితముగా తేల్చక నారదుడు సందిగ్ధావస్థ తెచ్చిపెట్టినాడు ఎంత వ్యయమయినా కానిత్త మని పించినది. మరల రెండు నూటపదార్లు ముట్టజెప్పి నా మిత్రుడు నాడీ గ్రంథమును ఆరాధించినాడు. 11వ కాండ మాత్రమే కాక ఇతర కాండములు సయితము మరి కొన్నింటిని ఆమూలాగ్రముగా నారద వాక్యములను చదివించి వ్రాయించుకొన్నాడు. ఇపుడు కొంతనయమే. రెండవ భార్యకు గండము లేదని నారదమహాముని ఈతూరి తేల్చినాడు.

ఆమె పేరు 'సుశీల' అట! తారణ సంవత్సరములోనే వివాహము జరుగునట! వెంటనే సంతానారంభమట! కలుగబోవు ఇద్దరు కుమారుల జాతకములు కూడ నారద మహాముని వర్ణించి చెప్పినాడు. వారికి నామకరణ మహోత్సవము సయితము జరుగును. విశేషమేమనగా గొప్పయోగ మబ్బి,

ఉన్నత పదవి లభించి నా మిత్రుడు మోటారు కారులో తిరుగుననియు రాగల అక్షయ సంవత్సరమున (1986 AD) మకర సంక్రమణ పుణ్యకాలములో సూర్యోదయ కాలమందు యోగాభ్యాసముతో(73 సంవత్సరముల వయస్సులో) జాతకుడు శరీరయాత్ర చాలించి పునర్జన్మక్లేశము లేకుండ ముక్తిని పొందు ననియు నారదమహాముని సెలవిచ్చినాడు. పూర్వజన్మములో నా మిత్రుడు క్షత్రియ వంశమున జనించి, ఒకానొక రాజునకు సహచరుడుగా వేటాడుచు, వేటాడుచు, ఒక హరిణిని బాణముతో కొట్టి చంపెనట! ఆ పాపమునకు ఫలముగా, ఈ జన్మములో అతని ప్రథమ జాయ అకాలమృత్యువు పాల య్యేనట!

నారదనాడి నుండి నా మిత్రునికి తెలిసిన రహస్యములివి. అతని అనాశ్వాసిత దుఃఖిత మనస్సునకు కొంత శాంతి లభించినది. కాని అదో, ఇదో అనునంతలోనే మెల్లగా తారణ సంవత్సరము జారుకొని పోయినది. 'సుశీల' రాలేదు చూచుచున్నట్లే పార్థివ, వ్యయ, సర్వజిత్తు,సర్వధారి, విరోధి సంవత్సరములు అడుగకయే వచ్చి చెప్పకయే చల్లగా వెడలిపోయినవి. వికృతి సంవత్సరములో కొంత అప్పుడే గడచినది. రెండవ భార్య వచ్చు పొలకువ కానరాలేదు జాతకుడు చక్కని శీలవంతుడు. నియమ బద్ధమైన నిర్మల నైతిక జీవన మతనిది. ఉపాధ్యాయవృత్తిలో ఉన్నత విద్యను సాధించి అతడు విధిలేని బ్రహ్మచర్యముతో ఒంటరిగా కాలమును వెళ్లబుచ్చుచునే యున్నాడు.

కౌశికనాడి-కొన్ని కొత్తతగాదాలు :

రజాకార్ల అరాజక ప్రభుత్వము వలని అవ్యవస్థను రుచి చూచిన హైద్రాబాదు సంస్థానమున 1948వ సంవత్సరమున అగస్టు నెలలో 14వ తేదీనాడు ఇండియన్ యూనియన్ సేనలు పోలీసు చర్యకై ప్రవేశించిన తరువాత రమారమి ఏడాదికి పైగా మిలిటరీ గవర్నరు రాజ్యమేలినాడు కదా! ఆ కాలములో సంస్థానమున గొప్ప మార్పులు వచ్చినవి. ముఖ్యముగా రాజ్యాంగపు ఉద్యోగ పదవులలో త్రాసు తలక్రిందై నది. అనేకులు గొప్ప ఉద్యోగములను పోగొట్టు కొనిరి. స్వప్నములో సైతము ఆశించలేనంతటి గొప్ప పదవులను అదృష్ట వంతులు కొందరు సులభముగా సంపాదించుకొన్నారు.

ఈ సమయమును గమనించి ఉపజ్ఞాశాలియగు ఒక నాడీ గ్రంథాధికారి భాగ్యనగరము చేరుకొని పెద్దబోర్డు తగిలించి కరపత్రములను విరివిగా పంచి పెట్టినాడు. ఇతనిది 'కౌశికనాడి'. పార్వతీదేవి సభలో వశిష్ఠ విశ్వామిత్రుల వాదోపవాదములతో ఆ గ్రంథములో జాతక ఫలములు వ్రాయబడినవి. ఇక అడుగవలయునా? నాలుగైదు నెలల కాలము విరామములేక వడగండ్ల వాన కురిసినట్లు కరెన్సీ నోట్ల వర్షము కౌశికనాడిపైన కురిసినది. ఇతరుల మాట ఎట్లుండినా నాడీ గ్రంథాధికారికి మాత్రము నిస్సంశయముగా, అపూర్వమయిన శుక్ర మహాదశ వచ్చియుండును.

ఈ మహా ప్రవాహములో నా మిత్రుడు సహా దొరకుకొనక తప్పినది కాదు. అతని కంత సరదా లేకుండినా అతని ఆప్తమిత్రులు, హితైషులు వదల లేదు. మహర్షులకు మరల సంభావన సమర్పించుకొని తనజాతకమునకు సప్తమ భావ ఫలమును మాత్రము నా మిత్రుడు వ్రాసుకొన్నాడు. యథా ప్రకారము కులగోత్ర నామాదులు చెప్పబడినవి. నారద నాడి ప్రకారము కుండలిలో బుధుడు కుంభరాశిలో ఆరవ భావములో నుండెను. వశిష్ఠుని కుండలిలో ఆ బుధుడు మీనమునకు బోయి సప్తమ భావమును చేరుకొన్నాడు. ఇది ఈ మహర్షుల గణిత సిద్ధాంతములలోని వ్యత్యాసము వలని ఫలమేమో! ఇద్దరును జ్యోతిశ్శాస్త్రమున కాచార్యులే. కాని భిన్నరాశి కుండలుల నుపయోగించి ఈ ఇరువురును ఒకే వ్యక్తికి జాతక ఫలాదేశము చేయగలుగుట ఎట్లు సంభవమో, మన కర్థము కాని దేవ రహస్యము.

ఇక ఫలమునకు వత్తము. 'కౌశిక నాడి' రాబోవు రెండవ భార్య పేరు 'లక్ష్మి' అని చెప్పినది. నారద మహర్షి చెప్పిన 'సుశీల'ను మరువ వలసినదే. ఈమె దక్షిణ దిక్కునుండి వచ్చునట! అనగా ఆగ్నేయ దిక్కునుండి నైఋతి దిశవరకు అర్థమని నాడీ గ్రంథాధికారి వ్యాఖ్యానము చెప్పినాడట! నా మిత్రునికి 69 సంవత్సరములు ఆయుర్దాయమని వసిష్ఠుడు నిర్ణయించినాడు.

మొత్తముమీద నారదుని కంటె వశిష్ఠుడు కొంతనయమే! 11వ కాండనో 12వ కాండనో చూడనుకలేదు. కాని, పూర్వజన్మ పాప పరిహారమైతే ద్వితీయ వివాహమట! అది అగునో కాదో చెప్పలేదు. ఈ రెండు జాతకములు ఒకే

వ్యక్తికి ఎట్లు చెల్లునో బోధపడుట కష్టము. నారదనాడి ప్రకారము ప్రథమ భార్య శ్వాసవ్యాధితో బాధపడగా 'కౌశికనాడి' ప్రకారము జలోదర వ్యాధితో. అలాగే నారద నాడికి కౌశికనాడికి జీవిత సంఘటనలలో ఎంతో కాల వ్యత్యాస మున్నది.

ఈ రెండు నాడీ గ్రంథములలో భిన్న కుండలులు ఉపయోగింపబడినవి. కావుననే, ఫలములు కొంత వ్యత్యస్తమైన వనవచ్చునేమో! కాని, కులగోత్ర నామాదులు, బంధువుల కథలు మున్నగు వివరములు సరిగా వచ్చుట కేమి హేతువో! ఈ కేవల రాశి కుండలుల నుండియే అవి సాధింపబడినవని నమ్ముట అసాధ్యము. సూక్ష్మ గ్రహస్థితి నుండియే ఇవి సాధింపబడినవని నమ్మిన యెడల, ఆ సామగ్రిని మనకీయక రహస్యమును దాచి మహర్షులు మనలకు బేలపుచ్చినారా? ఎట్లయినా ఇంత సూక్ష్మ ఫలములు చెప్పిన మహర్షులు తప్పు చేసినా రనజాలము. అగుటచే ఆయా ఫలములను నికరముగా, పూర్తిగా అనుభవించిన వ్యక్తులు వేరే ఉండక తీరదు.

నాడీ జాతకాల కీలకం సమన్వయంలోనే వుంది :-

ఈ నాడీ జాతకముల ఫలములు తప్పనుట నా ఆశయము కాదు. నిస్సంశయముగా ఇవి అపూర్వ గ్రంథములు! వానిలోని ఫలములు సత్యముగానే ఉండును. ప్రాచీన కాలములో మన దేశమునందు జ్యోతిశ్శాస్త్రము సాధించిన ఫలము ప్రపంచములో అనన్య సామాన్యమయినది. కాని, వచ్చిన చిక్కేమనగా ఈ సంపుటములలోని జాతకములలో ఫలానా జాతకము తనదే అని నిర్ధరించుకొను బాధ్యత జాతకునిదే! శాస్త్రజ్ఞునిది కాదు! నాడీగ్రంథాధికారులు శాస్త్రజ్ఞులను కొన్నచో, మనదే పొరబాటు. కొన్ని జాతకములను చదివించుకొని వానిలో అప్పటికి తన అనుభవములకు సరిపడినదానిని జాతకుడు వ్రాసుకొనుట కార్యక్రమము. నాడీ గ్రంథములో పృచ్ఛకుని పేరు రాగానే నమ్మకము వచ్చుచున్నది. అనుభవములో కొన్ని ముఖ్యఘట్టములు సరిపోయినపుడు విశ్వాసము భద్రపడును. కాలములో కొంత తేడా వచ్చినా దాని నంతగా గమనించు వారుండరు. గమనించినా, ఏదోవిధముగా వారే తమంత సమన్వయము చేసుకొనుట జరుగును. లేదా నాడీ గ్రంథాధికారి సహాయపడి వ్యాఖ్యానము చేసి సమన్వయపరచును. 14

వయస్సు వచ్చు వేళకు తండ్రి మరణమని నాడిలో వచ్చిన దనుకొందము. తన తండ్రి 10 సంవత్సరముల వయస్సులో గతించినాడని పృచ్ఛకుడు చెప్పినచో, "సరే! 14 లోగానే జరిగినది. మీదే ఈ జాతకము" అని నాడీ గ్రంథాధికారి సమన్వయ పరచును. 'శ్రీరాముని భార్య పేరు కలది తల్లి' అని నాడీగ్రంథములో విన్నప్పుడు సీతమ్మకుమారుడైనా, జానకమ్మ కుమారుడైనా పృచ్ఛకుడు 'వాస్తవమే' అని ఒప్పుకొనును గదా! నికరముగా పేరు రాలేదని ఆక్షేపించినచో నాడీ గ్రంథాధికారి మహర్షుల సంప్రదాయ మిదే అని, మనము మహర్షులు చెప్పిన దానిని సమన్వయము చేసుకోవలెనని ఉపన్యసించి పృచ్ఛకుని నిరుత్తరుని చేయును. ఇట్టి సన్నివేశములలో నికరమైన జాతకము నాడీగ్రంథములో ఉండినా అది లభించుట కష్టము. అనుభవముల దశాకాలము వ్యత్యాసమయినచో జాతకమే మారవచ్చునని అనేకులు ఊహించుకొనలేరు.

చెప్పవచ్చిన దేమనగా, నారదనాడి ప్రకారము దశాఫలమును అనుభవించిన వ్యక్తివేరు; కౌశికనాడి ప్రకారము ఫలముల ననుభవించిన వ్యక్తివేరు. వీరు నా మిత్రుల కంటె భిన్నులుగా ఉండితీరవలె ననుట. ఇంతే కాదు పై ఇద్దరు ఈ శతాబ్దములోని వారే కావలయునను నిర్బంధము కూడలేదు. మహర్షులు మన కాలముననే ఈ జాతకములు వ్రాసి ఉంచినారనుకొనరాదు కదా! గడచిన శతాబ్దములలోనో, రాబోవు శతాబ్దములలోనో ఇట్టి కుండలి గలవారు ఉండరాదా?

కౌశికనాడి సరిపడిన సంగతులు కొన్ని:

కౌశిక నాడిలో నుండి తన జాతకమును వ్రాసుకొన్న నా మిత్రుడు మరియొకడున్నాడు. కొన్ని జాతకములను చదివించి, పేర్లు, అనుభవములు సరిపడిన దానిని వ్రాసుకొనెనట! తాను చదివించిన వానిలో మరియొక జాతకములో సయితము పై వివరములన్నియును సరిపోయినా, ఏక కళత్రమని వచ్చుటచే, అది తనది కాదని నిరాకరించగా, మరికొంత కాలయాపన జరిగిన తరువాత వేరొక జాతకము లభించినదట! నా మిత్రుడిపుడు కాపురము చేయుచుండుట మూడవ భార్యతో. తానిపుడు వ్రాసుకొన్న జాతకములో ఈ ఫలము సహా వచ్చినదని అతడు చెప్పినాడు. కాని, ఒక్క విశేషము 12 సంవత్సరముల వయస్సులో తండ్రి గతించునని జాతకములో వ్రాయబడినది. నా మిత్రుని తండ్రి

కుమారుని 15వ ఏటనే మరణించుట. ఇంకను కొన్ని జాతకములను చదివించి యున్నచో ఈ ఫలము కూడా సరిగా వచ్చు వేరు జాతకము లభించి యుండెడి దేమో! భావి ఫలములు నాడీ గ్రంథములలో చెప్పినవి నికరముగా జరుగక పోవుటకు పృచ్ఛకుల ఆత్రమో, అశ్రద్ధయో కారణముగా నుండునని నా యూహ. అనగా ఎప్పటిదో, ఏ వ్యక్తిదో జాతకము వ్రాసుకొని పూర్తిగా ఫలము రమ్మంగా ఎట్లు వచ్చును?

చివరి మాటలు కొన్ని:

ఏది ఎట్లయినా, ప్రాచీన జ్యోతి శ్శాస్త్ర వేత్తలు మన కిచ్చి పోయిన అమూల్యమైన ఆస్తి ఈ నాడీ గ్రంథములు. ఇవి ఇపుడు యే కొందరు స్వార్థ పరుల చేతులలోనో నిలిచి పోయినవి. జిజ్ఞాసువులకు వలసినంత ఉపయోగ పడక పోవుటేకాక అనవసరమైన ఆశలు కొందరికి కల్పించుట మూలముగా ఇవి పతన హేతువు లగుచున్నవి. వాని ప్రచారము శాస్త్రాభివృద్ధికి సయితము ప్రతి బంధక సామగ్రిగనే పరిణమించుట విచారకరము! అనేక నాడీ గ్రంథములు ఛిలములగుచున్నవి కూడ. నేడు వీనిని సరిగా చదివి చెప్పువారు గుడా కరువగు చున్నారు. విశ్వ విద్యాలయములయినా వీనిని సంపాదించి పరిశోధకుల అందుబాటులోనికి తెచ్చినచో ప్రపంచమునకే హితమగును. ప్రాచీన భారత దేశ విజ్ఞానము జగద్విఖ్యాతి నార్జించును."

ఎస్. ఎమ్. ఎల్. లక్ష్మణన్ చెట్టియార్ :—

"ఫోక్‌లోర్ ఆఫ్ తమిళనాడు" అనే గ్రంథంలో ఎస్. ఎమ్. ఎల్. లక్ష్మణన్ చెట్టియారు నాడీ గ్రంథాల గురించి తమిళనాడులో వాటికి గల విశేష ప్రాధాన్యం గురించి ప్రజలకుండే నమ్మకాన్ని గురించి వివరంగా వ్రాశారు. ఈ పై గ్రంథాన్ని ఎస్. నరసింహులు నాయకర్, "తమిళనాడు జానపద సాహిత్యమూ–సంస్కృతీ" అనే పేరుతో అనువదించారు. ఈ పుస్తకం నేషనల్ బుక్ ట్రస్టు, ఇండియా వారిచే 1982 లో ముద్రింపబడింది.

"సామాన్య ప్రజలకి ఈ నాడీజోస్యము పైన నమ్మకముంది. ఈ నాడీ పరీక్ష అన్నది మనిషిలో దైవచింతనను పెంపొందిస్తుందని నమ్ముతారు. నాడి

అనగా రక్తధమనుల వేగమును పరీక్షించుట. అతి పురాతనమైన తాళపత్రము లలో గల రాతలను బట్టి ఈ నాడిని గణిస్తారు. ఈ తాళపత్రములోని ఒక్కొక్క పుట ఒక్కొక్క ప్రత్యేక వ్యక్తిని గురించి వ్రాయబడిందంటారు. ఒక వ్యక్తికి తన నాడికి సరిపోయే తాళపత్రము దొరికితే అది అతని అదృష్ట మట! ఒక్కొక్కప్పుడు కొందరు వ్యక్తులకు కలసి ఒకే కోవకు చెందిననాడి గల తాళపత్రము ఉంటుంది. ఈ నాడీ పరీక్ష చెంగల్పట్టు జిల్లా అచ్చరప్పాక్కం లోని వళ్ళువర్ తెగ వారిచే చేయబడుతుంది. ఇతర చోట్లలోను కొన్ని జాతులు నాడీ పరీక్ష చేస్తున్నారు.

అచ్చరప్పాక్కం వళ్లువర్ జాతిని గురించి ఒక గాధ ప్రచారములో వున్నది. పురాతన కాలంలో ఆకాశంలో వెళుతున్న ఒక పుష్పక విమానం సరిగ్గా అచ్చరప్పాక్కం దగ్గర ఆగిపోయిందట! ఈ వళ్ళువ జాతి వ్యక్తుల సహాయంతో ఆ విమానం తిరిగీ ఎగర గలిగిందట! దేవుడు సంతోషించి కృతజ్ఞతా సూచకంగా నాడీ పత్రాలను చదివే జ్ఞానాన్ని ఈ వళ్ళువ జాతివారికి ప్రసాదించాడట!

ఈ నాడీ చదివే వ్యక్తులు కొన్ని వారాలపాటు దేవుళ్లకు పూజలు చేసి తమశక్తిని పెంపొందించుకుంటారట! తాళపత్ర గ్రంథములలో రాయబడిన నాడి లెక్కలను ఏకాగ్రత గలిగిన ఆరితేరిన జోస్యులు మాత్రమే చదవగలరం టారు. వాళ్లు నాడి చదువుతున్నప్పుడు త్వరత్వరగా విరామం లేకుండా చదువు తారు. అప్పుడు ఆ అక్షర రూపాలలో ఋషులు కళ్లముందర గోచరిస్తారట! నాడి చదువుతున్నప్పుడు శ్రద్ధగా, ఓర్పుగా, త్రికరణ శుద్ధిగా వినాలని అంటారు. మధ్యలో ప్రశ్నలు అడగటంకాని, జవాబు చెప్పటం కాని జరగదు. కాని నాడి చదివించుకుంటున్న వ్యక్తి తనలోని సందేహాన్ని మనస్సులో అనుకుంటే దానికి సమాధానం తనంతట తానే నాడి చదువుతున్నప్పుడు బయల్పడుతుందట! నాడీ పాఠము అన్నివిధాలా పరిపూర్ణమైనదని అంటారు. అది చక్కటి సలహాలు ఇస్తుందనీ, పృచ్ఛకులను ఒకానొక దేవాలయమునకు యాత్రవెళ్లమనో, ఉత్స వంలో పాల్గొనమనో, పరిహారం చెల్లించుకోవలసిందనో నిర్దేశిస్తుందట! గొప్ప గొప్ప వ్యక్తులు సైతం ఈ లెక్కలని నమ్ముతారు. ఈ నాడీ శాస్త్రంలో విదేశ విధానం మొదలుకొని సాంకేతిక శాస్త్రం దాకా ఇమిడి వుంటాయట!

ఈ నాడీ శాస్త్రమును అగస్త్యర్ నాడి, వసిష్ఠర్ నాడి, భుజందర్ నాడి, జ్యోతి నాడి, కుమారనాడి, అని పలురకాలుగా విభజిస్తారు.

నాడి చదవడంలో మొదట ప్రార్థన వుంటుంది. తర్వాత అడిగిన వ్యక్తిని గురించిన విషయాలు వస్తాయి. చివరగా ఆ వ్యక్తి చేయవలసిన పనులను గురించి వస్తుంది.

ప్రదేశాలు, వ్యక్తులు సంకేత భాషలో పేర్కొనబడుతాయి. ఉదాహరణకు అమెరికాను 'అ' కారనాడు, అనీ, అనడం జరుగుతుంది. వ్యక్తి పేరు 'లక్ష్మణన్' అయినప్పుడు నాడీ పఠనంలో 'రాముని సోదరులలో ముఖ్యుడు' అని చెప్పబడుతుంది.

ఒక వ్యక్తి ఒక నాడీ జ్యోతిష్కుని వదిలేసి ఇంకొక జ్యోతిష్కుని దగ్గర కెళితే ఆ రెండో జ్యోతిష్కుడు మొదటి జ్యోతిష్కుడు ఎక్కడి వరకు చదివాడో కనిపెట్టి తదుపరి భాగాన్ని చదువుతాడట! పౌర్ణమి రోజు లేదా కొన్ని ముఖ్యమైన పండగ రోజులలో నాడి చదివించుకుంటే చక్కటి ఫలితం ఉంటుందంటారు. నాడీ జోస్యులపట్ల నమ్మకమూ మర్యాదా వుండాలట! విశ్వాసం లేని వ్యక్తులకు నాడి చదివితే సరైన లెక్కలు రావంటారు. అసలు వారికి సంబంధించిన నాడీ పత్రమే దొరకదట!".

శ్రీ దువ్వూరి రామిరెడ్డి :

కీ॥ శే॥ వేటూరి ప్రభాకర శాస్త్రిగారి వల్లనే దువ్వూరి రామిరెడ్డికి నాడీ గ్రంథాలతో పరిచయం ఏర్పడింది. ఈ విషయం శ్రీ మరువూరు కోదండ రామిరెడ్డిగారు 'తెలుగు వైతాళికులు' అనే గ్రంథంలో దువ్వూరి వారి గూర్చిన ఉపన్యాసంలో చెప్పారు. కె. వి. రమణారెడ్డి దువ్వూరి వారి జీవిత చరిత్రలో అక్కడక్కడా ఈ విషయం తడివినా మనకు ఆయన డైరీలే ప్రధానాధారం.

18-3-1926 నాటి దినచర్యలో దువ్వూరి రామిరెడ్డి యిలా వ్రాసుకొన్నారు. "ధ్రువనాడి గల శేషయ్యంగారు హైదరాబాదులో నుండినాడు. నా జాతకము చూపించితిని. ముప్పదియేండ్ల వఱకు సరిపోవు జాతకము దొరికినది.

అంతవరకు అంతయు సరిపోయినది. తర్వాత భేదించినది. అందువలన నకలు వ్రాసుకొనలేదు.'' (పుట–52)

విశ్వనాథ సత్యనారాయణ:

కీ.శే॥ విశ్వనాథ సత్యనారాయణ గారికి జాతకంపై ఎక్కువ నమ్మకముంది కాని నాడీ జాతకాలపై నమ్మకమున్నట్లు మనకేవీ దాఖలాలు కనబడడంలేదు. ఆయన డైరీల ఆధారంగా పరిశీలిస్తే ఒకసారి వారు నాడీ గ్రంథాధికారితో సంప్రదించినట్లు తెలుస్తోంది.

1964 డిసెంబరు 12 వ తేదీ విశ్వనాథవారు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచ్చే "కళాప్రపూర్ణ'' బిరుదు స్వీకరించడానికి వాల్తేరు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఆయన రాజమండ్రి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ అయిన శ్రీ సంపత్ గారితో కలిసి రాజమండ్రికి వచ్చారు 14.12.1964 వ తేదీ రాజమండ్రిలో 'నాడి వానితో కలిసికొన్నాను' అని 15వ తేదీ 'నాడీవానికి 20—రూ॥' అని డైరీలో వ్రాసుకొన్నారు. అంతే తప్ప ఇతర విశేషాలేమీ ఆయన వ్రాయలేదు. దీనిని బట్టి ఆయనకు నాడీ గ్రంథాలపై పెద్దగా నమ్మకముందని చెప్పడానికి వీలులేదు. ఏదో ప్రాస్తావిక విషయంగా వ్రాసుకొన్నారు అంతే.

ఎన్. సేతురామన్:

కుంభకోణంలోని అగర్భ శ్రీమంతుడు ఎన్. సేతురామన్ గారు. ఆయన ఎంత సంపన్న గృహస్థుడో అంత ఉదార హృదయుడు. ఆయన చదివింది సైన్సు. అందులో ఇంజనీరింగ్ ఆయన అభిమాన విద్య కాని, భారతదేశచరిత్రలో తత్రాపి తమిళనాడు చరిత్రపై ఆయన చేసినంత మౌలికమైన పరిశోధన డా॥ డి.సి. సర్కార్ వంటి మేధావులుకూడా అంగీకరింపక తప్పలేదు. ఆయన పరిశోధన ప్రధానంగా చోళులపై, పాండ్యులపై చేశాడు. ఆయా రాజుల చరిత్రను గణిత శాస్త్ర మాధారంగా శాసనాలను దృష్టిలో పెట్టుకొని ప్రామాణికంగా రెండు పరిశోధన గ్రంథాలు వెలువరించాడు. అవి–

1. The Cholas (Mathematics Reconstructs the Chronology) (1977)
2. The Imperial Pandyas (Mathematics Reconstructs the Chronology) (1978)

శాసన పరిశోధనలో చరిత్రాది విషయాల్లో ఆయన కింత ప్రవేశము, పాండిత్య మెక్కడిది అని చరిత్రకారులు ఆశ్చర్యపడేటంతగా ఆయన గ్రంథాలు ప్రామాణికత్వం వహిస్తున్నాయి. ఇంతకీ ఆయన చిరునామా, ఉద్యోగ వివరాలివి. ఎన్. సేతురామన్, B.Sc., DMIT, Director, Raman & Raman Pvt. Ltd., Pidarikulam Road, Kumbhakonam - 612 001. ఆధునిక గణిత శాస్త్రంలో ఆయనకు పాండిత్య ముండవచ్చునుగాక కాని చరిత్రకు సంబంధించిన శాసన పరిశోధనలో తత్రాపి జ్యోతిశ్శాస్త్రములో Indian Ephemeris మొదలైన సంప్రదాయ విద్యల లోని నిష్ణాతృత ఆశ్చర్యకర్యమైనది.

నేనిదే విషయం అస్మదీయ మిత్రులు డా॥ శివలంక శ్రీ రామచంద్ర మూర్తి గారిని అడగగా వారిలా అన్నారు. "మాకూ (అంటే వారికీ వారి యితర మిత్రులకూ) ఇదే ఆశ్చర్య కరమైన సందేహంగా వుండింది. ఒకసారి ఆయన (సేతురామన్‌గారు) మైసూరుకు వచ్చినపుడు ఈ విషయం ప్రస్తా వించగా ఆయన నవ్వుతూ యిలా అన్నారు. "నేను రాజరాజనరేంద్రుని ఆస్థానంలో పూర్వజన్మలో ప్రధానగణకునిగా, జ్యోతిశ్శాస్త్రవేత్తగా వుండే వాణ్ణి. కాబట్టి చోళులపై, మరి పాండ్యులపై కూడా అవలీలగా పరిశోధనలు చేయగల్గుతున్నాను. ఈ విషయం నాడీ జాతకాల్లో ఉన్న రహస్యం" అన్నాడట. ఇంకా ఆశ్చర్యకరమైన అంశమేమంటే ఆయన దేవీ ఉపాసకుడు. చోళులపై గ్రంథాన్ని కాళికాదేవికీ, పాండ్యులపై గ్రంథాన్ని మధుర మీనాక్షీ దేవికి అంకితం చేశాడు. ఆయనకు స్వప్నంలో ఫలాని చోట ఫలానా శాసన ముందని ఒకసారి తెలిసిందట! దాని నాయన లెక్కపెట్టక రోజులు గడుపు తుంటే మళ్లీ మళ్లీ అదే స్వప్నం రాసాగిందట! దీని అంతేదో తేల్చుకోవాలని ఆయన ఆరోజు రాత్రి వచ్చిన స్వప్నంలోని గుర్తులు జ్ఞాపకం వుంచుకొని మరునాడు ఆ స్థలానికి వెళ్లి తవ్వగా అంతవరకు అజ్ఞాతంగా వున్న ఓ శాసనం బయటపడిందట! ఈయనకు నాడీ జాతకంపై అపారమైన నమ్మకముంది.

తాను పూర్వజన్మలో రాజరాజ నరేంద్రుని ఆస్థాన జ్యోతిష్కుడనని ఆయన దృఢంగా విశ్వసిస్తాడు. ఈయన కుంభకోణ నివాసి. మాస్టర్ సి.వి.వి. గారు కూడా కుంభకోణ నివాసులే. నాడీ గ్రంథాలకు తమిళనాడులో ఎక్కువ ప్రచారం, ప్రాబల్యం వున్నట్లుంది. కుంభకోణంతో మరీ విశేషాదరం ఉన్నట్లు కనబడుతోంది. తమిళనాడు నాడీ గ్రంథాలకు పుట్టినిల్లుకదా !

''చేసుకొన్నవారికి చేసుకున్నంత మహదేవ'' అన్నట్లు ఎవరికెంత నమ్మకమో అంతే సమకూడి వస్తుంది. నాడీ జాతకవిషయంలో ఇది చక్కగా అన్వర్తిస్తుంది.

''యాదృశీభావనాయత్ర సిద్ధిర్భవతి తాదృశీ''

సంప్రదించిన వ్యాసాలు - గ్రంథాలు.

1. నాడీ జాతకములు — రాళ్లపల్లి గోపాలకృష్ణమాచార్యులు భారతి–జులై –1950 పుటలు

2. తమిళనాడు జానపద సాహిత్యమూ–సంస్కృతీ — ఆంగ్లమూలం– S.M.L. లక్ష్మణన్ చెట్టియార్ తెలుగు అనువాదం– S. నరసింహులు నాయకర్

3. కవికోకిల దువ్వూరి రామిరెడ్డి డైరీ–ఉత్తరాలు — సంకలనకర్త - కె.వి. రమణారెడ్డి (1961)

4. ఉత్తరాలు–డైరీలు — ''విమర్శిని'' (విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక) వరంగల్ 1977

Some Ailments and Certain Case Sheets

—Vissa Appa Rao

[Continued from Previous Number - 7]

25. Beri-beri

The niece of Sri Radhapathy, advocate of Tirupati was suffering from the disease for the last two years. Her legs grew in size. She had back ache, was very weak, unable to do any work and not able to eat and digest. She took medicine and had injections too. She was no better. She was then under the treatment of Sri Sastri. After three days she was very much better. She bagan to walk the distance two furlongs from her house to Sri Sastri's, to and fro. She is now hale and healthy.

26. Paralysis

Sri Ramamrutam clerk in the Devasthanam office, Tirupati had a paralytic attack of the right side. He was disabled and took leave. He took medicine from several doctors - from Dr. Guruswami of Madras also. He was not any the better. He then was brought in a bandy for treatment to Sri Sastri. He was treated for a month and he was all right. He is now attending to his office work and is normal in health.

27. Frequent urination :

Sri Ramamurty brother of Sri Govindaiah Naidu, Traffic Superintendent was urinating 40-45 times every day. It was declared to be due to some obstruction

to free passage in the bladder. Burning sensation and over colouration of the urine were the complaints. This was so, for the last four years. Dr. Ramakrishna examined the urine and stated that there was nothing wrong with the urine. He came under the treatment of Sri Sastri and felt much better in a week, passing urine 2-3 times during the night and 10-12 times during the days. He is still under treatment and is slowly improving.

28. Ascites:

Mrs. P. Ramanujaswamy wife of the Director of the Tirupati Oriental Institute suffered long of ascites. Tapping was resorted to 2 or 3 times. More such treatment was not advised. She came under the treatment of Sri Sastry and was completely cured after a continuous treatment of over a month or two. She has ever since been hale and healthy.

29. Hyperpyrexia:

The daughter-in-law of Sri Kalidas Advocate, Bapatla and the grand daughter of Dewan Bahadur D. Sriramasastry of Vizagapatam (his second son's daughter) was having very high (107°-108°F) temperatures continuously for some days now and then. She was treated by doctors at Vizag. No remedy. She happened to go to Madras when Mr. Sastry was there. He treated her and she was completely cured The trouble was astral.

30, (2) Mahamahopadhyaya Kuppuswami Sastriar had (some astral) trouble after his wife's death. After treatment by Sri Sastri he was cured and a daughter was born to Sri Seshagiri, his son. *

గురుస్మరణము

సీ॥ అన్నమాచార్య కృత్యంభోజ రాశికి
వెలుఁగు వచ్చినగాథ పలుకునపుడు
చాటు పద్యాలలో సాహితీ మర్మాల
గడుసు సమస్య లేర్పడినయపుడు
శాసనలిపి రహస్యమ్ములు మనసుకుం
దోఁచక గగనమ్ము చూచునపుడు
యోగశక్తులచేత రోగమ్ము లెడఁబాపు
సిద్ధపురుషులు తటస్థించినపుడు

తే॥ బుద్ధ ప్రతిమ సన్నిధిని నేప్రొద్దు సీదు
ప్రార్థనల మాట జ్ఞప్తికి వచ్చినపుడు
తలఁపునకు వచ్చు నీపేరె తప్పకుండ
కరుణగణ్య! ప్రభాకర గురువరేణ్య!

తిరుపతి —బయిరెడ్డి సుబ్రహ్మణ్యం

18.11.1984

నా ఎరుకలో

డా॥ వేటూరి సుందరమూర్తి

(మణిమంజరి 7వ సంచిక తరువాయి)

మేము మద్రాసు తిరువళిక్కేణి నల్లతంబివీథిలో ఉన్న రోజులలో లేడీ వెల్లింగ్‌డన్ గరల్స్ హైస్కూల్‌లో తెలుగు పండితురాలుగా పనిచేస్తూ ఉండే కాంచనపల్లి కనకమ్మగారు మా ఇంటి వెనకవైపు కాపురముండేవారు. తరచు ఆవిడ మా ఇంటికి వస్తూపోతూ ఉండేవారు. ఆమె వ్రాసిన పద్యాలు నాయన గారికి చదివి వినిపించి దిద్దించుకు వెడుతూ ఉండేవారు. ఆవిడకు దంటు సుబ్బా వధాని అనే గురువుగారు ఉండేవారు. వారు సన్యసించారు, మంచి పండితులు. మేము చిన్నవాళ్ళుగా ఉన్నప్పుడు వాళ్ళింటికి అప్పుడప్పుడు వెడుతూ ఉండే వాళ్ళం. మా చెల్లెలు లేడీవెల్లింగ్డన్ స్కూల్‌లో చదువుకునేది. రోజూ కనకమ్మ గారితో స్కూలుకు వెళ్ళి వచ్చేది. తర్వాతి కాలంలో కవయిత్రిగా కనకమ్మగారు అనేక పద్యకృతులు వ్రాశారు. వాటన్నిటిలోనూ సుబ్బావధానిగారి ముద్ర ఉండే దని అనుకుంటూ ఉండేవాళ్లు. ఆవిడ త్రిలింగ విద్యాపీఠాన్ని స్థాపించారు. అనేక పండితులను సన్మానించారు! ఆ విద్యాపీఠం ఆవిడ జీవిత కాలం సాగింది. అది ఇప్పుడేమైందో !

మద్రాస్ వెళ్ళిన తొలి రోజులలో నాయనగారు వావిళ్ళవారికి పుస్తక ముద్రణలో సహాయంచేస్తూ ఉండేవారు. నాయనగారు పరిష్కరించి పీఠికలు వ్రాసిన అనేక కావ్యాలను వావిళ్లవారు ముద్రించారు. నాయనగారు సమకూర్చిన చాటుపద్య మణిమంజరి (మొదటి భాగం) అనే సంకలన గ్రంథాన్ని వావిళ్లవారు ముద్రించారు. ఆంధ్రపత్రికాధిపతులైన కాశీనాథుని నాగేశ్వరరావుగారితో సన్ని హితంగా ఉండేవారు. వారు ప్రారంభించిన సాహిత్య మాసపత్రికకు మొదటి నుండి నాయనగారి తోడ్పాటు ఉండేది. ప్రతి పత్రికలోనూ నాయనగారి వ్యాసం ఏదో ఒకటి ఉంటూ ఉండేది. నాగేశ్వరరావుగారు అధిపతిగా ఉన్నన్నాళ్ళు నాయనగారికి భారతి, ఆంధ్రపత్రికలు ఉచితంగా పంపిస్తూ ఉండేవారు. శ్రీ నాగే

శ్వరరావుగారు చివరి రోజులలో మా ఇంటికి రోజూ వస్తూ ఉండేవారు. అప్పటికే వారి ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది. పత్రికా నిర్వహణబాధ్యత చేతులు మారింది. ఆ తరువాత మాకు ఉచితంగా వస్తూ ఉండిన ఆంధ్రపత్రిక, భారతులు రావడం ఆగిపోయాయి. ఒకనాడు మా యింట నాయనగారు నాగేశ్వరరావుగారు సంభాషించుకొంటున్నప్పుడు ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. వారు నవ్వి "ఇలా నన్ను నిలపాలని వారి ఉద్దేశం, నేను చెపితే కాదనడు కాని ఇకమీదట మీరు పత్రిక, భారతి కొనుక్కోండి" అని అన్నారు. అలాగే చేశారు నాయనగారు చివరిదాకా.

ఆ తర్వాత మేము మా చెల్లెలి వివాహానికి బెజవాడ వచ్చాము. మేము బెజవాడలో ఉండగానే నాగేశ్వరరావుగారు పరమపదించారనే వార్త విన్నాము. నాయనగారు ఆంధ్రగ్రంథమాలవారికి నాగేశ్వరరావుగారు ప్రారంభించిన బసవ పురాణం పరిష్కరించి విపులమైన పీఠిక వ్రాసి ఇచ్చారు. పండితారాధ్య చరిత్ర గూడా నాయనగారినే పరిష్కరించమన్నారు గాని, బసవ పురాణ పరిష్కరణానంతరం శైవమత విషయకమైన వాదప్రతివాదాల వల్ల నాయనగారు దానికి ఒప్పుకోలేదు. నాగేశ్వరరావుగారు "మీ పరిష్కరణ మీద అభిప్రాయాల మీద నాకు విశ్వాసమున్నది. ఎవరు ఏమనుకున్నా నేను లక్ష్యపెట్టను దీనిని గూడా మీరే పరిష్కరిస్తే బాగుంటుం"దని అన్నారట. నాయనగారు ఒప్పుకోలేదు. పండితారాధ్య చరిత్ర పరిష్కరణ బాధ్యత వార్ధక్యంలో గిడుగు రామమూర్తిగారి మీద పడ్డది. వారు ఆ బాధ్యత చిలుకూరి నారాయణరావుగారి మీద పెట్టారు. రామమూర్తిగారి మరణానంతరం పండితారాధ్య చరిత్ర డా॥ నారాయణరావుగారి పరిష్కరణలో వెలువడింది.

నాగేశ్వరరావుగారికి బసవ పురాణ విషయంలో నాయనగారు అందించిన తోడ్పాటు పురస్కరించుకొని ఏదో ప్రతిఫలం ముట్టజెప్పాలనే ఉద్దేశం ఉండేది. నాగేశ్వరరావుగారి కుమార్తె వివాహానికి ప్రత్యేకంగా ఆహ్వానించినా నాయనగారు వెళ్ళడం పడలేదు. వారిలో ఆకోర్కె అట్లాగే మిగిలి పోయింది. నాగేశ్వరరావుగారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఆంధ్రగ్రంథమాలవారు ఒక పండితుని సత్కరించేవారు. నాయనగారు తిరుపతిలో ఉండగా ఆ సంవత్సరం సత్కారం క్రింద నాయనగారికి ఏదో కొంత సొమ్ము పంపారు.

ఒకసారి శంభుప్రసాద్‌గారు నాయనగారి వ్యాసాలు కొన్ని సంకలన పరచి "ఆంధ్రగ్రంథమాల" ప్రచురణలుగా ప్రకటించడానికి సూచించారు. నాయనగారు ఏ విషయం మాట్లాడకుండా, ఏ షరతులు విధించకుండా దానికి ఒప్పుకున్నారు. దీని పర్యవసానంగా ఆంధ్రగ్రంథమాల వారు తెలుగు మెఱుగులు ప్రచురించారు. ఆ తర్వాత కొద్దికాలానికే మా నాయనగారు చనిపోవడం తటస్థించింది. మా ఆర్థిక పరిస్థితి గడ్డుగా తయారయింది. శంభుప్రసాద్‌గారిని మా పినతండ్రిగారు తెలుగుమెఱుగులు విక్రయం బాపతు నుండి లెక్కచూసి మాకు ఇయ్యవలసింది ఇప్పించ వలసిందిగా కోరారు. ఆంధ్రగ్రంథమాలవారు మాత్రం 1000 ప్రతులు మాత్రమే ప్రకటించినట్లు వాటి ఖర్చులు అడ్వర్టైజ్‌మెంటు ఛార్జీలు పోను లోగడ ఇచ్చినది తీసివేసి ఏదో తక్కువ మొత్తం మీకు రావలసి ఉంటుందని లెక్క తేల్చి చెప్పారు. ఆ చూపించిన లెక్కలలో వెనుక శంభుప్రసాద్‌గారు ఉత్తరం వ్రాసి నాగేశ్వరరావుగారి స్మారకార్థం నాయనగారికి పంపిన రొఖ్ఖం గూడా కలిపి చూపించారు. దీనివల్ల ఇరువర్గాలకు కొంత మనస్తాపం కలిగింది. కోర్టుకు వెళ్లే పరిస్థితి రావడంతో అల్లరిపాలు కాకుండా ఇరువర్గాలకు లాయర్లు పరిష్కారమార్గం సూచించారు. దీనిప్రకారం మిగిలిన తెలుగుమెఱుగులు దాదాపు ప్రతులు 200 మాకు తిరిగి ఇచ్చేటట్లు ఆంధ్రగ్రంథమాల వారు ఆ ప్రచురణల హక్కు వదలుకొనేటట్లు మాకు రాజీ కుదిర్చారు. ఆంధ్రపత్రిక, భారతి, ఆంధ్రగ్రంథమాల వీశితో నాయనగారికుండిన నాలుగైదు దశాబ్దాల పరిచయం వారుపోయిన తర్వాత అవిధంగా పరిణమించింది.

మా నాయనగారు పోయే సమయానికి "బసవపురాణం" పునర్ముద్రణ జరుగుతోంది. చాలా భాగం పూర్తి అయింది. చివరి భాగం మా నాయనగారి శిష్యులు కోదండరామయ్యగారు చూచారు. టెక్స్టు ముద్రణ పూర్తి కావడంతోనే లోగడ ప్రతిలోని మా నాయనగారి పీఠిక పూర్తిగా తీసివేసి నిడదవోలు వెంకటరావుగారి ద్వారా పీఠిక వ్రాయించి ముద్రింపించారు.

భారతిని గురించిన మరొక ముఖ్య విషయం ఇక్కడ చెప్పవలసిఉంటుంది. భారతి మొదలుపెట్టినప్పటినుండి దాని అభివృద్ధికి నాయనగారు ఎంతగానో పాటుపడ్డారు. ఒక దశలో దాని ఎడిటరుగా సమర్థుడైన గన్నవరపు సుబ్బరామయ్యగారిని నాయనగారే నాగేశ్వరరావుగారితోచెప్పి నియమింపచేశారు. తరువాత కొంత

కాలానికి సుబ్బరామయ్యగారిని భారతి ఎడిటర్‌షిప్‌నుండి తొలగించారు. ఆ సాయంత్రం సుబ్బరామయ్యగారు మా ఇంటికి వచ్చి "ఆనాడు మా యింట మీరు (ప్రభాకరశాస్త్రిగారు) పెట్టిన దీపం ఈనాడు ఆరిపోయిం"దని వగచారు. అప్పట్లో రంగనాథరామాయణం పరిష్కరణ కార్యాన్ని చేపట్టమని ఆంధ్రా యూనివర్శిటీవారు కోరగా ప్రతిఫలాపేక్ష లేకుండా నాయనగారు ఒప్పుకొని దానిలో అప్పుడు ఉద్యోగం కోల్పోయి వుండిన సుబ్బరామయ్యగారిని పండితునిగా నియమింపజేశారు.

నాయనగారు, గంటి సూర్యనారాయణశాస్త్రిగారి చేత "శృంగార గ్రంథమాల"ను స్థాపింప జేసి అనేక గ్రంథాలను సంస్కరించి ముద్రింప చేశారు. బహుశః చాలామందికి ఇది తెలియకపోవచ్చును. ఎందుకంటే ఆ ముద్రణలలో "క్రీడాభిరామం" తప్ప మిగిలిన వాటిలో ఎక్కడా నాయనగారి పేరుండదు. ఈ ముద్రణలవల్ల నాయనగారికి ప్రతిఫలం ఏమీ ముట్టినట్లు నాకు తోచదు. సూర్య నారాయణశాస్త్రిగారు మాత్రం ఈ ముద్రణలవల్ల ఆర్థికంగా లబ్ధిని పొందారు. ఆ పిదప కొంత కాలం వారు నాయనగారిని చూడడం మానేసినారు. కారణాంతరాలవల్ల సంపాదించిన దంతా పోగొట్టుకున్నారు. మా నాయనగారూ వాటిని గురించి మరచిపోయారు. శృంగారగ్రంథమాల పూర్తిగా దెబ్బతినడంతో చివరకు ఊరు విడచి వెళ్ళిపోతూ మిగిలిన క్రీడాభిరామ ప్రతులను, ఇతర శృంగార గ్రంథమాల ప్రచురణలు కొన్నింటిని ఎవరి ద్వారనో పంపుతూ జరిగినదానికి చింతిస్తూ జాలిగా ఉత్తరం వ్రాసి పంపారు.

మద్రాస్‌లో వాసన్ అనే ఆయన అరవంలో "ఆనందవికటన్" అనే పత్రికను స్థాపించి ప్రకటిస్తూ ఉండేవారు. అది విస్తారంగా అమ్ముడుపోతూ ఉండేది. అది ఇప్పటికీ సాగుతోందనుకుంటాను. తెలుగులోగూడా అటువంటి పత్రిక మొదలు పెట్టడానికి వాసన్‌గారు నాయనగారి సహాయాన్ని అర్థించారు. దానికి నాయనగారు అంగీకరించి "ఆనందవాహిని" అనే పేరుతో తెలుగు పత్రికను మొదలుపెట్టించారు. ఆ పత్రిక ఒక సంవత్సరంపాటు బాగా సాగింది. ఆనందవికటన్‌తోపాటు బాగా వృద్ధిలోనికి రావల్సింది. ఈ ముద్రణ కొనసాగుతున్న సమయంలో నాయనగారు కార్యాంతరాలవల్ల కొన్నాళ్లు మద్రాసులో లేక పోవడం తటస్థించింది. పత్రికకు కావలసిన విషయాలన్నీ సమకూర్చి ఊరికి

వెడుతూ పత్రికా ముద్రణ సరిగా జరిగేటట్టు చూడమని ఆ కాలంలో వీరితో OMSS లైబ్రరీలో పని చేస్తున్న పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి గారిని కోరారు. "సివిల్ డిసొబీడియన్స్ మూవ్‌మెంటు" ముమ్మరంగా ఉన్న రోజులవి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏ పత్రికైనా ఏదైనా ప్రచురిస్తే వారిమీద బ్రిటిష్ ప్రభుత్వం చర్య తీసుకునేది. అటువంటి సమయంలో నాయనగారి ఎరుక లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకమైన ఒక వ్యాసం ఆనంద వాహినిలో ప్రచురితమయింది. ఆ వ్యాస ప్రచురణ నాయనిగారి ఎరుకతో జరగక పోయినా ఆనంద వాహిని పరోక్ష సంపాదకత్వ బాధ్యత వారికి చాలా చికాకు కలిగించింది. ఈ ఉదంతాన్ని పురస్కరించుకొని ఆ బాధ్యత నుండి నాయనగారు తప్పుకొన్నారు. ఆ తర్వాత ఆ పత్రిక ఎంతోకాలం సాగలేదు. నాయనగారి కథలు కవితలు ఛలోక్తులు కొన్ని 'గౌతముడు' అనే కలం పేరుతో ఆనందవాహినిలో అచ్చు పడ్డాయి. అదొక చక్కని హాస్యపత్రిక.

(సశేషం)

యోగవిషయము - ఉపన్యాసము

వేటూరి ప్రభాకరశాస్త్రి

[ప్రార్థనానంతరము ప్రభాకరులు ప్రసంగించిన విషయములను పరిపాటిగా యోగమిత్రులు శిష్యులు అయినవారు నోట్ చేసికొని కాపీలు తీసి యోగమిత్రుల మరికొందరికి పంపుతూ వుండేవారు. ఆ విధంగా 15-8-1947 18-9-1947 నాటి శ్రీవారి ప్రసంగాలను వారి శిష్యులు సచ్చిదానందంగారు వ్రాసి పంపిన ఉపన్యాస పాఠములను ఇన్నాళ్లు తమ వద్ద భద్రపరచుకొన్న యోగమిత్రులు శ్రీ కొత్త వెంకటేశ్వరరావుగారు వాటినీ ఇంకా కొన్ని లేఖలను దయతో మాకందించినారు. వారికి మా కృతజ్ఞతలు—సం॥]

స్వాతంత్ర్యోత్సవము నాటి రాత్రి శ్రీ గురుదేవుల దివ్యోపన్యాసము:-

భగవంతుని తెలుసుకొనడానికీ, చింతించడానికీ తినతిండి కట్టబట్ట ఉంటే సాధ్యంకాని లేకుంటే సాధ్యంగాదు. ప్రాణం ఉంటేనే మానవు డేకార్యమైనా చేయగలడు.

చాలా కాలాన్నుండి భారతదేశంలో బ్రాహ్మణులనేవాళ్ళు ఈశ్వర చింతతో ఉండి, లోకాని కాచింతనమునందాసక్తి కల్పించుచుండినారు. ఇప్పుడు వాళ్ళ స్థితే తారుమారవుతూంది. మళ్ళీ యిప్పుడు గంధివల్ల ఈశ్వరచింతనము ప్రజలలో వ్యాపించుతూ ఉన్నది. లోకం కోసం ఆయన జీవితాన్ని ధారపోస్తున్నాడు. తాను తపించి ఆ తపః ఫలితాన్ని ప్రజలకిస్తున్నాడు. అతపః ఫలితమే ఈనాటి యీ సౌభాగ్యము. ఇప్పుడు మనదే రాజ్యం కాబట్టి యిక ముందు మనకేకష్టం ఉండదు పైన ఉండవలసినదేమిటంటే ఈశ్వర చింతనము.

మరీ ఈవేళ నేను మాట్లాడలేని స్థితిలో ఉన్నాను. సాయంకాలం ప్రార్థన సమయంలో ఏమీ మాట్లాడలేకపోయినాను. చాలా క్షోభపడినాను. విచారానికి కొంత కారణము శ్రీ (కొచ్చి) వెంకటేశ్వరరావుగారు. ఈ జెండానిక్కడ

యెగురవేద్దామనకం. (మనమెవరిని అనుదినము ధ్యానించుచున్నామో ఆ నామాక్షరములుగల జెండా ఇది.)

నామీదనున్న అమాయికపు ప్రేమో లేకపోతే వారిలోని ఉత్సాహమో ఏమో వారీజెండాను తయారు చేశారు వారేమిచేస్తారో అబ్జర్వ్ చేస్తుందామను కొన్నాను.

నన్నీ జెండానుద్ధరించమన్నారు. ఆ స్థితికి నేనర్హుణ్ణా అని తోచే దుఃఖం కల్గింది. నోటివెంట మాటకూడారాలా దీనికి నన్నర్హుని చేయుమని ప్రార్థనము చేసుకోగా శరీరంలోని దౌర్భాగ్యం ఎంతో చెలరేగిపోయింది. ఈవాళ భోజం చేయలేక పోయినాను. నిన్న గంధిగార్ని బెద్దలతో కొట్టారని ఇతడు (రమణ)[1] చెప్పాడు. ఈ అభ్యుదయానికంతా కారకుడైన ఆయన్నే ఇట్లా చేస్తే లోకం ఏమయ్యేటట్లు !

M.C.V.V. పేరుతో ఈ జెండా ఎత్తే చిత్రం మొట్టమొదట 1926లో కుంభకోణం నుండి వస్తుండగా నాకొకసారి కనపడింది. విజయధ్వజం Spelling కు సరిపోతూ ఉన్న జ డా మధ్య C.V.V. పేరు ఉన్నది. మదరాసుకు రావడంతోనే సరిగా అటువంటిదే అగు జండాను 15 గురు డిసైపుల్సు M తో 16 గురు అయినట్లుగా ఉండే జండా నొకదానిని తయారు చేయించినాను. తర్వాత అప్పుడు చేసినది పిచ్చి చేష్టేమో అనుకుంటూంటే వెంకటేశ్వరరావుగారూ[2] అదే చేశారే అని! అప్పుడు అది గుప్తంగా జరిగింది. ఇప్పుడు వ్యక్తంగా జరిగింది.

ప్రతిదీ మూడు విధముల సృష్టి అవుతుంది. Master నామాక్షరాలతో ఇక్కడ ఎత్తిన యీ జెండా ఇక్కడే కాకుండా లోకానికంతా వ్యక్తమయ్యే వఱకూ రెండర్థాలను ఇస్తూంటుంది. ఈ స్థితిలో ఉండదు రేపు వ్యక్తమయిన తర్వాత. ఆ జండాను గూర్చి అప్పుడు

"ఎపుడు జూతునో ....
నీవివిశీకరుణా విశేషముచేత ...
వేచియుంటిని దర్శనమునకై వేగరాగదదే"

మూడుసార్లయిన తర్వాత స్థిరముగా అవుతుంది సృష్టి, తనను గూర్చిన జండాను ఎత్తితే విశ్వమున కంతా 24 గంటల్లో తెలుస్తుందన్నారు. Master గారు ధూమకేతువు 24 గంటల్లో భూగోళమంతా తెలుస్తుంది. ఎక్కడ కన పడినాసరే లోకాని కంతకూ తెలుస్తుంది. ఈ జండా నెత్తడం ఇది రెండవ సారి. మూడవసారితో లోకాన కంతకూ తెలుస్తుంది స్వతంత్రమయిన యీ భావము జరుగబోవుటానికి చిహ్నమని నా నమ్మకము. ఈ లైను ఉద్దేశం "మృత్యువును లేకుండా చేయడం. ఆ ఫలితాన్ని మీ పురుషాయుషంలోనే పొందుతా''రన్నారుM. మన జీవితం అన్యాయత్తంగాఉన్నది బయటి వస్తువుల సాయం లేకపోతే మనం ఉండడానికి కాలేదు, రాజ్యాంగలో ఇప్పుడు యిస్తున్న యీ స్వాతంత్ర్యం నేను కొంటూన్నది కాదంటున్నాడు గంధి నేనూ అదే అంటున్నాను.

సుపవిత్రంగా మనం వ్యవహరిస్తే మానమూ పరబ్రహ్మతత్త్వమును తాకగలము. సువ్వింకా ఎక్కువ కాలం బతికేటట్టు కోరుకోమంటే భగవదిచ్ఛ ఎట్లుందో అన్నాడు గంధిగారు. వినిర్మలమయిన నిర్దోషమయిన జీవితం ఉంటే ఎంతకాలమయినా జీవింతుము.మనశరీరం స్ఫటిక స్వచ్ఛమయితేనేగాని మనమూ Pure ను పొందలేము. అప్పటికిగాని తేజస్సు మనలను తాకుటకు వీలుండదు. రహస్యంగా Start అయిన యీ line సర్క్యంఫరెన్సులో నుండి వర్కవుటు అవుతుందేమో అనుకొంటున్నాను. నరసింహంగారి ఈ రవాడు స్వాతంత్ర్యమునుగూర్చి మాట్లాడినసా దీక్షయాలనే మాట్లాడినాను.

ఈ యోగంలో చేరిన వారికి మాస్టరుగారు ఫస్టు ప్రేయరుగా ఒసగినది స్వాతంత్ర్యమును గూర్చే ఈ యోగంలో చేరిన వారిని గూర్చి మొదట వారు చెప్పినది "స్వాతంత్ర్యాన్ని'' గూర్చిన వాక్యం మీకు వినిపిస్తున్నాను. First Six months ఈ ధ్యానమే చేయండి అన్నారు. ఆధ్యాన మది.

''Please make me fit to find out Brahmam and liberate me to realise independency in this iife''

వారిపేరు చెప్పేటప్పటికే start అవుతుంది action. ఇంగ్లీషుతెలియని వారికని దానికి తెలుగుగా తర్జుమాచేసి ఇచ్చేవారు. M.C.C.V. అన్న పేరును స్మరణ చేసేటప్పటికిఅది కుండలినిలోనున్న lifeకు Center Pointకు తాకి

శరీరమంతా వైబరేట్ చేస్తూ action జరుపుతుంది. lifeకు center Point మాస్టరు ఫస్టు ఆ levelను Bore చేసుకుంటూచూస్తూపోతే శూన్యంగా ఉండేగాని వేరేమీలేదు అది ట్రిక్కుసర్కిలు. అక్కడకు వెళ్లిచూస్తే తన్ను తానే చూడడమయింది.

ఆ సెంటరును వైబరేటుచేయడము కు ఆపేరు తలచినగాని అక్కడకు పోవడమునకు వీలులేదు. మనకెంతవఱకూ యివ్వవలెనో అంతవఱకూ ఆయన ఇస్తారు. ఇన్వివేషన్ జరిగిన రోజున ఎంతో ఆక్షన్ జరిగింది. Origin దగ్గఱ నుండి తీసుకుంటే కొన నుండి వెనక్కువస్తే కుండలిని వస్తుంది action ఎక్కడరా అని చూస్తే శరీరంలోని అన్ని భాగాలలోనూ Work చేస్తున్నట్లుంటుంది. కళ్లమూసుకుంటే గాఢాంధకారముగా ఉండేది. వెలుగును చూపుతూ శరీరానికంతకూ రేడియేటుచేస్తూండేది ఆతత్వమే దాని అనుగ్రహం Full fill అయ్యేటప్పటికి అది ఎటర్నల్ కాబట్టి మనలనూ ఎటర్నల్ గా చేస్తుంది.

ఆనాటి మాటల్లో 15 దినములు చాలా డీప్ గా డిసెండయి 15 నాటి నుండి మళ్ళీ 15 దినములు అసెండవుతూ వచ్చి Vగా ఫారమ్ అవుతుందని చెప్పిరి.

పూర్ణచంద్రునికి 16 కళలు. పంచదశిదాకా పూర్ణిమకు 15 కళలు. ఇది డిసెండింగ్ అసెండింగ్ అని చెప్పే రీతిని తగ్గిపోయి మళ్ళీ అసెండయ్యే స్థితి యిది.

God king అని విశ్వమున కంతకూ అధికారమును చెలాయించే వ్యక్తి ఒకరే అవుతారు.

ఈ యోగమునకు 'భృక్తరహిత తారక రాజయోగ' మని పేరు. దాని విశేషములు రేపు. భృక్తమంటే మాయ. మాస్టరుగారు దానికి 'డెల్యూడింగ్ ఒన్' అని చెప్పారు. అది లేకుండా చేసేది తారకరాజ యోగము. భగవంతుని చూచేదెట్లు?

ఈ జన్మలోనే-ఈ ఆయుష్కాలంలోనే, అనే వానికున్న భేదాన్ని గుర్తించండి. తెలుసుకున్న తర్వాత రెంటికీ ఉన్న difference తెలుస్తుంది. ఈ జీవితకాలంలోనే బ్రహ్మమును చూపిస్తాననే ఎస్సువేమై ఉంటుంది. బ్రహ్మమును చూపిస్తానంటే అది అదే అయితే కాని చూపించడానికి వేరెవ్వరికీ అధికారము లేదు.

ఈ కనపడుతున్న వనుకొనేవి నామీది ప్రేమచేతనో ఏమో! భావాలను కోటింగ్ వేసుకొని యీ తెరలన్నీ వేసుకోవడము జరుగుతూంది. శ్రీనివాసాచార్యుల[3] ఫినామినా 47-48లో శ్రీపాద దర్శనము. దానికి మన భావాలన్నీ ఒకటే అన్నారు వేంకటాద్రిగారు[4].

వెనక శ్రీ CVV వారికి Mother తో వివాహము జరిగిన దివ్పాల్లోనే. అపుడు వారు కొండకు వెళ్ళినారట. దేవాలయములోనికి వెళ్ళి ఊరక అక్కడి విగ్రహమును పైకి క్రిందికి చూచారట. వారి వెంట రాజారావుగారనే స్నేహితులు (తర్వాత దివంగతులైనారు) ఉండినారు. శ్రీవారు వారితో నమస్కారము చేయవద్దన్నారట. కాని ఆయన దండం పెట్టబోయేటప్పటికి శ్రీవారాయనచేతులను పట్టుకున్నారట. రాజారావుగారుCVV వారి ఎదురుగా వెళ్ళి వెంకటేశ్వరునకు దండం పెట్టబోగా చేతులు లేవలేదట. ఇట్లా జరిగిందని రాజారావుగారే నాతో చెప్పారు. ఎందుచేత చేయి లేవలేదని చాలా ఆశ్చర్యం వేసింది. కొన్నాళ్ళకు పూర్వం నేనిక్కడనుండి వెళ్ళి పోవాలనుకొన్నాను.

మనలోనుండి పుట్టే సంకల్పము అంతా కూడుకొనే center ను fix చేస్తుంది. Center ఇంకా ఫారం కాలేదు. Nilలో నుండి క్రియేషన్ స్టార్టయింది. అది full గా stand కాబోతూన్నది.

అది ఎటర్నటీని ఎస్టాబ్లిష్ చేసేటప్పటికి దేవాలయములలోని విగ్రహములన్నీ హ్యూమన్ షేప్ తీసుకొని అవీ ఎటర్నటీని పొందుతవి. ఇది ఇట్లా వస్తుందని చెప్పడానికి కారణము మాస్టర్సు లెవల్ అంత హయ్యర్ గా ఉండడమే.

ఆయన ఇంకా ఫారమ్ కాలేదు. అట్లా ఫారమయి కండెన్సు కావడానికి ఇండిపెండెన్సు అనేది ఈ లోకంలో నిత్యంగా ఉండడమే కాని వేరేమీ కాదు. జరామరణములు లేకుండా ఉండడమే ముక్తి. ఇండిపెండెన్సీకి ఏది ఆఖరుదయి ఉందో దాన్ని పొందేవఱకూ ఈ స్వాతంత్ర్య చిహ్నము తీసికొని పోవుచుగాక.

నా నిశ్చయం సరియైనదైతే రేడియేట్ కావడం సరిగా ఉండాలి. ఏదైనా treatment సరిగా work కాలేదంటే అది నా లోపమే. ఆ స్థితిలో చూస్తే ఇంకా సరిగా నన్ను fit చేయకపోవడం మాస్టరుదే అవుతుంది.

18.9.47 సాయంత్రం.

అంతా disorder గా ఉంది. country కి center అయిన ఢిల్లీలోనే disorder గా ఉంటే యింకేముంది. గంధిగారూ అమాటే 'center లోనే కల్లోలమయితే తక్కిన దేశం సంగతి యిక చెప్పడమేముంది. ముఖ్య రాజధానీనగరమే తీవ్రమగు అల్లరులకులోనైతే నికచెప్పడమేముంది. ఈ విధంగా అల్లరులు జరిగితే యీ విద్వేషం యిల్లాగే ఉంటే మనం ఎప్పటికీ కోలుకోలేము'. అని అంటున్నాడాయన. ఇంకా దేశమంతా అంధకారంలో మునిగి ఉంది అనీ అంటున్నాడు.

Political గా యీ విధంగా ఉంది. ఇన్నర్‌గానూ చాలా అలజడి జరుగుతూ ఉంది. దేనికీ ఓర్పుంటూ కొంత వఱకూ ఉంటుంది. ఏ వస్తువయినా ఛేదించుకుంటూపోతే 'ఆటమ్' అయ్యేటంత వఱకు ఛేదించవచ్చు. ఆ తర్వాతనిక ఛేదించపోతే అది ప్రపంచాన్నే బ్రద్దలు చేసేటట్లుగా Retort అవుతుంది. అట్లాగే అహింసకూ ఓర్వగలతనము కొంత హద్దువరకూ ఉంటుంది. తర్వాత తర్వాత అదీ ఓర్వగల్గడం కష్టము. అహింస ఓర్చి ఓర్చి హింసను విజృంభించ గల్గినంత మేరకు విజృంభణము చేయనిస్తుంది. ఇహనిది ఓర్వడమునకు తగినది కాదని తోచగానే హింసనే అణగార్చడమునకు ప్రయత్నంచేసి కృతకృత్యమవు తుంది. అదే గంధిగారు. 'విజయమో వీరస్వర్గమో' అనేది. మనకు శాంతిని చేకూర్చగల్గితే ఆయనే చేకూర్చవలెను. ఆయన ఆ పనిని చేస్తాడనే నమ్ము తున్నాను. అంతే కాకుండా వేరు విధంగా జరిగితే ఆయన తర్వాత నొక క్షణం గూడా ఉండాలని లేదు నాకు.

Master familyకి 'కేయాటిక్ కండిషన్' వస్తేగాని ఈ లైను వర్కు వుటు కాదన్నారు వారు. ఇప్పుడు వారి family స్థితి కేయాటిక్ కండిషన్‌లోనే ఉన్నది. దేశమూ కేయాటిక్ కండిషన్‌లోనే ఉంది. ఇందులో నుండి గానీ శాశ్వత సౌఖ్యం కలుగదు.

Masters family అంటే వారి భార్యా వారే గాదు, ప్రపంచమంతాను. ఇప్పుడా family కే యేదో శాశ్వతానందం కలగాలని ఆశతో చూస్తున్నాము. ఆ Working చిహ్నము యొక్క నాక్సు నుండి తెలియాలి. సీసాకు September 25 తేదీ చాలా ముఖ్యమయినదని కనుపడినది. కాలెండరు తీసిచూస్తే సరిగా ఆ రోజు Masters బర్తుడే. అంటేయొక్వనాక్సు దినం మొదటి వారంలో ఏదో ఎక్స్ట్రార్డినరీ ఎక్స్ప్రియరెన్సు కలగాలన్న మాట. ❋

---

1. యోగమిత్రులు శ్రీపరమాత్ముని రాధాపతిగారి కుమారుడు.
2. తిరుపతిలో శ్రీప్రభాకరులు నివసించిన 'సీతారామవిలాసం' యజమాని కొచ్చి వెంకటేశ్వరరావు, యోగమిత్రులు.
3. యోగమిత్రులు నేడు తిరుపతిలో యోగమిత్రమండలిని మాస్టర్ ప్రెస్సును నిర్వహిస్తూ మాస్టర్ యోగ విషయమై కృషిచేస్తున్నవారు శ్రీ ప్రభాకరుల శిష్యులు.
4. యోగమిత్రులు మాఢభూషి వెంకటాచార్యులుగారు.

ప్రశ్నాపరిభాకరము

—కొత్త రామకోటయ్య

(గత సంచిక తరువాయి)

(రెండవ రోజు)

డాక్టరు ప్రసాదరావుగారు విశాఖ పట్టణము వెళ్ళి K.G హాస్పిటలులో ఉన్న రోగులను చూచివద్దామనిరి. అందువలన 12వ తేదీ ఉదయము విశాఖ పట్ట ణము వెళ్ళి హాస్పిటలులో ఉన్న రోగులను చూచి మధ్యాహ్నమునకు మరల సింహాచలము తిరిగి వచ్చితిమి ఈ హాస్పిటలులో ఉన్న రోగులను చూచే విషయమున్నూ ఆ రోగుల ట్రీట్‌మెంట్‌ను గూర్చిన అనుభవములున్నూ చాలా అసక్తిని కలిగించేవిగా ఉన్నవి. వానిని గురించి ప్రత్యేకముగా తెలిసి కొందము. ఈ హాస్పిటలులో ఉండి రోగులకు చికిత్స చేయుచున్న డాక్టర్లకును జబ్బులు వచ్చుచుండును. వానికి నివారణోపాయము కుదరనపుడు అలాంటి డాక్టర్లు ప్రార్థనకు వచ్చుటయున్నూ జరుగును. ఆ ప్రార్థన వలన వారి బాధలు తొలగి వారు మంచి ఆరోగ్యవంతులగుటయున్నూ జరుగుచునే యున్నది. డాక్టర్లు మాష్టరు C.V.V గారికి నమస్కరించి ప్రార్థన చేయుట వలన వారి వారి జబ్బు లన్నీ తొలగి పోవుట అన్న యోగానుభవములు ఇంకా చాలా ఎక్కువ ఆసక్తిని కలిగించేవిగా వున్నవి. వైజాగ్‌లో ఒక రోజున ఒక మిత్రుడగు డాక్టరు నా వద్దకు వచ్చెను అతడు మాష్టరు C.V.V గారియందు కొంత భక్తి విశ్వాసములు కలవాడే, ఆ డాక్టరుగారిలా అన్నారు. 'నా శరీరములో ఏమీ బాగుండుటలేదు. కాబట్టి మీ వద్దకు వచ్చేను'. నేను దానికి ఈ క్రింది విధముగా సమాధానము చెప్పేను.

"అయ్యా మీరు ఆస్పత్రిలోని రోగులను బాగుగా చూడండి. అప్పుడు తప్పక మీరు బాగుగనే ఉండగలరు"

డాక్టరు:- "నేను రోగులను బాగానే చూస్తున్నాను."

నేను:— "రోగులను ఎంతో ప్రేమతో ఆదరముతో సానుభూతితో చూడండి. అప్పుడు మీకు మాష్టరుగారి యొక్క ఆదరము లభించును. వెంటనే మీ ఆరోగ్యం చక్కబడును" ఆ డాక్టరుగారు నా మాటలను శ్రద్ధతో వినిరి. అలా చేయుటకు అంగీకరించి వెళ్ళిపోయిరి. రెండు రోజుల తరువాత ఆ డాక్టరుగారు నాకు మరల కనుపించిరి. వారే ఎంతో ఉత్సాహముతో ఇట్లనిరి. మీ సలహా ఎంతో అద్భుతముగా పని చేసినది మీరు చెప్పిన పద్ధతి ప్రకారము రోగులను ప్రేమతో ఆదరించి చూచుటను వెంటనే ఆరంభించితిని. ఎంతో ఆశ్చర్యము కలిగించే లాగున నా ఆరోగ్యము ఎంతో చక్కబడినది. ఇప్పుడు ఎంతో హాయిగా నిద్ర పోవు చున్నాను.

నేను:— మా గురువుగారు, ప్రభాకరశాస్త్రిగారు ఇలా శలవిచ్చేవారు. మాష్టరు C.V,V గారి యందు మంచి చక్కని భక్తిని కుదుర్చుకొనుడు. చక్కగా మంచి ఆహారమును పుష్టిగా పుచ్చుకొనుడు ప్రశాంతమగు చిత్తముతో హాయిగా నిద్రపొండు, అని శలవిచ్చేవారు మీరు గురువుగారి సలహాను తప్పక పాటించండి. మంచి నిద్ర లభించు చున్నది కదా! దానికి తోడుగా మంచి పుష్టికరమైన ఆహారమును కూడా తీసికొనండి.

డాక్టరు:— అదియే కుదురుట లేదండి, నా జీర్ణకోశము సరిగా లేదు.

నేను:— ఈ రోజు నుండి అన్నియు సరిగా ఉండగలవు. మీరు నాతో కలిసి ఇక్కడనే భోజనము చేయుడు. మీ చికాకులు అన్నియు తొలగి పోగలవు. అందులకు డాక్టరు అంగీకరించెను. భోజన సమయమున మాకు మంచి అల్లపు పచ్చడిని వడ్డించిరి. ఆ పచ్చడిని చూచి డాక్టరు భయపడి పోయెను. అప్పుడు నేను ఇట్లంటిని - మీరేమియు భయపడ వలదు. అన్నియు మాష్టరునకు వదిలి వేయండి. మీరెలాంటి సందేహము లేకుండ ఆహారము తీసుకొనండి. ఇది మీ ఇల్లు కాదు. శ్రీ మాష్టరుగారి విడిది అని తెలిసికొనండి! డాక్టరు చాల సంతోషించెను. నేను చెప్పినట్లుగా భుజించెను. ఎంతో సుఖముగా నుండెను కొలది రోజుల తరువాత వారు వేరొక డాక్టరు గారిని తోడుకొని వచ్చిరి. ఆ కొత్తగా వచ్చిన డాక్టరు చాల బక్కచిక్కి నీరసముగా నుండెను. ఆ డాక్టరు గారికి కూడా అంతకు పూర్వము డాక్టరుకు చెప్పిన విధముగనే సలహా నిచ్చితిని. ఆయనగారు సరేననిరి. ప్రార్థనకు కూర్చుండే ముందుగా కాఫీని ఆ డాక్టరు

గారికి ఇచ్చితిని. వారికి కాఫీ అన్న చాలా భయము. కాఫీ త్రాగినచో కడుపులో మంట, బాధ కలుగునట.

నేను:- మీరేమియు భయపడ నక్కరలేదు. మీరు భక్తితో మాష్టరుగారికి నమస్కరించి కాఫీ పుచ్చుకొనండి. అప్పుడు కాఫీకాని మరింకేదయినాగాని మీకెలాంటి చెరుపును చేయజాలదు. మీకు తప్పక మంచినే చేకూర్చ కలదు. మీరు మీచుట్టూరా ఉన్న వారి మంచినే కోరుకొనండి.

డాక్టరు:- "వైద్యశాస్త్రం చదివితిని. మందు సీసాలతో ఇంజక్షనులతోనే గడపితిని. ఇక్కడ ఎరిగిన మందులన్నీ వాడితిని. మాకు గురువులు చెప్పిన వైద్య విధానములన్నీ శ్రద్ధతో నాచరించితిని గానీ అవియేవీ నా బాధను తొలగింపలేదు అట్టిచో ఒక చిన్న ప్రేమభావము నా బాధను తొలగించునా? అని సందేహము కలుగుచున్నది. కాని నిన్న యీ డాక్టరుగారు చెప్పినది త్రోసివేయ వీలుగాని యనుభవము. అలా ప్రేమ భావంతో రోగులను తియ్యగా చూచినపుడే డాక్టరుగారి బాధలూ తొలగి పోయినవి. గాన నేనూ ఇక్కడకు వచ్చాను. మీరు చెప్పినట్లు చేస్తాను." అని కాఫీ పుచ్చుకొన్న తరువాత అందరమూ కలిసి నమస్కారము చేసికొన్నాము. ప్రార్థనానంతరము ఆ డాక్టరుగారిలా చెప్పిరి. ఇది యెంతో ఆశ్చర్యము కలిగించే యనుభవము. నాకున్న బాధయంతయు తొలగి పోయినది. ఇచటికి వచ్చేటప్పుడు కడుపంతయు మంటగా నున్నది. అప్పుడు కాఫీ త్రాగినచో మంట ఇంకా ఎక్కువగా విజృభించు చుండును. మీరు తీసికొమ్మన్నారుగాన భయంలేకుండగనే నేని కాఫీ త్రాగితిని. నమస్కారము చేసికొంటిని ఎంతో వింత, అదివరకున్న మంట యంతయు సర్దుకొని పోయినది. ఇప్పుడు చల్లగా హాయిగా వున్నది అనిరి. ఆ తరువాత డాక్టరు లిద్దరు హాయిగా నుండిరి.

Master yoga సాధన చేయుచున్న వారిలో నొకరికి T.B వచ్చినది. వారిని K.G.H లో చేర్పించిరి. వారు చాలా బాధపడుచున్నారని డాక్టరుగారు చెప్పిరి. ఆ రోగిని చూచేందులకై నేనూ డాక్టరు ఇంకొక మిత్రుడూ కలిసి కొని 12వ తేదీ ఉదయం ప్రార్థనానంతరము K.G.H కి వెళ్ళి ఆ బాధ పడుచున్న రోగిని చూచేము. రోగి మన స్మృతిలో లేడు. వెన్నుపూస నుండి చెడు రసిని తీయుచుండిరి. రక్తమును, గ్లూకోజు వగైరాలను శరీరములోనికి యెక్కించు

చుండిరి. మేము ఆస్పత్రి వరండాలోనే బల్లలపై కూర్చుండి నమస్కారము చేసుకొంటిమి అక్కడ ప్రార్థనకింకా ముగ్గురు డాక్టరులు వచ్చి కూర్చుండిరి. ఆస్పత్రిలోని రోగులు ముగ్గురూ వచ్చి బల్లలపై కూర్చుండిరి. అందరము అందరి కొరకుగా మాష్టరు గారికి ఆ యాస్పత్రి బల్లలపై కూర్చుండి నమస్కారము చేసికొంటిమి. ఇది యొక సరిక్రొత్త యోగానుభవము ఆ ప్రార్థనలో పాల్గొన్న డాక్టరులుగాని రోగులు గాని మన మెరిగినవారు గాదు. వారి వ్యాధులు బాధలు మొదలగు విషయము లేవీ మన మెరుగము. అందరూ యెరిగినది శ్రీ మాష్టరు గారి దివ్యమగు ప్రేమ తత్వమే; శ్రీ శాస్త్రిగారి అపార కరుణానురాగములే. ఆ కరుణానురాగముల కొరకై అందరము ప్రార్థన చేసికొంటిమి. ప్రార్థన చాల ప్రశాంతముగా ఉత్సాహంగా జరిననది ప్రార్థనా నంతరము అచ్చటనున్న పంచ దారని అందరకూ దైవ ప్రసాదముగా పంచి పెట్టితిమి. అచటి వారా ప్రసాదము నెంతో భక్తితో స్వీకరించిరి. వారి వారి బాధలు క్రమక్రమముగా తగ్గిపోవుటను వారందరూ గ్రహించిరి. తరువాత మేము తిరిగి సింహాచలమునకు వచ్చి ఆ సాయంకాలము ప్రార్థనలలో కూర్చుంటిమి.

మరల 13వ తేదీ ఉదయం ప్రార్థనలు పూర్తియైన తరువాత K.G.H కి వెళ్ళి ప్రార్థనలో పాల్గొంటిమి. ఆ రోజు ప్రార్థనకు ఇంకా యొకరిద్దరు సాధకులు వచ్చి చేరిరి. అచటి యనుభవ మొకటి గుర్తుంచుకోదగినది. ఆ ఆస్పత్రిలో ఒక డాక్టరే పేషంటుగా నుండిరి. ఆయన డెయాబటీసు పేషంటు. చాల తీవ్ర మైన బాధలో నుండిరి. వెన్నుపైన కురుపు లేచెను. దానికాపరేషను చేసిరి. రోగి చాల నీరసించి యుండిరి. ఇన్సులిను ఇచ్చు చుండిరి. కాని యది పని చేయుట లేదు ఆ వార్డులో పనిచేయు డాక్టరుగారు వచ్చి ప్రార్థనలో కూర్చుండిరి. ప్రార్థనానంతరము మమ్మాలనా డైబటీసు పేషంటు వద్దకు తీసుకొని వెళ్ళిరి. ఆ రోగి చాల నీరసముగ నుండిరి. అందరమూ కూర్చుండి నమస్కారము చేసి కొమ్మంటిమి. ఆ డాక్టరుగారు లేచి కూర్చుండుటకు చాలా ప్రయత్నము చేసిరి. "లేచి కూర్చుండ నక్కర లేదు మీరేమీ బాధ పడకండి, పరుండియే నమస్కారము చేసికొన వచ్చును" అనగా వారిట్లనిరి. "పరుండి నమస్కారమా! కాదు, కూర్చుందును" అని ఆయాస పడుచునే కూర్చుండి నమస్కారము చేసికొనిరి. వారికి గల భక్తి శ్రద్ధలు వారికి సాయపడినవి. ఒకటి రెండు రోజులకే వారికి కొంత వోపిక వచ్చి సులభముగా లేచి కూర్చుండ సాగిరి. ఇన్సులిను పనిచేయ

సాగెను. పంచదార బాధ తగ్గిపోయెను. ఆ డాక్టరుగారికి మన యోగ గ్రంథము నిచ్చితిని. వారెంతో శ్రద్ధతో నా గ్రంథమును చదివిరి.

వారిట్లనిరి. ప్రార్థన చేసికొంటున్నాను-నా బాధ కొంత తగ్గినది. శక్తి వస్తున్నది. ఆ పుస్తకము అంతా చదివితిని. అందు మూల మంత్ర మేదియో తెలుపలేదు. దయచేసి మూల మంత్రము నివ్వండి. దానిని నేనెంతో భక్తితో జపము చేయగలను!

నేను:— మూల మంత్రము శ్రీ మాష్టరుగారి నామమే.

"మాష్టరు C.V.V నమస్కారము" అన్న చాలును.

ఆ యక్షరముల నొకమారు తలచుకొని భక్తితో అన్న చాలును. జరుగ వలసిన యోగక్రియ సాధకులలో జరుగ నారంభించును. ఫలాని వ్యాధికి ఫలాని మంత్రము జపము చేయవలయుననే ఏర్పాటును శ్రీ మాష్టరుగారే యనుగ్రహించిరి. గాని వానిని తరువాత వారే యక్కరలేదనిరట. శ్రీ శాస్త్రిగారు మాకెపుడూ కోర్సులు గాని మంత్రములుగాని యీయలేదు. శ్రీ మాష్టరుగారి నామము నొక్క దానినే ఇచ్చిరి. భక్తితో నామము నుచ్చరించి నమస్కరించినచో అదియే చాలునని వారు శలవిచ్చిరి. మేమంతా అలాగే చేయుచున్నాము. ఆ నామము నుచ్చరించినంతనే మన శరీరములలో నేదో యొక కొత్త శక్తి విప్పారి పని చేయ నారంభించును. ఆ దివ్యశక్తి ప్రసారము వలన మనలోని చెడు అంతయు తొలగి పోవును. ఫలాని జబ్బు అని తెలియ బని లేదు. అన్ని దోషములు తొలగి పోవును. మనస్సు తేరుకొనును. మెదడులోని శక్తి కేంద్రము లన్నియు చురుకుగా పనిచేయ నారంభించును. గాన శరీరములోని అవయవము లన్నియు నూతనోత్సాహముతో పనిచేయును. అన్ని దోషములు తొలగి పోవును. అన్ని వ్యాధులు నివారణయగుట జరుగుచున్నది.

అందరియందు సర్వ వ్యాపకమగు ఈశ్వరశక్తి మనలో పనిచేయును. గాన మన మనస్సులకు సంబంధించిన వ్యాధులూ నయమగును. శరీరమునకు సంబంధించిన వ్యాధులూ సర్దుకొని పోగలవు.

(సశేషం)

జగన్మంగళగీతమ్

- అప్పల నృసింహశర్మ

సత్యం భూర్భువరాది సర్వజగతా మాద్యం మహత్కారణమ్
ప్రత్యక్షం సకల త్రిమూర్తి భిరపి ప్రాప్తంనచ ధ్యానిభిః ।
కృత్యాకృత్య ముముక్షు ధర్మ విపుల ప్రజ్ఞాప్రదం భద్రదమ్
నిత్యం శ్రీ గురునాథ పాదయుగళమ్ ధ్యాయే జగన్మంగళమ్॥

కావేరీ వరతీర దృశ్యవిభవం కాలాపనోదోత్సుకమ్
శ్రీకాకేయ భుజంద గీతవినుతం సత్యోజ్జ్వలమ్ శాశ్వతమ్ ।
సీవీవీ వరమంత్ర బోధన చణమ్ స్వాతంత్ర్య సన్ముక్తిదమ్
నిత్యం శ్రీ గురునాథ పాదయుగళమ్ ధ్యాయే జగన్మమంగళమ్ ॥

సచ్చిన్మోదలసద్విహారమమలమ్ సద్భావగమ్యం సదా
భృత్యార్తి ప్రశమోదయమ్ తను భృతాం సర్వార్థ సందోహనమ్ ।
రక్షాం ప్రార్థయమాన ఏష మృదునాగుచ్ఛేన గీతాత్మనా
నిత్యం శ్రీ గురునాథ పాదయుగళమ్ ధ్యాయే జగన్మంగళమ్ ॥

2—12—1923

మంగళ మౌక్తిక పంచకమ్.

మంగళం గురునాథాయ స్ఫురన్మంగళ రూపయా ।
పరాశక్త్యా సమేతాయ త్రిలోకీ ముద్ధరిష్ణవే ॥
పరస్మై బ్రహ్మణే నిత్యం మంగళం ప్రేమమూర్తయే ।
నివృత్తిమార్గ నైష్ఫల్యం దర్శయిత్రేద్య మంగళం ॥

నిత్యానంద మిహస్థానం సత్యం శక్తి మనశ్వరీమ్।
తన్వతే గురునాథాయ శ్రీమదాద్యాయ మంగళమ్॥
మంగళమ్ పూర్ణకామాయ శ్రీకుంభాబ్జాగ్ర శోభినే।
సీవీపీ గురునాథాయ శ్రీమదాద్యాయ మంగళమ్॥

త్రివారస్తోత్ర భాగ్యం మే కృపయానుగ్రహిష్టవే।
మంగళా శాసనం భూయాత్పంచమౌక్తిక సూక్తికమ్.

16–11–1923

గంధిరామాయణ సంకలనము 15

(1984 – ఫిబ్రవరి సంచిక తరువాయి)

అంత నా నాయక శిరోరత్నంబగు నామహాత్ముడు శతఘ్ని సంవిద్ధుడగుడు.

దుర్దాంత దురంత ధూర్త దురాగ్రహ దుష్ట పిశాచగ్రస్తునిభంగి, దుష్టకిరాతానువిద్ధ నిశిత సాయకోపహత ఋషిసత్తమునిపగిది, అతర్కితాగత కాలకాలాహి సందష్ట దేహునిరీతి. యమపాశ పరిగృహీత జీవుని వడువున, విలయకాలపతితాశనిహతునిమాడ్కి, ప్రచండ శిలీముఖ జర్ఝరితాంగుని రీతి, సహస్రకిరణాభ ప్రభా భాసమాన శతకోటి ధారావిభ్రాజమాన శక్రధనుస్తాడితుని భంగి, నిఖిల జన సంత్రాస హేతుభూత శక్త్యాయుధోపహతునింబలె, విలయకాలజ్వాలాభీలానల దంధహ్యమానునింబలె, మృత్యు కరాళావదనపతితునికైవడి, భీకర శార్దూల వదన గహ్వర ప్రవిష్టునిరీతి, సింహవివృత కరాళ వక్త్రాభ్యంతరపతితునిపగిది, భూతప్రేత పిశాచశాకిన్యాది దుష్టపిశాచగ్రస్తుడుంబలె, కల్యాక్రాంత ధర్మదేవత వడుపున, దుష్ట దుర్మదాంధబాధిత సాధుసత్తమునిరీతి,

భూకంపావసర భూవివరాంతః పతితునిరీతి, అసిధారాఖండితోత్తమాంగుడగు యోధుని తెరంగున ఖండిత కదళీకాండంబుమాడ్కి కులిశక్షతపక్షంబులైన పర్వతంబుపగిది, గగనతల సంపతితోడురాజంబువితమున, సమరాంగణపతితమహాధానుష్కుని రీతి, నిస్తబ్ధ హృదయునిభంగి, నిలజన హనన క్షమవిషవాయువ్యాప్తుని వడుపున, గదా ముసల, ముద్గర, తోమర, భిండివాలాద్యాయుధ వర్ష సంతాడితుని తెఱంగున, ధూర్తజన విసృష్ట శతఘ్ని సంతాడితుండై, దేశోద్ధరణదక్షులగు నాయకులకు చూడామణియగు నాయకరత్నంబు నేలంగూలె. అమ్మహాత్ముడు నేలగూలుటయే తడవుగా, నిఖిలజీవ లోకంబును తిమిరవ్యాప్తంబయ్యె, దశదిశలు శూన్యంబులయ్యె, మహోత్పాతంబు లుదయించె జీవలోకంబు కింకర్తవ్యతా మూఢంబయ్యె.

హాహారవంబులు మిన్నుముట్టె ; నీ వియోగంబుచే మే మంధులమైతిమి, నిరర్థక జీవులమైతిమి, నీ ప్రతి వచనంబులేదె । మా పై ప్రేమనెట్లు వీడితివి । ఎటకేగితివి । ఇటుపై మేమెవ్వరి సలహాల ననుగమింపవలయును । వంచింప బడితిమి, ఏమి ఈ దుర్విపాకము । ఏమి యీ యకృత్యము । ఓ సత్యాగ్రహోద్యమమా ! నిరాశ్రయవైతివి । ఇటు పై సత్యాన్వేషణ తత్పరులేరి ? ప్రపంచమునకు దివ్యభవ్యోపదేష్టయగు తేజోమయుడేడి ? మా మూర్తీభవించిన శాంతి దేవత యేది ? మాణిక్యముం గోల్పోయితిమే ? ఇంక మా జీవితమెట్లు నిలుచును? ఓ ధర్మమా । నిస్సహాయురాలవైతి వీ లోకంబుల చేయవలసి ముఖ్యకార్యంబులు ముగించుకొని ఈ యజ్ఞాన ప్రపంచముతో సంబంధమున్వీడి దివిజ లోకంబునకేగితివా, యని ప్రజలు విలపించుచుండిరి ।

మరియు నాత్రమోత- ప్రయాణపటహధ్వనింబలె దిగంతవ్యాప్తం బగుడు దిగ్గజంబులదరిపడియో మరియు, ఓ మహాత్మా నీకై స్వర్గద్వారంబు తెఱచి యుంచితిమి వేగనేతెమ్మని సహ సాక్షుండు పిలువతత్ప్రియాణ సమయ సంప్రవృత్త దేవదుందుభి ధ్వానంబుంబలె ప్రవర్తిల్లె। అమ్మహాత్ముండు తొల్లి స్వర్గాధిరూఢులగు పూర్వనాయక సందర్శన సంభ్రమంబున దివికేగెనాయన, స్వర్గమందేనియు సర్వసామరస్యంబున్నెలకొల్పి స్వార్థ్వైద్యులగుటచే హవిర్భాగశూన్యులగు నశ్వినీ దేవతలకు సైతము యజ్ఞావిర్భాగంబు కల్పింప నేతెమ్మని యనిమిషులు కోర తత్కార్య నిర్వహణంబునకై దేవలోకమందేని సత్యాగ్రహోద్యమంబు సాగింపనేగెనా । యనుసందియంబువొడమ (లేక) అనన్య సాధ్యంబగు స్వరాజ్యంబు సంపాదించితి మా స్వర్గమందు విందారగింపరమ్మని పిలువ

దేవతాహ్వానంబంగీకరించి స్వర్గాధిష్ఠితులగు తొల్లిటినాయకుల గూడి విందారగింపబోయెనా ! (లేక) భూలోకమం దనితరసాధ్యంబగు మహత్వంబు సంపాదించి ప్రజానీకంబునకు సర్వసౌఖ్యంబుల చేకూర్చి మేలొనరించితివి కాన మాయమృతత్వంబును నిర్జరత్వంబును నీకొసంగెదమురమ్మని పిలువ నాయవి పొందగోరి దివి కేగెనా ! యనుసంశయంబులుతోప స్వర్గంబునలంకరించెను, అంతనాత్మీయులు వినశ్వరంబగు నీ భౌతిక దేహమేటికి ? నిత్య నిర్మలంబైన యశశ్శరీరంబు నీలోక ముందు చిరస్థాయిగావించెదమను భంగి మహాత్ముని భౌతిక మృతకళేబరంబును చితాారోపణంబు సేసి పంచభూతతన్మాత్రల మహా

భూతంబులంజేర్చిరి. తొల్లిక్షీరసాగరమథనోత్థంబైన మేలివస్తువుల నిఖలదేవతలు పరిగ్రహించిన వడువున నిఖిలనాయకమణులచే చితాభస్మలేశంబులు పరిగ్రహింపబడియె ॥ మహాత్ముని యశస్సు సర్వదిగంత వ్యాప్తంబు చేసిన విధమున నిఖిల నదీ నదంబులందును, వార్ధులందును, చితాభస్మంబు చేర్పంబడియె.

-ద్వైత. శివరామశాస్త్రి
బోర్డు హైస్కూల్
జగ్గయ్యపేట.

గాలికబుర్లు

వేటూరి ప్రభాకరశాస్త్రి

(1944—జనవరి, ఫిబ్రవరి, జూన్ మాసములలో ఆంధ్రపత్రిక ఆదివారం పత్రికల్లో ప్రకటింపబడిన పలుకుబళ్లు వగైరా -పం॥)

పాటలు, పదాలు, పొడుపు కథలు, సామెతలు, పలుకుబళ్లు, నానుళ్లు దేశీయములు. నొడికారములు, జాతివార్తలు, చమత్కారములు, పొడుపు పద్యములు, చాటుధారలు, లక్షణోదాహరణములు మొదలయినవాటిని, భాషాసస్యపు పంటలలో ఇదివఱకు సేకరముగాక గలికి కొట్టుకొనిపోతూ ఉండే చెదరుడు, రాలుడు, పరిగ గింజలను, బిచ్చగాడనై ఊళ్లూనాళ్ళూ తిరుగుతూ, ముప్పైయేళ్ల ముందు నుండి ఎక్కడపట్టితే అక్కడల్లా యేరుకు తెచ్చుకుంటూ ఉన్నాను. వాటిలో, ఏవో కొన్ని ప్రకటించినా ననుకొంటున్నాను. భారతిలో పూర్వము నేను బాలభాష[1] అనే పేరుతో అప్పుడప్పుడు ప్రకటిస్తూ వచ్చిన వాటిని, నేను పుస్తకరూపముగా ప్రకటించవలెననుకొంటూ ఉండగానే అఱకొఱగా ఎవరో ఒకరు ఎత్తి పుస్తకీకరించుకొన్నారు. శ్రీ కామేశ్వరరావుగారి 'పాతపాటలుకాదు. ఆదివారి స్వార్జితమే. కడచిన ఏప్రిల్ 28తేదీని నేను రేడియోలో ప్రసంగించిన విషయము-ఆంధ్రపత్రికలో కూడా అప్పుడు ప్రకటితమయినది. అందు తెలుగు సామెతలెవరో పలువురు ప్రకటించినారనీ పలుకుబళ్లు (Phrases) నానుళ్లు లబ్జులూ—పలుకుగుత్తులు, అనేపేళ్లతో పేర్కొనదగినవాటిని ఆంధ్ర ప్రజల నాలుకలమీద నాట్యమాడుతూ ఉండే వాటిని ఎవరూ ప్రకటింపలేదనీ, వాటిని దేశము నలుమూలలవారు సేకరించడం మంచిదనీ భాషాక్షేత్రమును సర్వేచేయ వలసి ఉన్నదని ప్రసంగించితిని. మాదిరి పలుకుబళ్లనుకూడా కొన్నింటిని పేర్కొంటిని. పదిహేనేండ్లకుపూర్వము నేను 'ఆనందవాహిని' [2] అనే పత్రికలో అటువంటివాటిని కొన్నింటిని, ప్రకటించితిని. ఇంచుమించుగా నెలకింద శ్రీనారాయణరావుగారు భాషా యజ్ఞము చేస్తున్నట్టున్న, అందు లక్షసామెతలను సంపాదింప బూనినట్లు వాటిని ఆకారాది క్రమమున కూర్చుచున్నట్లున్న ఆంధ్రపత్రికలో వాసిరి. వారు ఆంధ్రవాఙ్మయ సముద్రమును పుడిసిలించిట కాయస్వాహా అంటున్న కుంభసంభవులు వారి పరిశ్రమకు వందనములు.

వర్గ విభాగం

నేను సేకరింపగోరినవి వారు సేకరిస్తున్న సామెతలేకావు. కడచిన జూలై నెలలో నారాయణరావుగారు నేను సేకరించిన సామెతలు తమ కియ్య వలసినదిగా కోరిరి. సరే నన్నాను. సామెతలు వారు ప్రకటిస్తామంటున్నారు. గనుక అవి అట్లే వారికి పంపిస్తాను. నేను సేకరించిన పలుకుబళ్ళను నాను ళ్ళను, లబ్జులను, పలుకుగుత్తులను నన్ను వారడుగనూ లేదు. నేనిస్తాననసూ లేదు, గాబట్టి వానిని నేను ప్రకటించవలెననే తలుస్తున్నాను. నేను వానిని అకారాదిక్రమముగా నిఘంటువుగా సేకరించడములేదు. అమరమువలె మనుష్య వర్గము, జంతువర్గము, గ్రామవర్గము, జాతివర్గము, శరీరవర్గము, భాంధవవర్గము, నిందావర్గము, వ్యవహారవర్గము, నామవర్గము, కథావర్గము, ఇత్యాది విధముల వర్గీకరించి వాటికి వాటికి సంబంధించిన పలుకుబళ్ళను, ఆయావర్గములలో కూరుస్తున్నాను. ఈ విధముగా సేకరిస్తే విషయము సులువుగా తేలుతుందను కొన్నాను. నేను చేస్తూన్న తీరిది.

బిరుదు వర్గము

పంతులు, పండితుడు, వఝ్ఝలు, శాస్త్రి, అవధాని, భట్టు, భట్టారకుడు, భటరలు, జోస్యుడు, ఘటసాని, చౌదరి, ఒజ్జ, వెజ్జు, ఉపాధ్యాయులు, నాయడు నేడు, నీడు, భోజ, భుక్త, శర్మ, వర్మ, సెట్టి, రెడ్డి, రడ్డి, కాపు, అయ్య, అయ్యవారు, అయ్యవార్లంగారు, రాయడు, రాయలు, రాయనింగారు, రాయల వారు, అరసు, అన్న, అప్ప, గ్రామణి, లింగము, సాహెబు, భక్తుడు, బత్తుడు, శ్రేష్ఠి ఆయ్యరు, గురుకులు, దాసరి, హంవీరుడు, నాయకుడు, వస్తాదు, బంటు, బంట్రౌతు, రౌతు, రావుత్తుడు, రాహుత్తడు, విద్వాంసుడు, శిరోమణి, రాజు, మహారాజు, సామంతుడు, చక్రవర్తి, సార్వభౌముడు, ప్రభువు లెంక, నట్టువ, నట్టువొజ్జ, నట్టువోజ, వాగ్గేయకారుడు, బయకారుడు, కాడు, అడు, రావు, జీ జియ్య, జియ్యరు, సింగు, గారు, లుంగారు, నింగారు, బహద్దరు, దొర, పేరు, వేలండు, జమీందారు, ముఖాసాదారు, జాగీరుదారు, దేశపాండ్యా, అగ్రహారి కుడు, స్వామి, భట్టరు, భారతి, సరస్వతి, షాహుకారు, ఉ, ఉలు మంత్రి, ప్రెగ్గడ, శర్మ, సోమయాజి, చయనులు, దీక్షితులు, పాకయాజి, భొట్లు, ఆరా ధ్యుడు, దేవర, గౌడు, లాలా, బాబు, గౌండ, మొదలియారు, భాగవతారు,

ఓజ్, దత్తు, యాజి, పిళ్ళె, బోయ, తలారి, సాహు, సాహిణి, పాత్రుడు, మహాపాత్రుడు, గజపతి, జగపతి, ఆండి, ఆండారి, సన్యాసి, బైరాగి, దిగంబరి ముని, యతి, యోగి, జోగి, గురువు, ఆసారి, ఆచార్యుడు, దుబాసి, అమ్మ, తాయి, సాని, దొరసాని, దేవేరి, దేవి, అమ్మాయి, ఆయి, గడసాని, అక్క, అత్త, అణ్ణి, అమ్మణ్ణి, ఇ, ఉలు, అమ్మ, చిట్టి, ఇత్యాదులు.

జాతివర్గము

వంటబ్రాహ్మడు, నీళ్ళబ్రాహ్మడు, బాపనకోపం, బాపన బొజ్జ, బ్రాహ్మణ వ్యవసాయం, పంచాంగపు బ్రాహ్మడు, బాపనపోటు, బాపనమ్మ వారు, బాపనఆశ, పప్పుబ్రాహ్మడు, బాపన పాలేరుతనము, జందెపుపోగు, బ్రహ్మచారీ శతమర్కటః, నకారగుడి, నియ్యోగిసీటు, నియ్యోగినీలుగు, వైదీక చాదస్తం, వెర్రి వెలనాట్లు, తెలగాణ్యపు తెలివి, తెలగాణ్యపు తెగులు, దుంప తెలగాణ్యం, చౌటి తెలగాణ్యం, వైదికులు వంటకు నియోగులు నీళ్ళకు, నియ్యోగిశ్రోత్రియం, వైదికి కవిత్వం కలంపోటు, కరణపు బిడ్డ, ఐతే అపస్తంబుడు, ప్రథమశాఖప్రాణఘాతకుడు, షడ్గుణస్తైలగాణ్యకః, కావలేయం నవిశ్వసేత్, మధ్యాహ్నమాలలు, వేపారి భోజనము, వేపారి వేషము, ద్రావిడ ప్రాణాయామము, వైష్ణవుల తెరచాటు. అయ్యంవార్లంగారి నట్టిల్లు, అరవ పితలాటకం, అరవరహవ్యం, అరవగోల, వేగినాటి అప్పు, రాచపాడి, రాచ మర్యాద, వెలమబంతి, వెలమవేషం, కమ్మసంసారం, కమ్మనీడ, కాపబుద్ధి, రెడ్డిరాజ్యం, రెడ్డిమడ్డి, కోమటిసాక్ష్యం, కోమటిసరసం, కోమటిసంగీతం, నంబివైద్యం, తంబళజోస్యం. కోమటిపిఱికి కోమటిత్యాగం, కొత్తకోమటిల్లు, కుమ్మరావం, దొమ్మరిపడుచు, దొమ్మరాట, వెఱ్ఱిగొల్ల, సాతానివైష్ణవం సాతానినీతులు, ముష్టత్యం దాసరేఃపదం, పాలిజాంధ్ర సభామధ్యే సాతానిః పండితాయతే, బోగంమెరుగు, చికిలింతైశ్వర్యము, కంసాలిపొయ్యిలు, కంసాలి మతము పంచాణం (ననమ్)వారు, ఒడ్డెమంగలి, శూద్రసమారాధన, పనిలేని మంగలి కథగా ఉంది, తిరుపతి మంగలి, భట్టు పొగడ్త, చాకలి మడతలు, కంసాలియొల్లి, మాదిగమల్లి, మాలనేత, మాలనూలు, బెస్తల్లో పెద్ద, నల్ల బ్రాహ్మడు, ఎఱ్ఱ కోమటి. బాపన అక్కెమ్మ, కోమటక్కెమ్మ, కంచరగాడిద, వేయిళ్ళపూజారి, ఇష్టోవాశిష్టోవా యావజ్జీవం హోష్యామి ఇత్యాదులు.

అవయవవర్గము

(కాయలు) తలకాయ, బుజ్జకాయ గుండెకాయ, మెడకాయ, మొట్టికాయ, లెంపకాయ మొలకాయ, పొట్టకాయ, చెమటకాయ పురుపుటికాయ. కాయకన్ను, తలపండు పగిలింది, మెడజీవాలు, మెడలులాగుతున్నది, వెన్నుపాము విరిగింది, చెంపపగిలింది, జవసత్తువలుడిగినవి, కాలుసాగింది, వేలుమడిచి లెక్కపెట్టి చెప్పు, వేలువంచలేదు, ముక్కోపము, పుప్పిపల్లు, గొగ్గిపల్లు, చిట్టిమెంట్రుకలు, ఎదురురొమ్ము, కడపునొప్పి, కాళ్ళతీపు, మడమశూల, మీసంమెలివేసినాడు, మీసందువ్వినాడు, కాలుదువ్వి కజ్జాకొచ్చినాడు, కాలిగుల, జబ్బచరిచినాడు, జబ్బనజూరలాడిరి, చెవిలో చీము, దగ్గుతిక, గువ్వగుత్తిక, కుత్తికంటు తలంబ్రాలు, సేసకొప్పు రొమ్మువిరచుకు తిరుగుతాడు, బుజాలు మూడయినవి, మూడో హస్తం ఉంది, ముడ్డికుదురు లేదు, ముక్కుమూలగా తిన్నాడు, బుగ్గపోట్లు పొడిచాడు, చీలమండలు, పిక్కబలిమి, డొక్కశుద్ధి, గొంతునొస, చెవిపోటు, చావచరిచినాడు, చావదిన్నాడు, తెగదిన్నాడు, (తెగ ప్రయోగము) కొప్పు, చంకలో బిడ్డ, చంటిబిడ్డ, నిక్కనీలిగి పండుకొన్నాడు, మూడంకెవేశాడు, కడుపులో నీళ్ళు కదలకుండా వచ్చినాము, గిల్లికజ్జాలు, చెట్టాపట్టాలు పట్టుకువచ్చారు, సెలవివాలు నవ్వు, తలమాద, తలనాదు, మాడ, (డు) పట్టు, నసాళం అంటింది, బుర్రగుజ్జు, బుజాలు కలుపుకొన్నారు, ఆటోచెవినపడకుండా, కడిపెకుబిడ్డలు, చెవికొణికి, మోచెయ్యి, మణికట్టు, మీగాలు, మీచెయ్యి చేయాడలేదు, నోరాడలేదు చేతాగాదు వాతాగాదు, పట్టపగ్గాలులేవు, కాళ్ళకడుపులు పట్టుకున్నాను, నీరుమోసుకుంది, ఒళ్ళు నీరుపట్టింది ఈచకాళ్ళుపడ్డవి, ఊచపొట్ట, బరికితల, పట్టుకొన్నరి చేతులుగావివి కాళ్ళు, కంటికి మంటికి యేకధరగా ఏడ్చాడు, రొంటిగజ్జి, రొంటితీత, ఏకుగుగజ్జి, లోదొడ, మీగడుపు, కంట వత్తివేసుకొన్నాడు, లోగడుపు, పైగడుపు, పరగడుపు, ఆకటిగడుపు, నిండుగడుపు, కడుపుమంట, బోడితలకు బొడ్డుమల్లెలు, బోడిపెద్దమ్మ, బోడిముండ, కంటినలుసు, కాలిముల్లు, ఒంట్లో సరిగాలేదు, బట్టతల, బుట్టతల, బానకడుపు, ముడ్డిమంట, కడుపుతీపు, కడుపుకోత, లేగడుపు, గుండెపోటు, గుండెనరజు, వెన్నపీట, చన్నుకుదురు, కంటిపోటు, పంటిపోటు చెవిపోటు, పీనస, కర్ణకఠోరంగా ఉంది, కాటికి కాళ్ళు సాచుకున్నాడు, ఉక్కిపస, బుగ్గపోట్లు, ఒంటిమన్ను నలిపిపెట్టడు, కడుపునిండా అన్నం కంటినిండా నిద్ర ఎఱుగడు.

తొండపాశము, బుగ్గబూరెలు, నిలువుజీతము, పట్టువంట, కడుపుపండింది, తెల్లనోరు, పీకసన్నం, కడతల, (కణత) పణతల, (పణత) పడతల, పందల, ముందల, ముచ్చిలిగుంట నిడువెంట్రుక నెట్టినాడు, కంటిపుసి కారుతున్నది చెవెగులివి, నోటిచొల్లు, చొల్లునోటివాడు, నోటి త్రేగుడు, చెంగుమాసింది, బైట ఉన్నది, వెలుపట ఉన్నది, చెంబు పట్టుకవెళ్ళింది, రెంటికి వెళ్ళింది, ఒకటికి వెళ్ళింది, బిడ్డకుట్టు, సూకరాలు, మూడుకాళ్ళ ముసలి, పైలాపచ్చీస్, పాలపొంగు వయస్సు, నూనూగు మీసాలు, మగచెంపలు, దూముడి, నూనెనుడి చెంపకొప్పు, జారుముడి, ముచ్చటముడి, కొండిసిగ, బుఱ్ఱమీసాలు, చిల్లిగడ్డము, పాయగడ్డము, తీతువుకాళ్ళు, బారగాళ్ళు, తలమునకలు, చక్కిలిగిలి, మనసులో మనసు, పాముపరుగు, వీపువిఱిగేటట్లు మోశాడు, పొట్టపగిలేటట్టు నవ్వాడు, పదహారుపళ్ళు బైటపడ్డవి, పొట్టకోసినా అక్షరం ముక్కలేదు, నల్లదబ్బ, చనుమర, చనుబాలు, పలుగురుపు, దనుగురుపు, మెడకంతి, అక్కుగొల్లు, రొమ్ములకుంపటి, అంగటిముల్లు, గుండెతాళం, గుండెబల్లెం, తొమ్మగూటం, గొంతుకోత, కొండనాలిక, తొడపాము, చేతికి పుండు పుట్టింది, నీరుచుఱుకు, రాచపుండు, మదపిచ్చి, కంటి అద్దము, కళ్లజోడు, ముక్కద్దం, సులోచనాలజోడు, చెవికొరికాడు, చెవిలో ఊదాడు, రామాకృష్ణా అంటాడు, చీము సీద్రము వదిలింది, ఇత్యాదులు

జంతువర్గము

కోడికూత, కోడినిద్ర, కోడి కెక్కరింపు, కోడి కునుకు, కుక్కమూతి పింద, దాలిగుంట కుక్క, పుంజు కూతపట్టింది, కుక్క బుద్ధి, కుక్కతోక, కుక్క విశ్వాసము, కుక్క జుట్టు, కుక్కపీకులాట, చిఱుత కుక్కలలాగు, చిత్త కుక్కలు, కాట్ల కుక్క, పోట్లగొడ్డు, ఊరపిచ్చుక లేహ్యం, పిచ్చిక గూడు, అయ్యో బంగారు పిచ్చిక, గుఱ్ఱపు సవారి నామీద, ఘోటక బ్రహ్మచర్యము, గుఱ్ఱపు వెంట్రుక, వాజీకరణము సింహ స్వప్నము, సింహ మధ్యము, సింహ కేసరము, సింహముఖము, సింహతలాటము, సింహగర్జనము, సింహాసనము, సింహావలోకనము, (సింహము తెలుగుదేశపు జంతువుకాదు గనుక దాని పేరి పలుకుబళ్లు అన్నీ సంస్కృతమయములే) నక్క జిత్తులు, నక్కెదురు, నక్కను త్రొక్కివచ్చాడు, తోకతెగిన నక్కలా అరిచాడు, నక్కటక్కులు, నక్క విన

యము. నక్క వేటకాడు (కథ ఉంది) కొంగలమల్లాయ కొంద (కథఉంది) కొంగ కాళ్ళు, కొంగ నడక, కొంగమెడ, కొంగ రెక్కలు, పిల్లి పొంచుండడం, పిల్లి గుడ్డిదైతే—ఎలుక ఏదో చూపుతుంది, పిల్లి పిండాలు కోరుతుంది. పిల్లిపెంట (కథఉంది) కాకిచూపు, కాకిగోల, కాకిపగ, లేడి పరుగు, మేకపోతు గాంభీర్యము, గడ్డంవపన ముచ్యతే. (కథఉంది) మేకవన్నె పులి, మేకఅపు, మేకలమంద, కంచిమేక, గొఱ్ఱెల మంద, గొఱ్ఱె తలకాయ, కొండ గొఱ్ఱె, చింబోతు చీదర, కోతిగంతులు, కుప్పిగంతులు, కోతిచేష్టలు, కోతికొమ్మచ్చులు, కోతిముడ్డి మామిడి, కోతి కడుపు, గాడిద కూసినా వదలడు, గాడిద కాళ్ళు, గాడిదకొడుకు, గాడిదగుడ్డు, (కథఉంది) మన్నుదిన్న పాము, ఎద్దుకేంతెలుసురా అటుకుల రుచి, గాడిదకేం తెలుసురా గంధవొడివాసన. పందికేం తెలుసురా పన్నీటివాసన, అవసరమైతే గాడిదకాళ్ళయినా పట్టుకోవలెను, కాకిపిల్ల కాకికి ముద్దు. కాకి ముక్కుకి దొండపండు, కప్పగంతులు, కప్పల తక్కెడ, కప్పల బెకబెక, కంపనుబడ్డ కాకిలాగా, గాడిదవాలకం, గాడిదతన్నులు, గార్ధభస్వరము, గాడిదపిల్ల కోమలికము, గాడిద నడక, గాడిద బరువు, దేగాట, ఒంటె బరువు, ఒంటె నడక, పిట్ట కడుపు, పిట్ట కథలు, పిట్ట గూడు, పిచ్చికగూడువలె ఉంది తల, పిట్టపోరు, ఉడతాభక్తి, కప్పయెలుగు, కప్పపోటు, బావురుకప్ప, గాలి పలుకు, కోకిల స్వరము, కాకి కోకిలచందము, కొంగముక్కు, చిలుకముక్కు, గరుడముక్కు, కోతుల కిచకిచ, జోరీగ, ఎండలో నల్లులుమాడినట్లు మాడినాము, పంది పెంట, పంది బురద, పంది నడక పందికిమల్లే బలిసిఉన్నాడు, పంది కొవ్వు, కోతికి కొబ్బరికాయ, కోతిచేష్టలు, పీతబొక్క మిడతలదండు, సొర ముల్లు, చేప కన్ను, సొరకన్ను, డేగతన్ను, జలగపట్టు, ఏ పుట్టలో ఏ పామున్నదో, పులిమీద పుట్ర, అదిగోపులి అంటే అదుగోతోక అంటాడు, గండు చీమ పట్టు, చలిచీమల్లే జారినాడు, చిలుకపలుకులు పలుకుతాడు, చిలుకలకొలికి, చిలుకముక్కు, చిలుకచెంబు, అంబారీ పుంజు, దోమతెర, సిహంమెడగంట, ఏనుగు బాట ఏనుగు కన్ను గజచర్మం, గజకచ్ఛపాలపోరు, గజస్నానం, గజనిమీలితం, గజ నిమ్మపండు, గజయాత, గజగమనం, గజాంతైశ్వర్యం, అజగజాంతరము, గజశ్రద్ధ, గజకబళము, ఏనుగుతుండమంతధార, తీతువు పిట్ట రాయభారము (కథఉంది), తుమ్మెదమోత, బొగ్గుల్లో రామచిలక కోతి కొండెక్కింది పిట్ట కూతపట్టింది మిడతంభట్లు జోస్యం (కథఉంది) ఇత్యాదులు.

నిందావర్గం

కజ్జాకోరు, బడాయికోరు, పుండాకోరు, తంటాకోరు, లుచ్ఛాకోరు. జంభాల రాయడు, గళగ్రాహిగాడు, గండరగండడు, గందరగోళగాడు, గందరగూళడు, గయ్యాళిగంప (గయ్యాళికంప), కర్మచండాలుడు, అంకచండాలుడు, అగ్గి రాముడు, బుగ్గిరాముడు, సాపాటురాముడు, గుండారాయడు, తిండిపోతు, బుడ్డ కేతిగాడు, జుట్టుపోలిగాడు. శుంఠకాయ, ఖటాచోరు, దేబెన్న, యంత్రబ్రహ్మ, బ్రహ్మకాయ, బడుద్ధాయ, (దబిద్దాయకు వికృతి), రణపెంకె, గుండుగొయ్య, గజదొంగ, జగాదొంగ, దుంపతెగ, తాడుతెగ, పాడెగట్ట ధూత్తేరే, చవటకాళ్ళ వెధవ, సన్నాసిరాముడు, దండగరాముడు, చొల్లునోటివెధవ, దద్దన్న, పెద్దన్న, పెద్దమ్మ, నక్షత్రకుడు, అగస్త్యభ్రాత, రాకాసిగాడు, గోచిపాతరాయడు, యంబేద, కుండగోళకుడు, తొత్తుకొడుకు, లంజకొడుకు, ముండకొడుకు, ముండ మోపి, ముండలముఠాకోరు, లోడారిబుట్టగాడు, బోకి, పోరంబోకు, వెఱ్ఱివెంగ ళప్ప, దగుల్బాజీ, పిచ్చి పుల్లయ్య, మొగుడువిడిచినముండ, (మబ్బువిడిచిన యెండ, వంచివిడిచినమండ), చవట వెధవ, కుంక, ఎద్దుమొద్దు, వత్తుధ పొట్టలోసున్న, గుండేలుగాడు, చావల్ కరాబి గుభేలుదస్త్రుంగాడు, పిచ్చకుంచం, పొట్ట పొడిచినా అక్షరం లేదు, పుల్లింగాలు పెదతాను, గూడుపుఠాణీ, క్షామ దేవత, దరిద్ర దామోదరుడు, దేశద్రిమ్మరి, త్రాగుబోతు వెధవ, కయ్యాలకామి, దద్దిరాముఁడు, దద్దమ్మ, పెద్దమ్మ, శుద్ధబుద్ధావతారం, పేలుడుగాయి, డాబుల రాయడు, దగాకోరు, నిరక్షరకుక్షి, పరమచండాలుఁడు, ఏడోగ్రహం, శని గహం, శుక్రాచార్యుడు, ఏకాక్షి, దుండగీడు, పరమ మొండి, చెండిమొండి, అబద్ధీకుడు, రుద్రాక్షపిల్లి, గ్రంథసాంగుఁడు, వెన్నెల విసనకఱ్ఱ, కొంగజపంగాడు, కుసుకు నక్క, సత్యకాలం, భూకరగాడు, ముక్కోపి, కాకికండ్లు, పాముచెవులు, గాడిద గుడ్డు, గాడిదెలాగు, కంకరపీచు, తారుపుల గంగాధరుడు, నివురుగప్పిననిప్పు, పచ్చిదొంగ, మేకపోతు గాంభీర్యం, పల్లెటూరిగబ్బిలం, కూపస్థమండూకం, బండముండ, అంకులాడి. ఉక్కుపిండము, ఎబ్రేసి, తేభ్యం, దున్నపోతుమహా రాజులుంగారు, మొండిఘటం, మొండిశిఖండి, చిసింద్రీగాడు, కండక్రొవ్వు, కండ కావరం, దుక్కదుంగ, త్వంశుంఠ అంటే త్వంశుంఠ, నీయిల్లునేలగట్ట, నీబొడ్డు పొక్క, తస్సగొయ్య, తస్సచెక్క, తస్సదియ్య, నీకడుపుడక, పెండ్లిగొడక,

నీతాడూరేగ, నీకడుపు కందవిత్తుగాను, గుండెలుతీసినబంటు, కొఱకంచు, చిట్ల
కొఱవి, పొయ్యేకాలము, ఏడుకాలము, దానిసిగ్గొయ్య, దానిముండమొయ్య,
కొంటెకోణంగి, ఇంటికిజెష్టాదేవి పొరుగింటికి శ్రీ మహాలక్ష్మి, పిడివాదము, దబ్బ
రాయిగిన్నె, సర్వం జగన్నాథం, చదువూ సంధ్యాలేదు, నీతినియమాలు లేవు,
కాట్లకుక్క, ఖండాయాను బ్రూహి, మాటలకు బ్రహ్మకాయ, తెలివి తెల్లవారింది,
తెలివి ఒకరిసొమ్మా, ఓ బెస్త గురవమ్మా, అచ్చోసిన యాంబోతు, దండించే
దాతలేదు, మర్దించేమామలేదు, చిచ్చుఱపిడుగు, చిట్టిపికుత, మొద్దురాచిప్ప,
సన్నికలురాయి, కొరవిదాలి, పిసినిగొట్టు, జగజెట్టి, అసంబద్ధప్రలాపి, అధిక
ప్రసంగి, చదువుదిగనాసిల్లిపోయింది, కొసవెఱ్ఱి, దిష్టిపిడతలా తలకాయనీవూను,
చింతచెట్టుకుగట్టినచిల్లిడబ్బా, అద్దాలపాప, శకునాలపక్షి, అబ్బే. ఛాఛా, ఛీఛీ,
కండచీమ, చలిచీమ, పున్నతేలు, నంగనాచి, పరమానందయ్యశిష్యులు, పాన
కంలో పుడక, కప్పలతక్కెడ, పత్తిత్తు, పిండివంటలు పిడకవంటలు, నీతల
కాయ,బుద్ధిగడ్డి తిన్నది, చదువుచట్టుబండలైంది, తరగనిదుంప, దాష్టీకప్పం
తులు, దేవాంతకుడు, ముళ్ళముప్పి. గచ్చపొద. కొఱకరానికొయ్య, మొప్పె
కాయ, ఆతతాయి, ఆతతాయ అగ్రపాకం, ముంగిసానమ్మ, బొగ్గుల్లో రామ
చిలుక, చెవులుతెగిన వెధవ, చేతాగాదు వాతాగాదు, తిరుగుబోతు, పీత్వాగాడు,
మెడసన్నంమింటడు, కైంకర్యపరుడు, శుష్కప్రియాలు, శూన్యహస్తాలు, రాలు
గాయ, నీనోట్లోకరక్కాయ, దడిగాడువానసిరా, తికోడేవానసిరా, షాకోత్వమిస్త్రే
గాడు, అడ్డగంధంబుడ్డతీర్థం, మొండిగురోర్బండ శిష్యః, గంపశ్రాద్ధం, నీశ్రాద్ధం
నీబొడ్డుపొక్క, పెండ్లిపెటాకులూను, తిక్కశంకరయ్య, కథలకామమ్మ, ఏడుపు
మూతి పెద్దమ్మ, ఏడ్పిమొహంకడుక్కున్నట్టుంది, బెల్లంకొట్టినరాయి, ఏశ్బావులే,
ఇంగువకట్టినగుడ్డ, నవ్వులచేటు ఊరుకో, సొరకోతలు, నాలుకబెల్లము, ఎద
కత్తెర, నేతికుండపై యెలుక, గోడమీదపిల్లి, కప్పయెలుగుపాము, కుడితి
తొట్టెలోబల్లి, తేనెపూసినకత్తి, గోముఖవ్యాఘ్రము, గంతకుతతగినబొంత, పైకి
బొడబొడ లోపలికి లొడలొడ, ఎత్తువారిచేతి బిడ్డడు, తల్లిచాటు బిడ్డ, వినపన
గొయ్య, లంకణాలబోటు, కాలుగొర్రు, చెప్పులోనిరాయి. అతీగతీలేదు, సవతి
తల్లి ప్రేమ, అర్ధచంద్రప్రయోగం, తంటసంగాడు, ఎదురుత్తరంగాడు, స్తంభం
చాటుగాడు, ఊరిబసివి, సంతతగరు, కట్టివిడిచినదూడ. జిగురుగండె, తెరువు
పెసరు, పైపటారం లోలొటారం, ఆర్చేవారూ తీర్చేవారూ లేరు, సిగ్గూలేదు

ఎగ్గూలేదు, ఛీ అంటే సిగ్గులేదు, ఇంట్లో వెంకంబట్లు బయట కుంకంబట్లు దంచినమ్మకు బొక్కినదేకూలి, ఎడమూటలు, పెడమూటలు, అర్థాన్నంశత్రు మధ్యము, ఎగిరిపాటు ఎక్కువ జరుగుపాటు తక్కువ, ఓ అంటే నా రాదు. నోరా తాటిపట్టా, శ్రీరంగనీతులు, కడుపా కళ్లేపల్లి చెరువా, న్యాయానికి కాలం గాదు, కాలేకడుపుకు మండేగంజి. పుట్టి కొన్ని పుట్టక కొన్ని, పొట్టపొడిచినా అక్షరంలేదు, పుణ్యానికిపోతే పాపం ఎదురువచ్చింది, శ్రుతిమించి రాగాన పడింది, ముందుందిముసళ్ళ పండగ, పుట్టని బిడ్డకు పూల వరహాలు, మొఖం చూస్తేనే తెలుస్తుంది, షిగాళ్ళవాపు, ఛీ అంటే సిగ్గులేదు, నువ్వు లూ నూనా, ఒకటే తెలుకులవాడే తేడా, తాడెక్కేవాణ్ణి ఎందాకా ఎగసనదోస్తారు, ఏరదాటి తెప్పతగుల వేస్తాడు, ఉన్నమాటంటే ఉండూరు అచ్చిరాదు, గారాంగజ్జలకేడిస్తే పీపుదెబ్బలకేడుస్తుంది, ఆడవాళ్ళమాట నీళ్ళమూట, ఎక్కడలోకం ఎక్కడికథ, ఏడుపులూ పెడబొబ్బలూ, కన్నులేకపోతే కలియుగంలేదు, కొత్తనీరువచ్చి పాత నీళ్ళను కొట్టుకపోయింది, బంటిలో బలపక్షం, పాడుఊళ్లు పట్నాలైనవి, ఏతి అంటే ప్రైతి అంటాడు, అతి రహస్యం బట్టబయలు, అదుపూ ఆజ్ఞా లేదు, లోకమో పాడో, లోకులుపలగాకులు, పలగాకి, ఉట్టికి కట్టుకు ఊరేగుపాతాడు, దిక్కూలేదు దిశాలేదు, ఆడవారిమాటలు అద్దంలో తేటలు, స్వర్గమా మోక్షమా! దయాధర్మంలేదు, ఎవరికి ఎవరు? ఏలేందుకు ఊళ్ళు లేవు గాని ఎత్తుకు తినేందుకు లేకపోయినయ్యా! వాడేమి వాడి బిసాతేమి? చెట్లమీదా గట్లమీదా చేటప్పలు తెచ్చుకుని, పట్టపగ్గాల్లేవు. నీచావు నిచ్చావుగానూ, వంకాయ నాడులేనిది బెంకాయ నాడు వస్తుందా, కంటికి పెట్టేది తుంటికి పెట్టితే. కర్రలేనివాణ్ని గొఱ్ఱె కరిచింది, పుంటికి పుల్ల మొగుడు, పులిపక్క జోరీగ, సింహంమెడగంట, నీ పుట్టెడు బూజు పట్టుకొని నాపందుం పారబోస్తావా, రాయిగుద్దేదేం చెయ్యికట్టేదేం, అటుపోతే గోడపెట్లు యిటుపోతే చెంపపెట్లు, పొంగిందంతా పొయిపాలు, ఉప్పెని మాటలు చెప్పి- శెట్టివున్నచోటు పట్నం, తుడుందగ్గిరనుంచి దేవతార్చనదాకా- ఆడలేక పోతే మద్దెలవోడు— మేకవన్నెపులి, దేశవాళీగోంగూర, చచ్చిన చావయింది, మాటలుమదూళ్ళు దాట్టని కాళ్లు గడపదాటలేవు, ఒకదే కొడుకని గడ్డపారతో ముక్కు కుట్టిందిట, రణాకతాయ, రచ్చబండ, రాతినార, రామబాణం, మాయ దారివాడు, చిల్లిపేరే తూటు, పెట్టేవా పోసేవా, పంచాడించదు, అని అనిపించుకోవడం అత్తగారా నీస్వభావం, కలిగీ కర్మం లేకా దరిద్రం,... పక్కలో బల్లెం,

భయభక్తులు లేవు, తంత్రగొట్టు, వేలు వంచలేవు, పిలువపేరు అరవ కాకి లేకుండా, రణగుణ ధ్వని, రాళ్లవాన, ఏకుమేకయి కూర్చున్నాడు. పందిలి యిల్లవుతుందా, ఇస్తావా చస్తావా, మింగి మీదులుచూస్తున్నాడు, సూది వెనక దారం, పక్కలోపుండు, పక్కలోపోటు, నందివలె నడిచి పందివలె పాకాడి గుర్రం అంత పరుగిచ్చి యేనుగంత సత్తువిచ్చి, తడిమన్ను పొడిమన్నుగా తిరిగినాడు, చెట్టయివంగంది మ్రానై వంగుతుందా, ఎదుటున్నవాడు పెండ్లి కొడుకు, ఇంటా వంటా లేనిబుద్ధులు, ఒంటికట్టు రామలింగాయ, ఎంగిలిమంగలం. చించి సీసంపోస్తాడు, చేతులు పొడుగని మూతులు పొడుస్తావా? కాస్తాకూస్తానా, తుప్పతలముండ, జెట్టానజెట్లు, దండగశ్రాద్ధం, దండగట్ట, నిలువెల్లా బొంకుల పుట్ట, రొమ్ముల కుంపటి, నెత్తిగాలము, నోటితాళము, పాండిత్యం లేకపోయినా పలగాకితనం ఉంది, మళ్ళగుమ్మిడికాయ, గలగుండు, హృదయ శల్యము, మెడ చుట్టిన పాము ఇత్యాదులు. (ఆంధ్రపత్రిక – జూన్ 4, 1944)

ప్రశస్తివర్గం : ఊళ్ళమీద

బందరుబడాయి, గుంటూరులడాయి, నెల్లూరి నెఱజాణలు, పట్నం మోసం. కొండపల్లి బొమ్మలు, తిరుపతి క్షౌరము, బందరు వంకాయలు, రేపల్లె గొడుగులు, కొండవీటి చేంతాళ్లు, గుంటూరు నీళ్లు, గుంటూరు గోంగూర, పల్నాటి జొన్నలు, తంజావూరి సత్రం, పెద్దాపురం బెల్లం, బందరు కలంకారీ, రేగతోట కూర కాడలు. పెద్దాపురపు బచ్చలి, కోనసీమ కొబ్బరి, ఆత్రేయపురం వంగ పరుగు, కడప రాళ్లు, వడ్లపూడి నారింజలు, కోడూరు నారింజలు, చిత్తూరుకంద, తిరుపతి సానలు, తిరుపతి బొమ్మలు, నెల్లూరి బియ్యం, ఒంగోలు గిత్తలు, (పశువులు) బాపట్ల వంకాయలు, పొందూరు ఖద్దరు, జయపురం జ్వరము. అంబాజీపేట ఆముదము, చీమకుర్తి చేమ, కలువాయి వేదాంతము, కంచి మేకలు, మన్యపు జ్వరము,–'పాలగడ్డోదకం పీత్వా మర్నాడే మరణం ధ్రువం'–తాటిపాక జినదేవుడు, రెంటచింతల రాళ్లు, విజయనగరం వీణ, బరంపురం పట్టు, బరంపురం కంచు, కోనసీమ సాహిత్యం, మంథెన ఘనపాఠం, కృష్ణాతీర స్వాధ్యాయం. కాకవాక శ్రౌతం, పొన్నపల్లి శ్రౌతం, కూచిపూడి భాగవతం, ఏలూరి సానిమేళము, పల్నాటి పవాలు, ముల్లంద్రం శ్రౌతం, పెద్దాపురం ఫకీరు

నుయ్యి, వెల్లూరి వేమాలబావి, వినుకొండ నిమ్మలబావి, గుంటూరు శివుడిబావి, కంభం చెరువు, కొంపల్లి చెరువు, మంగళగిరి గాలిగోపురం, కొలనుపాక గంటలు, బందరు లడ్డూలు, కావేటి కాల్వలు, కొల్లేటి సరసులు, బెజవాడయెండలు, శ్రీశైల శివరాత్రి, శ్రీరంగం ముక్కోటి, కోటిపల్లి తీర్థం, కోటిపల్లి సంతలు, బందరు తోటాలు, కడప కూజాలు, కలాంణదుర్గం కంబళ్లు, కోలారు కంబళ్లు, ఏలూరు తివాసీలు, చిత్తూరు చింతపండు, హిందూపురం బెల్లం, దుమ్మగూడెం పెసలు, కడప ఖూని, వెంకటగిరి వేశ్యలు, తంజావూరి నాయకసానులు, గుసుపూడి జంగాలు, నగరి మేళము, ఏలూరి మేళము, తిరుపతి గొడుగులు, చంద్రగిరి చెఱకు, గండవరం వైష్ణవం, దూపాడు గిత్తలు, మర్కాపురము పలకలు, ధర్మవరం చీరలు, అద్దేపల్లి ఆముదం, కారంచేడు బక్కదున్న, పెనుగొండ ద్రాక్ష, పెనుగొండ దానిమ్మ, పెనుగొండ ఉరుసు, పెనుగొండ బావయ్య చెఱువు, చీరాల చీరలు, గాజులమండెము గాజులు, దూళిపూడి సిక్లు, వజ్రకరూరు వజ్రాలు, లేపాక్షి బసవన్న, మాచెర్ల రథము, దిగువపాలెపు రచ్చబండ, బందరు చెప్పులు, లంక పొగాకు, కావలికనుగోళమ్మ, పెంటపాటి బైరాగులు, కందుకూరి దుప్పట్లు, కామవరపుజీడి, రాయలచెఱువుతూము, బిక్కవోలి తూము, సైదాపురం రాచ్చిప్పలు, బళ్ళారికంబళ్ళు, పుంగనూరిపశువులు, మైలవరపు పాత్రలు, నారాయణవనం నేత, ఉప్పాళబట్టలు, కంచిచీరలు, కాళహస్తి కంచు, పెండ్యాల చింతపండు, గూంటూరు దోస, తాడిపర్తి నెయ్యి, తుని నూనె, కొండాపురం వేరుసెనగ, ఉద్దండపురం చేతికఱ్ఱలు, తిరుచానూరు పంచమి, గంగాస్నానము, తుంగాపానము, కంచికామాక్షి, బెజవాడ కనకదుర్గ, అద్దంకి నాచారు, ధనకొండంకమ్మ, కొల్లాపురం మహలక్ష్మమ్మ, మరిడీ మహాలక్ష్మమ్మ, మదారుసాహెబు, మస్తానమ్మ, తెలుగుగోంగూర, అరవ సాంబారు, కరవది బ్రాహ్మలు, శాయపురం బ్రాహ్మలు, నెల్లూరి రెడ్లు, పంచారామములు, ద్రాక్షారామము, అమరారామము (అమరావతి), కొమరారామము, భీమారామము, క్షీరారామము, (ఈ అయిదూ తొలుత బౌద్ధారామములు కాఁబోలును తర్వాత శైవక్షేత్ర లయినవిము కాబోలును !) ఇత్యాదులు.

---

1. 'బాలభాష' సంకలనం.

2. 'ఆనందవాహిని' హాస్యపత్రిక (1930)లో ఇట్టి పలుకుబళ్ళు కొన్ని అచ్చుపడినవి. ఆ పత్రికకు శాస్త్రిగారే పరోక్ష సంపాదకులు.

3. మాకడ ఈ ఉదంతమునకు సంబంధించిన లేఖలున్నవి. శాస్త్రిగారు సేకరించిన సామెతలుగల వ్రాతప్రతులు బోలెడున్నవి.

అభిరుచులూ - అభిప్రాయాలూ

డాక్టర్ పోచిరాజు శేషగిరిరావు

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి మహోదయుల జీవితము, సాహిత్య జీవితము సమగ్ర పరిశీలనము చేసిన పిమ్మట వారిలో వాఙ్మయసేవాసక్తి, ఆధ్యాత్మిక చింతన, అభ్యుదయ దృక్పథము త్రిపుటిగా నల్లుకొన్నట్లు కానవచ్చును. చిరంతన సత్యాన్వేషణము వారి జీవిత లక్ష్యము. దాని కనుబంధముగానే వారి సాహిత్య జీవనము. యోగసాధన వారి అంతః ప్రవృత్తి. ఈ కోణము నుండి అనుశీలించినచో వేటూరి వారి అభిరుచులు–అభిప్రాయములు కొన్ని విశిష్టముగా కనుపట్టును. వారి సమగ్ర వ్యక్తిత్వ నిరూపణకు అవి తెలియుట అవశ్యకము. ఇందు వారే చెప్పినవి కొన్ని, వారిని గూర్చి సమాకలించుకొన్నవి కొన్ని వివరింపబడును.

1. తాళ్ళపాక అన్నమయ్య గుహలో (తిరుపతి కొండపై) మిగిలిన రాగిరేకులను తాళ్లపాక కవుల మూర్తులుగల తామ్రఫలకములను వెలువరించారు. అట్లే తిరుపతిలో సంకల్పించినపురావస్తు ప్రదర్శన శాలానిర్మాణమునకు సేకరణమునకై పడిన క్లేశములు విన్న మనస్సు జలదరించును. అది మా యెఱుకలోనిది.

2. ప్రాచీన తాళపత్ర గ్రంథ సంపాదనము–సముద్ధరణము–పరిష్కరణము వారి జీవితాశయములలో ప్రధానము. ఎవరేని క్రొత్తవారు, వారిని కలసినచో, కుశల ప్రశ్నానంతరము మీ ఊరనేమేని తాళపత్ర ప్రతులున్న వేమో చూడుడని చెప్పుట పరిపాటి. [వారి లేఖలలోను ఈ విషయము గుర్తింపనగును-సం॥]

3. ఎన్ని శతాబ్దుల నుండియో మఱపుదొంతరలలో క్రమ్మగిన అన్నమాచార్య కీర్తనలను, తాళ్ళపాక వాఙ్మయమును వెలికిగొనివచ్చుటలో ప్రధానపాత్ర వహించుటే కాక, అన్నమాచార్యోత్సవ ప్రకల్పనమునకు కారణభూతులైరి. నాటినుండియే ఆ సంకీర్తనలు జనప్రశస్తికెక్కి ప్రచారము వడయసాగినవి.

4. వర్ణవిభేదము పరిగణింపని ప్రవృత్తి. వారి యింట ఒక హరిజనుడు, ఒక మహమ్మదీయుడు ఉండి విద్వత్పట్ట పరీక్షకై చదివిన సంగతి లోకవిదితము.

5. [1]కృత్రిమమైన సంఘ మర్యాదలు పటాపంచలు చేసిన సంఘ సంస్కర్తలు. ఏడుకొండలవాని సన్నిధికి హరిజనులను తొలిసారిగా వెంటబెట్టుకొని వెళ్ళిన 'చండాలోస్తు నతుద్విజోస్తు భవతి హ్యైషా మనీషామమ' అన్న శంకరులు వేటూరివారు.

6. శ్రీ శాస్త్రిగారేదేని గ్రంథమును సేకరించినను కొన్నను అది సాంతము చదివి వ్యాఖ్యాన ప్రాయముగా సారభూతమైన పద్యమొక్కటి వ్రాయుదురు. భారతము, పెద్దన, నన్నెచోడుడు, పాండురంగ మాహాత్మ్యము, వజ్ఝలవారి వైయాకరణ పారిజాతముల వంటివానిపై వ్రాసినవెన్నో కలవు.

7. ఎవరేని పద్యమున కన్వయము కుదురకనో, యర్థము స్ఫురణకు రాకనో శ్రీ శాస్త్రిగారికి నివేదించినచో, ఆ చిక్కు విడదీసి సమకూర్చుదాక నిద్రపోరు. వేలూరి శివరామశాస్త్రిగారు తెనాలికవి 'పాండురంగమాహాత్మ్యము'న తమకు నలవికానివి, శ్రీ శాస్త్రిగారి మూలమున తెలిసికొన్న సంగతి (1944) నా యెఱుకలోనిది.

8. తమ యంతరంగమునకు నచ్చిన, తాము మెచ్చిన రచనలకే అభిప్రాయము నిచ్చుటగాని, పీఠికలు వ్రాయుటగాని చేసెడివారు. అట్లు వ్రాసిన పీఠికలు 'రసమ్ పర్వణి, పర్వణి' అనునట్లు మధుకోశ సదృశములు. ఎంతటి వారైనగాని ముఖ ప్రీతికిగాని, పెద్దరికమునుజూచిగాని, ప్రలోభములకు—మొగమోటములకుగాని అభిప్రాయములు వ్రాయుట వారికిచేతకాని పని, నచ్చనిదికూడ.

9. బుద్ధుడన్నా, గాంధీ అన్నా వారికి ప్రాణప్రాణము.

10. తమ చుట్టుపట్టుల ఆనందమును—అమృతమును పంచిపెట్టవలెననే

1. 3–12–1976 ఆంధ్ర సచిత్రవారపత్రికలో 'తిరుమల రామచంద్ర'

సంకల్పము కలవారు. [1]'అందరినీ ఆపదల నుండి రక్షించడం, అందరిలో ఆనందాన్ని నెలకొల్పడం అనే రెండు భావాలే నాకు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, అవి రెండూ ఆడుటలోనే నా ఉనికి.'

11. నేటి ఎగుడు దిగుడు సమాజంలో కష్టజీవుల కరుణగాథలకు జలజల కన్నీరు కార్చడం, ఆ కన్నీటి వెలుగులో సహానుభూతి సహకారాలు వెలార్చడం ఆయన హృదయం.[2] రోగనిర్మూలన విద్య వారి పరమగురువుల కటాక్షము వలన నబ్బిన అద్భుతవిద్య. అట్లు రోగనిర్ముక్తులైన వారెందరో నేడును సుఖులై యున్నారు. అటివారు వ్రాసిన లేఖలు, ఇచ్చిన టెలిగ్రాములు ప్రభాకర పరిశోధక మండలివారి సేకరమున చాలగలవు-నః॥]

12. ప్రాచీన కన్నడ సాహిత్యాధ్యయన పీఠమును తిరుపతిలో పెట్టవలెనని శ్రీ శాస్త్రిగారి యాశయము. కన్నడ సాహిత్య కృషిలేనిదే కవిత్రయము వారి తెలుగు అవగాహన కాదని, నన్నెచోడ కుమారసంభవములో కన్నడసంప్రదాయ మెంతయో తెలిసికొనవలసి యున్నదని శ్రీ శాస్త్రిగారు భావించినట్లు శ్రీ తిరుమల రామచంద్రగారు చెప్పినారు.[3]

13. విశ్వనాథ సత్యనారాయణగారి 'తెలుఁగు ఋతువులు' ఉమర్ ఖయ్యాము రుబాయిల వలె సచిత్రముగా ప్రచురింపబడి, భద్రపరుపవలసినంతటి మహత్తర రచనయని శ్రీ శాస్త్రిగారభిప్రాయపడిరి.[4]

14. ప్రపంచ భాషలలో ఆంధ్రభాషకు, ప్రపంచ కవితలో ఆంధ్ర కవితకు ఏదేని అర్హస్థానము అబ్బఁదగిన యోగ్యతావిస్తర భారమెల్ల నన్నయ భారతభాగమే మోయవలసినదగును. (తెలుగు మెరుగులు పుట 28)

15. ఆంధ్రభాష పుట్టుకయే గానాత్మకము. (అదే)

---

(1) ప్రభాకర ప్రవచనములు—పుట 101 (2)పరిశోధన 1సంపు 3 సంచిక.

(3) శ్రీ తిరుమల రామచంద్రగారితో 31–5–1975 ఇంటర్వ్యూలో.

(4) A Lesson in Literary criticism by Viswanadha-written by Prof. S.V. Joga Rao, Triveni, Golden Jubilee Number (1978) Page 135.

16. భాషాసస్యపు పంటలలో ఇదివరకు సేకరముగాక గాలికి కొట్టుకొని పోతూ, ఉండే రాలుడు పఱిగ గింజలను బిచ్చగాడినై ఊళ్ళూ, నాళ్ళూ తిరుగుతూ ముప్పయి ఏళ్ళ ముందునుండి (1914) యెక్కడ పడితే అక్కడల్లా యేరుకొని తెచ్చుకుంటూ ఉన్నాను. అటువంటివాటిని కొన్నింటిని ఆనందవాహిని (1930) లో ప్రకటించితిని. నేను సేకరించిన వానిని అమరమువలె వర్గాలుగా విభజించాను. (4—6—44 ఆంధ్రపత్రిక)

17. విచ్చలవిడిగా జీబుకొని వెలయుచున్న యాంధ్ర భాషారణ్యమునుండి కవితోద్యానమునకు గొనితేవలసిన హృద్యవచోవల్లరు లింకనెన్నో యున్నవి. చవులొలుకునవి పలుకుబళ్ళు, పాటలు, పదాలు, కథలు, గాథలు, సామెతలు ఇత్యాదులు పెక్కులు అపరిశోధితములై, యముద్రితములై లోకము వాకులందే పుట్టుచు గిట్టుచున్నవి. అట్టివానిని బరిశోధించుటలోను, సేకరించుటలోను నాకు గోర్కి కొండంత. (బా-భాష పీఠికలో)

18. లోకోపకారకములైన భావములు వెలయడానికి రచయిత హృదయము గొప్ప పరిపాకము కలదై వుండాలి. ఆ పరిపాకపు టంతరువుల ననుసరించి భావ ప్రజ్వలనము ఉంటుంది. వచన రచనలో ఏ మోసగింపులేని నిర్దమైన భావ ప్రసారం ఉంటుంది. ప్రశస్త రచన రసోల్బణమైన ప్రతిభా వికాసము గల సహృదయ వర్గమే చేసేదిగా ఉంటుంది.[2]

19. సాహిత్యం ఏ కొద్దిమందికో గాదు— అన్ని వర్గాలవారికి అనుభవింపదగినదిగా ఉండాలి. అని ఆంధ్రజాతిని మేల్కొల్పిన కొద్దిమందిలో ఒకరు. తొలినాళ్ళలో ముఖ్యులు శ్రీ శాస్త్రిగారు.

20. 'నేటి నవ్య సాహిత్య విశారదుల నవనవోజ్జృంభణములన్నీ నాకు పరమానంద ప్రదములే. మనపరిపూర్ణత రేపటి రోజుల్లో ఉన్నదిగాని నిన్నటి రోజుల్లో లేదు.'[3]

---

1. ఈ వ్యాస మీ సంపుటమున కలదు-సం॥

2. 10-4-47న శ్రీ శాస్త్రిగారు చేసిన 'ఆకాశవాణి' ప్రసంగము.

3 నవ్యసాహిత్య పరిషత్ ఉపక్రమోపన్యాసము— పుట 30 (1946)

21. భాష యడవి వంటిది. కవిత యుద్యానము వంటిది. ఉద్యానపు పెంపు సొంపులకు అరణ్య పరిశోధన మావశ్యకమయిన యట్లు సుకవిత పెంపు సొంపులకు భాషా పరిశోధన మావశ్యకము. జనులలో నెన్నియంతరములున్నవో భాషారీతులకును నన్నియంతరము లున్నవి. భూములకు వలె భాషకు 'సర్వే' జరుగవలెను. (బాలభాష-పీఠిక)

22. ప్రఖ్యాత సంకీర్తనాచార్యుల పాటలు వాడుకభాషలోనే యున్నవి. వాడుక భాషలో నున్న పాటలను, పదాలను ప్రౌఢ వ్యాకరణము ప్రకారము తీర్చిదిద్దుట పువ్వును నలిపి వాసన చూచుట వంటిది. (1941 ఫిబ్రవరి 'భారతి')

గురుదేవులు శ్రీ ప్రభాకరశాస్త్రిగారి సంస్మరణ

వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్

నాదుహృత్క్షేత్రమున మీరు నాటినట్టి ।
వమృతమయ సూక్తి బీజము లంకురించి ।
విస్తరించె నన్నాపాదమస్తకమ్ము
తత్ప్రభావమే నా జీవితమును దిద్దె ॥

భవ్యనవయోగి! సి.వి.వి సద్భక్తినిరత!
మద్హృదబ్జ ప్రభాకరా! మధుర హృదయ!
మీ చలువయె నా విద్యాసమృద్ధియెల్ల!
గురు! ప్రభాకర! మొక్కెద గరము మోడ్చి ॥

కలము జేకొని రచయింపఁ గడగినపుడు ।
దలచుకొని మీరు చూపిన మెలపులవవి
భక్తినమ్రుడనై మీకు ప్రణుతి జేతు ।
భవదమోఘ కృపయె నాకు బలము గూర్చు ॥

నాదు సాహిత్య సేవావినోదమునకు ।
చోదకులయి యాధ్యాత్మిక బోధకులయి ।
నను గృతార్థుని జేయగా మనసుఁ గొన్న
శ్రీ ప్రభాకర విబుధు బూజించుచుందు ॥

1985

మోహరి

వాసిరెడ్డి దుర్గా సదాశివేశ్వర ప్రసాద్

శ్రీనాథుని క్రీడాభిరామములో "మోహరివాడ" యని యున్నది. (క్రీ.రా.పుట 33) పూజనీయులు బ్ర.శ్రీ. వేటూరి ప్రభాకరశాస్త్రిగారీపదమును గురించి "తెలుగు మెఱుగులు" (పుట 155)లో సమాలోచనగావించిరి -అది కుట్రపు వర్ణనలో నున్నది. మోహరి పదము గనుపించదు – కను నూ, కాశీ ఖండము బసవపురాణాదులలో "దోహరి" కనుపిస్తున్నది – కనుకనూ అట్లు (దోహరిగా) మార్చదగును" అని తలచిరి.

ఈ దోహరి గొడారి (చెప్పులు గుట్టువాడు) అయినా గొడారులు వస్త్రాలనూ గుట్టువారు గాబోలుననీ శ్రీ శాస్త్రిగారు భావించిరి.

అయితే మోహరి పదము మూలమునకు కాదగిన పదమొకటున్నది అది హింది పదము. "ముహరీ"=చొక్కా చేతిపట్టి; లాగుకాళ్ళ చివర అంచులు' అని యీ పదముకు అన్వయములు. కనుక నీ మొహరీల కుట్టుపు పనివాండ్రే మోహరు లగుదురు.

ఈ మోహరు పదపు వికృతి "మేరి" "మేరులు" అని ఆంధ్రమున నున్నది అది శ్రీ శాస్త్రిగారి చెవిసోకి యుండదు. మేరు లనువారు కుట్రపు పని వృత్తిగా గలవారు నందిగామ తాలూకా ముప్పాళ్ళలో నున్నారు. పశ్చిమాంధ్ర మునా నున్నట్టున్నది.

ఇంకా విశేషమేమిటా; మూడు శతాబ్దులనాడు నిజాం సంస్థానమున నుండు వీరు మహారాష్ట్రమునకు వలస వెళ్ళిరట. మహారాష్ట్ర దేశములో నీనాడూ వీరు కుట్రపు పని వృత్తిగానే జీవిస్తున్నారట. వీరు నేడూ తెలుగుమాటాడుతున్నారట. అయితే మాటలు కొన్ని స్వచ్ఛముగా నుండవట. అవి కొన్ని మచ్చు చూపబడినవి.

1. ఎక్కు - "ఎక్కిచ్చు" వారి ఉచ్చారణ
2. కాగు - కాపు ,,
3. పోతున్నడు ,,
4. వస్తున్నడు - అస్తున్నడు ,,
5. చేయి - చేపిచ్చు ,,

ఇత్యాదులు:

మహారాష్ట్రమున నున్న వీరిని గురించి

శ్రీ D. B. Polkam గారు 'Merolu Telugu' అను పుస్తకమున విపుల వివరములతో వ్రాసినారు.

★

వేటూరి ప్రభాకరశాస్త్రిగారి వ్రాతప్రతులు
నోటుబుక్ నెం" 28 (1914)

(1914సం॥లో గుర్తించి వ్రాసికొన్న కొన్ని ప్రాచీన గ్రంథపాఠములు విశేషములు)
(చూ. ఈ సంచిక పుట 16)

(పుట87) గని— గనియలుగాఁ గొట్టి క్రాఁగినయినుప
పెనముపై తను విడఁ బ్రేఁవఁ జూచు

పండితా 2 ప్రకరణం—నాటించిచూచిన నయనముల్ డులిచి
బేట మాసించి యిచ్చిన గోలగోసి
మాటిమాటికి ....
ఆట దానిని జంపుట వినీతి యనక

ఉద్యోగ III, 255, ఆ కొలువు! వింజం బాఁకిడిన

మా- 120 కం॥ అతఁడు-బాతిగ

ఆశ్ర— II, 121, క॥ తీగ— నా¹సఁగె

శాంతి— III, 89 బిగు వెడలఁగ— యొసగు

పండితా 8వ ప్రకరణం తూ(?)టివోయిన కన్ను దొలగుడు కన్ను
31వ పుట తేట కన్నును—దిమిరంబు కన్ను మఱి
,, రాయిందకో తమ్మ రతి నొల్లవేని

పండితా 5వ ప్రకరణం మూతులు నురపుచు మురకటింవుచును
మ్రోఁతకును బ్బుచు మురియుచుఁ జనుచు

(పుట 89)

పండితా 5వ ప్రకరణం ఎటనుండి వచ్చెద- రేయూరు మీఠ

73వ పుట	తూగుచు	—	ఊగుచు
	ఈఁగుచు	—	దోఁగుచు
పండితా.	వేఁగుచు	—	క్రాఁగుచు
	ఆఁగుచు	—	రేఁగుచు (?)
	వీఁగుచు	—	డాఁగుచు
	మాఁగుచు	—	ఏగుచు
	దూఱుచు	—	పాఱుచు
	జూ?జే? రు(ఱు)చ	—	చీఱుచు ?
	దూఱుచు తిట్టుచు	—	చేరు?చు
	నూరుచు	—	గీఱుచు
	మీఱుచు	—	నేఱుచు
	దారుచు	—	చేరుచు

భార. ఆది– 3ఆశ్వా ఆఁగఁబడినవాని లోఁగఁ జేయుట

భార. ఆ87 ఆశ్వా. రేయి వచ్చెదనని రేపువచ్చు

ఆరణ్యకాండ– ౧౪ జేకులన్ని యు వచ్చి జేరెండరిగి నిండి?

పండిత 5వ ప్రకరణము వేఁడనింత — పోఁడిగ
85వ పుట

(పుట 91)

పండితా 5వ ప్రకరణము తారుచు మీరుచు ధరణి ముంగాళ్ళ।
(89వ పుట) నూరుచు నీఁగల నొదయుచు నడగ
నిలువ యే (ఁ?) గొనియె దిదేమి యేలనీ తోడి।
పాఁగెము నీకేల—పు. 91)

పండితా. ద్వితీయ — నా (ఁ?) టియుండగఁ నెట్లు నడవెద విట్టి
(141) నాటకంబులు దొల్లినగవుగా దెఱుఁగ

ఖార. తపతీ సంవరణ కథలో–ఒప్పుతొప్పవా। తెఱ

డిటో కట్టువకాఁ సు? (రు) తైనరుని గప్పిరి
శక్తుల దోమరంబులన్
పుండరీకంబు లుద్దండ పుండరీక
చారుభంగి రే యెండ కెంజాయ నొప్పె ॥

(పుట 93)

రంగనాథరామా. భరతుండు ధవళాతపత్రంబు వట్టె
నా సుమిత్రా పుత్రు లర్థి నిద్దఱును
నాసన్నులై పట్టి రాలవట్టములు

రాధామాధవం–తుది ఆశ్వాసం.

ఓలగందవుఁ బసుపుల నూనె వెలుఁగు
గోపికల దేహదీప్తుల గొనలు సాగె
చారుధమ్మిల్ల పుష్ప వాసనలు వొలయు
మింద తుమ్మెద మొయిలకు మెఱుపులగుచు–
భూపతి మించిరి మింద గోపికల్–

నన్నిచోడ: కడిది బలులగు మగలొత్తి కాగిలింప

ఎఱ్ఱన హరివంశం 105పు. కడిది బలుండయిన హరికిఁ గలరే సదృశుల్

(పుట 95)

కోరబెడంగనో – బసవపురాణము గొడగూచి కథ

(బెడంగు+అని +ఓ కాదు–బెడంగను+ఓ-కడుగనో బెడగు= కడుగు శుభ్రపఱుచు

తెలుపెక్కగఅవోవ బెళగిన పునుకమించి నవెండి
కోరగాఁ జేతఁబట్టిఁ (తాళ్ళ ప్రొద్దుటూరుశాసనము)
ఇందు 'బెళగిన' నిరనుస్వారముగా నున్నది)
బెడంగనో= – భ్రశుపఱుపనో
ఇక్కడ 'బెడంగు' పూర్ణానుస్వారముతో నున్నది.
కోరను బెళ(డ)గనో అని యుండునా? లేక శాసన

మున'సున్న' ఉన్నదా? కుమార సం XI ఆశ్వాసం.

వాడిన – కాడిన – వీడిన – మాడిన – జీవితాశ ❀

నమస్కారములు

ఉభయకుశలోపరి

-: లేఖలు :-

చిరంజీవ, సుఖీభవ!

[మణిమంజరి 1981–84-పూర్వ సంపుటాల(1–8)లో శ్రీ ప్రభాకరు లితరులకు వ్రాసినవీ; ఇతరులు ప్రభాకరులకు వ్రాసినవీ. లేఖలు కొన్ని ప్రకటింపబడ్డవి. వాటిలో శ్రీ వీరేశలింగం పంతులుగారి లేఖ; చెళ్ళపిళ్ళవారి లేఖలు; గిడుగువారి లేఖలు; రామలింగారెడ్డిగారి లేఖలు: రాజశేఖరశతావధానిగారి లేఖలు; రామచంద్రన్ లేఖలు; చిత్తూరి నాగయ్యగారి లేఖలు; కోటవారి లేఖలు; శాస్త్రిగారు చల్లావారికి వ్రాసిన లేఖలు, పద్యలేఖలు, మున్నగునవి పేర్కొనగగినవి.

అవికాక ఇంకా ఎన్నో ఎందరో ప్రభాకరులకు వ్రాసినవీ; తామెందు కొన్నవీ లేఖలు వందల కొలదిగా మాకడ నున్నవి. లేఖలే కాక టెలిగ్రాములూ ఉన్నవి. వాటిలో శ్రీ ప్రభాకరుల వ్యక్తిత్వము, వైదుష్యము, కారుణ్యము, పరహితబుద్ధి యోగసిద్ధి బహుముఖముల వ్యక్తములగుచుండును అంతేకాక వాటిలో వారి అనుభవములు, అభిరుచులు, ఆశయములు లేఖారచనలోని ఒడుపులు, మెలకువలు, మీదు మిక్కిలి ఆత్మీయములైన ప్రేమానురాగములు ప్రవ్యక్తము లగుచుండును. వాటిని పరిష్కరించి ఒకసంపుటముగా ప్రకటింపవలసి వున్నది. మాదిరికి ఒక కొన్ని ఈ సంపుటములో ప్రకటిస్తున్నాము. సం॥]

శ్రీ ప్రభాకరుల లేఖ

115 వెంకటరంగంపిళ్ళవీథి
తిరువల్లిక్కేణి
6-9-29

నమస్కృతులు. ఉభయకుశలోపరి.

మీ కవరు చేరినది. మీ యోగ క్షేమములకు సంతోషించుచున్నాడను. ఈ నడుమ రాయడుశాస్త్రిగా రిక్కడికి విచ్చేసి చెప్పిరి. మీ యూనివర్సిటీ ఎలెక్షన్ ఏమయినది? మీ కాలేజి అభ్యుదయము వినుచున్నాను. పరితోషము. మీ కుమార్తె వయసెంత? తర్వాత? చి॥ సుందరమూర్తి 1 ఫారము చదువుచున్నాడు. చి॥ లలిత, గురుప్రసాదము క్షేమముగా ఉన్నారు.

నా యెడ తారామైత్రియో చక్షూరాగమో ఇంకేమో అవ్యక్తమయిన కారణము మీకు ప్రీతిని గూర్చినది గాని నా పాండిత్యపుబండాలము నే నెరుఁగనిది గాదు గుండును కొండను జేయుదురా? ఆంధ్ర వాఙ్మయ హర్మ్య నిర్మాణ ప్రయత్నమున నే నొక కూలివాఁడనై కొన్నాళ్ళపాటు మట్టి ముద్దలు మోచితిని. చీఁదఱగాని యిప్పుడు చేతులు కడుగుకొనుచున్నాడను. భావి భాషా వ్యవసాయమున మీకి కమ్మతగాఁ డికఁదఱచుగాఁ గానరాఁడు. మీబోఁటి మిత్రులగోష్ఠి నాకు మిక్కిలి ప్రియము. తటిదొరకినపుడు దర్శన మిత్తురు గాక! అష్టమహిషీ కల్యాణమును గూర్చి పూర్వము మీరేమి యడిగితిరో నేనేమి బదులిడితినో స్మరింపఁజాలకున్నాను. అది పదియేండ్లకు పూర్వము లైబ్రరికి దొరకినది. అందనిపం డతిమధుర మన్నట్లు అది మీకిప్పుడు ఆసాసగొల్పుచుండుట. కవిలోక చింతామణినిసంస్కరించి యిత్తునంటిని. పుస్తకము నా దగ్గఱ నున్నది. ఇంకను ముట్టలేదు. చూడలేము. (వారు పదిల పరచి పరిష్కరించిన వ్రాతప్రతి మాకడనున్నది—సం॥)

'శకుని శ్రీకిన్' అని పాఠ మెక్కడ కలదు? అచ్చుతప్పు పడియుండును గాని అట్లు కవిప్రయోగముండునా? 'శక్ర శ్రీకిన్' అనియే యుండును. 'శకుని శ్రీకిన్' అని పఠించు పక్ష మొకటి కలదేని అది అవ్యుత్పన్న పక్షమే. ఇక్కడ పక్షములేమి, మతభేదములేమి? ఇంతదాఁక ఆంధ్ర వాఙ్మయ రచనా ప్రపంచమున అట్టి ప్రయోగము లేదు. ఇప్పుడు మీరు తెలిపినపక్షము వారిఁక ఉండఁ జేసినఁ జేయవలెను!

శ్రీ

115 క్రాస్ కట్ రోడ్
[illegible]
తిరువళ్ళిక్కేణి
6-9-29

నమస్కృతులు. ఉభయకుశలోపరి. మీ కవరు చేరినది.
మీ [illegible] గన్న[illegible] లకు సంతోషించుచున్నాను. [illegible]
[illegible] గారికి [illegible] చెప్పవలె. మీ [illegible]
నది? ~~[illegible]~~ [illegible]! [illegible]
[illegible] [illegible]
త? [illegible]? [illegible] I [illegible]
రు. [illegible], [illegible] [illegible].

[illegible] మీ [illegible] ఇంకే మీ [illegible]
[illegible], [illegible]
[illegible]! [illegible]
[illegible]
[illegible]
[illegible]. [illegible]
[illegible] ~~[illegible]~~ మీ కే
[illegible]. మీ [illegible]
[illegible]! [illegible]
[illegible]
[illegible]
[illegible]. [illegible]
[illegible] ~~[illegible]~~, [illegible]
[illegible]. [illegible]
[illegible]. [illegible]. [illegible]
[illegible].

'శకుంతపక్షి' అని [illegible]? [illegible]
[illegible], [illegible] - శకుంతపక్షి.
అని [illegible]. ~~[illegible]~~ 'శకుంతపక్షి' ~~[illegible]~~ అని
[illegible] ~~[illegible]~~ [illegible] పక్షి.
[illegible], [illegible]? [illegible]
[illegible].
[illegible]
[illegible]!

[illegible] ~~[illegible]~~ [illegible],
[illegible], [illegible]! [illegible]
[illegible]! [illegible] ~~[illegible]~~

బసవ పురాణ పీఠిక 96 పేజీలోని దానిఁ గూర్చి ఆక్షేపము, మీకు గోచరించినదా? గురులో శిష్యులో ఆప్తులో గుర్తించి మీకుఁ జూపిరా? మీకే తోఁచెనేని నాకే వ్రాసితిరి, చింతలేదు. గుణదోషములను జర్చించుకొందము. అన్యులకు దోఁచెనేని వారి బులుపును నిలుప వలదు. పత్రికలకు వ్రాయనిండు. నేనది అనాలోచితముగా, అదాటుగా తాత్కాలిక స్ఫురణచే వ్రాయలేదు. గట్టిగా ఆలోచించి, భాషలో ముఖ్యమయిన ప్రకరణమొకటి అపరిశీలితముగా పడియుండుటను ఆకలించి వ్రాసితిని. నేనిపుడు వ్రాయునది సూక్ష్మముగా మీకు విషయమున స్పష్టపరుప గలదు. మీరును యోచించి చూడుడు. తప్పును ఒప్పుకొన నిష్టములేక మసిబూసి నేరేడు పండును జేయఁ జూచినట్టుండునో సత్యమయిన సరియయిన సామర్థ్యము గలదిగా నుండునో నా సమాధానము! మీ యుద్దేశము నా తర్వాతఁ దెలుపగోరుచున్నాను.

'లఘుర్భవేత్' కారిక రేఫ విషయకమని, ప్రకరణము చూడుఁడని, ప్రకృతమున కుపకరింపదని నా నిశ్చయమని, వ్రాసితిరి! మీరింకను గొంచెము లోఁతుగా యోజింపవలసి యుండెను! దాని పిచ్చిటీకకు మీరు లోఁకువయితిరి. వజ్ఝలీయ పీఠిక మీకు దాని యాథార్థ్యమును వ్యక్తపఱుప దాయెను! సపరిశీలనముగా దానినిపుడు దగ్గఱ నుంచుకొని ఈ క్రింది వ్రాతను జదువఁగోరుచున్నాను. సంయుక్తే సంస్కృతాద్యే-అనే దాని దగ్గఱనుండి ప్రస్తుత కారికదాఁక గురు. లఘునిర్ణయము జేయబడినది. (గురులఘునిర్ణయమనగా ఛందస్సుకుఁ బనికివచ్చునది ఏక ద్విమాత్రాకాల భేదముగలది). క్రియాన్తే చాన్త్యవర్ణేచ-నుండి ఱండి అ, సాదు ర, భేదము చెప్పఁబడినది. (ఆ భేద పరిగణన రీతి, దాని రోఁతటీకరీతి ఇక్కడ అప్రస్తుతములు) లఘుర్భవేద్గురుః-అను కారిక టీకలో లఘవో లఘవశ్చేతి-అను దానితో దీనినిగలపి ముడి ముడుచుట అజ్ఞాన విలసితము. ఎట్లనఁగా (ఆంధ్రశబ్దచింతామణికి శేషముగా అథర్వణ కారికలు గలవను సిద్ధాంతము చొప్పుననే చెప్పుచున్నాను) లఘవో లఘవశ్చేతి-అని చింతామణి చెప్పిన లఘ్వలఘు భేదము, అంతస్థ్సములకు. ఏక ద్విమాత్రా ఘటితమయిన ఛందఉపయోగి కాదు. కనుకనే తత్కర్త లఘు గురుపదములచేఁగాక, వానిని లఘు అలఘు పదములచే సంకేతించెను. అతఁడు గణోపయోగి, గురులఘు భేదము పేర్కొననే లేదు. చింతామణిలో వళి, ప్రాస

ముల పేళ్ళు మాత్రమున్నవి, ఛందస్సంబంధిగా. కారికాకారుడు వాని చాయను ఛందస్సులో సంస్కృతమునకు విరుద్ధముగా తెలుగున ఉన్న గురు లఘు వ్యవస్థను సంయుక్తే సంస్కృతాద్యే ఇత్యాదిగా వివరించెను. ఈ కారిక కూడా ఆ ప్రకరణమునకుఁ జెందనది. కాని టీకాకారుడు వ్రాసినట్లు లఘ్వలఘు సంకేతములకు సంబంధించినదిగాదు. కారికాకారుడు కూడ, చింతామణీకారునివలె రేఫ ద్వయాది భేదమును లఘ్వలఘు పదముల చేతనే సంకేతించెను. చూడుడు. లఘుర్భవేద్గురుః-కారికలో గురు లఘు పదములున్నవి. కాన యీ కారిక తర్వాతి కారికలతో సంబంధించునది గానేరదు. చింతామణికారుడు గాని కారికా కారుడు గాని బండి అను 'గురురేఫమని' పేర్కొనలేదు. 'అలఘు' అనిరి.

ఇది తేలినది.

సంయుక్తే సంస్కృతాద్యే—దగ్గఱనుండి లఘుర్భవేత్—వఱకు, ఒక ప్రకరణము. తర్వాతి కారికలు వేఱొక ప్రకరణము. ఇక లఘుర్భవేత్ కారిక పూర్వకారికలతో ఎంత వఱకు సంబంధించును అను విషయము.

సంయుక్తే సంస్కృతాద్యే అనునది సంయుక్తసామాన్యమును జెప్పునది. ఏ సంయుక్తాక్షరమైనను సరే, పూర్వమున్న ఆంధ్రపదాంత్యాక్షరమును లఘువునుగాఁ జేయును. (ఇది సంస్కృతమున లేనిది-తెలుగునకు క్రొత్తది) భవేదాద్య సమాసేపి పదేపిచ తథాత్వం, అనేవి. రేఫ సంయుక్తాక్షరమునకుఁ బూర్వాక్షరమునకు లఘుత్వమును జెప్పునవి. ఇఁక లఘుర్భవేత్ అనే కారిక పై వాని వలె రేఫ సంయుక్తమును గూర్చి చెప్పునదిగాదు. ఏక రేఫమును గూర్చి చెప్పునదియుఁగాదు. ఏలనఁగా రేఫ మెక్కడగాని గురువు లఘువుగాను, లఘువు గురువుగాను మాఱుటలేదు. రేఫ సంయుక్తాక్షర పూర్వము లఘువగుట పూర్వమే చెప్పఁబడెను. లఘుః లఘురేఫః అనుటకు గమకములేదు. కాన యీ కారిక వర్ణ సామాన్యము యొక్క గురులఘు మాత్రాకాలములను గూర్చి క్రొత్తవిషయమును జెప్పునది యయితీఅవలెను. ఆ క్రొత్త విషయమేదో ముందు వివరింతును.

ఒకవేళ ఈ కారికలో గురులఘు పదములున్నను, అవి లఘ్వలఘు సంకేతములకుఁ జెందినవే కాఁగూడదా, అలఘు -గురు—పదములకు పర్యాయత కలుగును గదా అనుట కూడా తగదు. అప్పుడు లఘ్వలఘు భేదములుగల అంత

స్థానముల నన్నింటిని గూర్చి చెప్పునది యీ కారిక యగును. ర, ఱ, ల, ళ, లకు దప్పఁ దక్కినవాని కుచ్చారణ భేదములేదు. ఉచ్చారణస్యకల్ప్యత్వాత్ అనుట వ్యర్థము. ల, ళ, భేదమును గూర్చి,'ళ' ఉనికినిగూర్చి పెక్కు మతములున్నవి. ఱ, రల గూర్చి అది యిది యగును, ఇది యది యగును అని చింతామణీ, కారికాకారులు చెప్పువారు గాదు. అనయోస్సంగతింయస్తు కరోతి కవితాకృతౌ అస్యా అత్యంత దోషత్వాద్దుష్కవిస్సహి కథ్యతే- ఇత్యాదికముగా వారా వాని సాంకర్యము గర్హించిరి. ప్రాచీన కవు లెవరు వాని సాంకర్యమును జ్ఞానకృత ముగాఁ జేయలేదు. లఘ్వలఘు భేదముగల యంతస్థముల నన్నింటిని విడిచి రేఫద్వయమునే గ్రహించుటకు గమకము లేదు.

ఆ కారికకు నేఁజెప్పు నర్థమిట్టిది:—

తెలుగు పద్య కవితా రచనలోఁ గొన్ని పదములలో లఘువులు గురువులు గాను, గురువులు లఘువులుగాను మాఱుపాటు చెందుట ఉన్నది. ఆ మాఱుపాటు భాషోత్పత్తి శాస్త్ర సమ్మతము వ్యాకరణసమ్మతము గాక ఛందస్సౌకర్యమునకై ఏర్పడ్డట్టు పెక్కు చోట్ల గానవగును. మాదిరికి:— జోజోనందకుమార యంచు జోజాజోజో యటంచు నా సుందరాంగి—ఈ స్థలములందు జో గురువు. జోఁగు జో ఏకధాతువున నుండి పుట్టినవి. దీనికి హ్రస్వ రూపము లేదు. జొ లేదు. జొ జో లేదు. వచనమున జోజొ కూడ లేదు. పద్యరచనలో జోజొ ఉన్నది. దీనికి లఘుర్భవేత్ గురుః కారికలోని కుత్రచిద్గురుశ్చలఘుస్తథా—గతి. ఉచ్చారణస్య కల్ప్యత్వాత్ ఈ ఉచ్చారణమును ఇష్టము చొప్పున ప్రతివాడూ కల్పింపరాదు. నిదానం తత్ర సద్వచః—నియ్యోగి, అయ్యోధ్య ఇత్యాది ఉచ్చారము పద్యరచ నలలో ఉన్నది. 'నియ్యోగు లనాథయోగు'లపయోగులు,'ఉత్తముఁడు దశరథుడు ఊరు అయ్యోధ్య. ఇత్యాదులు. ఇక్కడ లఘువగు 'ని' గురువయినది. లఘుర్భ వేద్గురుః కుత్రచిత్ జే జే జే జె, పో పో పో పొ,అదిగో అదిగొ! నల్లవో నల్లవొ వీనిలో హ్రస్వము శాస్త్ర సిద్ధముగాదు. ఛందస్సందర్భమును బట్టి పుట్టినది ఇట్టివింక నెన్నేని ఉన్నవి. 'అట్టయు నీడ్పించి యగడ్త వైపించె' 'గ' లఘు వయినది. ఇదీ ఈ కారికకు సరిపడును. శిథిలద్విత్వముల కెల్ల ఈ కారిక గతికాదగును. వీనినెల్ల ఆకలించియే, నేను, రాధ(ః) స్వామినోఅ అనుచో వ్రాసి ని. మీఁద నేను బేర్కొన్న ప్రయోగములెల్ల ఉచ్చారణ స్యకల్ప్యత్వాన్నిదానం

తత్ర సద్వచః అన్నట్టు సత్కాని ప్రయోగ సిద్ధములు. ఈ క్రొత్త సంస్కృత ప్రయోగములకు ఇతరత్ర సాటి ప్రయోగములు గానరాలేదు. ఇంకా నాలుగు చోట్ల ప్రయోగములు దొరకితే, ఇట్టివి-లక్షణమునకు బలము హెచ్చును. చాలా వ్రాసినాను. చీదరగా ఉంది. చాలిస్తున్నాను. మీరు నేను వ్రాసిన విషయములను పునరాలోచించి మీ నిశ్చయము మారెనో మారలేదో తెలుపగోరుచున్నాను. నాకు మీ మీఁద ఇంతధార్ష్ట్యముగా వ్రాయుటకు చనవు స్వాతంత్ర్యము ఉండు టను నమ్మి వ్రాసితిని ఇట్లు. లేనిచో వేఱు తీరుగానే వ్రాసి ఉండేవాణ్ణి. బదులు వ్రాయుడు. మీ శిష్యులు సూరిగుచ్చి(?) కృష్ణమూర్తిగారు ఏమి చేయుచున్నారు ఇట నుండి వచ్చి?

చిత్తగించవలెను
(సం॥) వే.ప్ర

శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు ప్రభాకరుల లేఖా రచనలోని విశేషా లను గూర్చి ?ల్లేపల్లి సభలో (మే- 953) ప్రస్తావించిన అంశాలుకొన్ని మే నెల 31వ తేది ఆంధ్రప్రభ దినపత్రికలో అచ్చుపడినవి

1. వెంకటరావుగారి పెండ్లి చేయించినది శాస్త్రిగారే. జాబుల్లో 'నీ అంతఃపురిక క్షేమమా' అని కుశల ప్రశ్న వేసేవారు.

2. 'నిడుదవోలి వెంకటరావు' అని వ్రాసేవారు.

3. ఉత్తరాలలో సంబోధించేటప్పుడు వారికొక సరదా ఉండేది. గంటి వారికి వ్రాసిన జాబులో "శృంగారశాస్త్రికి —కాదు కాదు శాదీశాస్త్రికి - కాదు కాదు కళ్యాణిశాస్త్రికి - కాదుకాదు గంటిశాస్త్రికి" అని వ్రాశారు.

(ఇట్టి లేఖ లింకనూ సేకరింపవలసినవి కలవు. సహృదయు లట్టివానిని సేకరించి పంపగల్గినచో కృతజ్ఞతతో స్వీకరించి నకళ్ళుతీసికొని తిరిగి వారికి వాటిని అందించగలము.)

దుర్గా సదాశివేశ్వర ప్రసాదు
శాంతిసదనము
జగ్గయ్య పేట–కృష్ణాజిల్లా.

....నా గురుకల్పులు శ్రీ ప్రభాకరశాస్త్రిగారి సంస్మరణ సంస్థగా మీరు నిర్వహించుచున్న పరిశోధన సంస్థ ప్రశంశ నీయముగానున్నది. మీరు మణిమంజరిలో ప్రచురించిన కొన్ని వ్యాసము లుత్సాహదీపకములు. శ్రీ ప్రభాకర శాస్త్రిగారి రచనలు భద్రపఱచి వరుసగా ప్రచురించుచుండుట ముదావహము.

వాఙ్మయమునవారి ప్రతిభ యసామాన్యము. నన్ను సాహిత్య సేవ కుద్యోగింపజేసినవారువారే. వారు నాకు C.V.V యోగమును గురించి బహుధా తెలుపుచుండిరి. అయితే ఆనాటి దేశపరిస్థితులవల్ల నాకు నాకు తీరికలేక ఆ యోగమును, వారి నుండి దీక్షను స్వీకరింపలే నైతిని....

మరొక సూచన చేయదలచినాను. మీరు లేఖా సాహిత్యమును ప్రచురించుచున్నారని శ్రీ వేటూరి శంకరశాస్త్రిగారు చెప్పిరి. మన పూర్వతరాలవారు వ్రాసికొన్న జాబులు సంపాదించి ప్రచురించుట చాలా అవసరము. ఆ జాబుల వల్ల ఆ ప్రాతకాలపు విశేషా లనేకము తెలియగలవు. నాటి సాంఘిక స్థితులు, భాషోచ్చారణలు. వ్యావహారిక పదాదులు పద్ధతులు తెలియగలవు. చరిత్ర పరిశోధన కవి ఉపకరించును.

ఆ జాబులున్న ఒక్కొక్కవర్గంవారి వొక్కొక్క తీరుగా నుంటవి. వైదికులవి, నియోగులవి, వైశ్యులవి, రాజులవి, కమ్మ రెడ్డి వెలమ కాపులవి వేరువేరుతీరుల మర్యాదలతో ఉచ్చారణలతో నుంటవి. వైశ్యుల వ్యాపార సంకేతములూ నున్నవి. అవీ సేకరింపదగును....

ఇట్లు భవదీయుడు.

సం॥ దుర్గాసదాశివేశ్వర ప్రసాదు

6-2-1985

[ఈదిగువలేఖ శ్రీప్రభాకరులు చల్లా సూర్యనారాయణగారికి వ్రాసినది. నడుమ కాగితము కొంత చినిగినది. ఈ లేఖ చల్లావారి సేకరమున మాకు లభించినది.

సం॥]

విజయనగరము
18.10.11
గురజాడ అప్పారావు
పంతులుగారియిల్లు

బ్ర॥ బావగారికి నమస్కారములు.

కడచిన నెల 24వతేదీని ఆ కేసువనిమీఁదనే యీ ప్రాంతములకు బయలు దేరితిని. నా యుత్తరములెల్ల (ఈ మధ్య వచ్చినవి)ఆఫీసులోనే నిల్వయుండెను. ....వ్రాయఁగా 4 దినముల క్రిం.......కవరు విప్పి రామశేషయ్య.... నయుత్తరమున పిడుగుపాటు వంటి మహాఘోర వార్తను చదువుకోవలసినవాఁడనైతిని. ఏమని తలంతును! ఏమైతినో! అప్పటి నాయొక్కయు మిత్రులయొక్కయు గగ్గోలు వ్రాయఁజాలను. చి॥కుబ్జదానిని తలఁచునప్పుడు గుండెపగులుచున్నది. ఉత్తరరామచరిత్రము పొడకట్టుచున్నది. దైవమునకు త్రొక్కరాని త్రోవ యనునది లేదనుట నిశ్చయమనిపించెను. తిరిగివెళ్ళునపుడటు వచ్చి సంతోషముతో కలసికొందమనుకొన్ననేను, ఇఁక నిట్టి పెద్ద సంతోషముతో కలసికొనవలసినవాడ నగుచున్నాను. రాజమండ్రిలో పెద్దబావగారిని గూర్చి విచారింపగా బందరువెళ్లినట్లు తెలిసెనేకాని ......లోఁగొనియెడు దుఃఖతమస్సాగరమది తెప్పిరిల నశక్యము; చేయున్ సాగదెటు వ్రాయుటకు; బావా! గగ్గోల్పడుదు నీ ప్రకారమ్మనకున్.

బహుశః పదిదినములలో బందరు వత్తును.

చిత్తగింపుడు
వే. ప్రభాకరుఁడు

చెరుకువాడ నరసింహంగారి లేఖలు

మాష్టరు C.V.V. నమస్తే

పూజనీయులకు   తణుకు
10.10.44

నమస్కారములు. ఉభయకుశలోపరి,

చి॥సౌ॥ మా చిన్నమ్మాయి బాయి 6.10.44 తేదీ ఉదయం 6.20 ని.లకు మాష్టరు అనుగ్రహమువల్ల సుఖప్రసవమైనది. ఆడపిల్ల. తల్లి, బిడ్డ సుఖముగ నున్నారు. మీకు, మీఆవిడకు మా ఆవిడ, పిల్లలు నమస్కారములు వ్రాయుమన్నారు. మీ అనుగ్రహమువల్ల మేమందరము క్షేమముగా నున్నాము. మీ అనుగ్రహమంటే మాష్టరు అనుగ్రహమే,

పెద్దమ్మాయి తన కొడుకునకు మీ పేరు పెట్టుకోవడము చేత అనుక్షణము మీ నామస్మరణతో వాని ముద్దులనుభవిస్తున్నాము. వానినొకసారి తీసికొని వచ్చి మీ పాదములమీద పడవేయ వలయునని దాని కభిలాషగా వుంది.

ఎడ్రసు   చిత్తగింపుడు. ఇట్లు
వేటూరి ప్రభాకరశాస్త్రిగార్కి   విధేయుడు
శ్రీవేంకటేశ్వర ఓరియంటల్ రిసర్చ్ ఇనిస్టిట్యూటు,   చె॥వేం॥ నరసింహము
తిరుపతి.

మాష్టరు C.V.V. నమస్తే   తణుకు

పూజనీయులకు   14.11.44

నమస్కారములు. ఉభయకుశలోపరి. మాష్టరు అనుగ్రహమువల్ల మేమందరం సుఖంగా వున్నాము. చి॥ మా మేనల్లుడొకడు 18సం॥వాడు కోసూరి శ్రీహరిరావు అను నతడు కృష్ణాజిల్లా వుయ్యూరులో, ఈ నెలారంభంనుండి టైఫాయిడ్ జ్వరంతో బాధపడుచున్నట్లు 105 డిగ్రీల వరకు జ్వరం వస్తున్నట్లు కంగారు పడుతూ నాకు జాబువ్రాశాడు. నాకు బొత్తిగా తీరుబడిలేక బాధపడుతున్నాను. మాష్టరు అనుగ్రహమునకై ప్రార్థిస్తున్నాను. తమరు గూడ ఆ పిల్ల

వాని ఆరోగ్యమునకై మాష్టరుగారి అనుగ్రహము ఇప్పించ వేడుచున్నాను. చి॥ మా వాళ్ళందరునూ నమస్కారములు మీ పూజ్య దంపతులకు చెప్పినారు. మీదయ వుంటే మా కన్ని శుభాలు, మాష్టరు అనుగ్రహం చేకూరగలవు.

ఇట్లు విధేయుడు

(తా.క.) చె॥వెం॥ నరసింహము.

మా మనుమడు చి॥ ప్రభాకరరావు మీకు నమస్కారములు ప్రత్యేకంగా చేస్తున్నాడు. మాఅమ్మను బ్రతికించిన తాతగారని మీకు పేరుపెట్టినాడు.

మాష్టరు C.V.V నమస్తే తణుకు

3.12 44

పూజనీయులకు నమస్కారములు. ఉభయకుశలోపరి. చి॥మా మేనల్లుని పైఫాయిడు జ్వరమును గూర్చి తమకీ మధ్య వ్రాసికొన్నాను. మాష్టరు అనుగ్రహంవల్ల, మీ దయవల్ల వాని కిప్పుడు క్రమంగా మంచి ఆరోగ్యం చేకూరుచున్నదని తెలుపుటకు సంతోషముగా ఉంది. ఇచట మాచిరంజీవు లందరు క్షేమం. మీ కుటుంబ క్షేమాలు వినుటకు మేము కుతూహలంగా ఉన్నాము. అచిరకాలంలో దర్శనంచేసి కొటానేమో! చి॥ మామనుమడు ప్రభాకరరావు వాళ్ళ అమ్మను బ్రతికించిన తిరుపతి తాతగారికి నమస్కారములు వ్రాయమంటున్నాడు. మా ఆవిడ అమ్మాయిలు మీ ఆవిడను పిల్లలను అడిగినారు.

సెలవు.

చె॥ వేం॥ నరసింహము

(తా క.)

చి॥ సౌ॥ మా పెద్దమ్మాయి కిపుడు 3లేక 4వ మాసము గర్భిణి. ఇదివరకు ఆడపిల్ల 5 సంవత్సరాలు, మగపిల్లవానికి 3 సంవత్సరములు. చి॥సౌ॥ రెండవ అమ్మాయికి రెండునెలల ఆడపిల్ల. దాని కుటుంబ యోగక్షేమాలన్నీ మీ ఆశీస్సులవల్లనే,

To,
వేటూరి ప్రభాకరశాస్త్రిగారు
శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూటు,
తిరుపతి, చిత్తూరు జిల్లా.

రాళ్లపల్లివారి రెండు లేఖలు

[''రేపొద్దున్నే అనంతకృష్ణశర్మ గారొస్తున్నారు. స్టేషనుకి వెళ్ళి తీసుకు రావాలి. సచ్చిదానందం నువ్వూ వెళ్ళండి'' అన్నారు మా నాయనగారు. అది 1949 ఏప్రెలు నెలలో ననుకుంటాను. ఆ రాత్రి ప్రార్థనానంతరం శిష్యులు మిత్రులు ఇండ్లకు వెళ్ళారు. నేను పడుకున్నానేగాని ఆ రాత్రి అంతా అదే ఆలాపన. ఉదయాన్నే రాళ్ళపల్లి వారి కెదుర్కోలు- మెలకువ వస్తుందో రాదో అనే. అప్పుడు నేను ఇంటర్మీడియటు చదువుతూ వున్నాను. ఆయనగారి రచనలు కొన్ని చదివి వున్నాను. నాయనగారికి వ్రాసిన లేఖల్లోని వారి దస్తూరి చూచి వున్నాను. అబ్బ! ఎన్నో సోయగాలు పోతూ వుంటుంది వారి లేఖిని. ఇక ఆయన రచనలోని ఆ విమర్శ, వ్యంగ్యం, చమత్కారం, గాంభీర్యం, పాండిత్యం, వాదపటిమ, తూగు, జంకూ మొగమాటంలేని తీర్మానం, నిష్కర్ష – వాటి వెనుక వున్నవారి పవిత్ర హృదయం చదువరుల నిట్టే ఆకర్షించి చదివింప జేసేవి. ఆ అనుభూతి ఒక ప్రక్క, వారి ఆకృతిని దర్శించాలన్న ఉత్సుకత వేరొక ప్రక్క, ప్రప్రథమంగా తిరుపతిలో జరుగబోయే తాళ్ళపాక అన్నమాచార్య వర్థంతి ఉత్సవ సభల్లో పాల్గొనేందుకు వస్తున్న అపుంభావ సరస్వతిని వీక్షించి ఇంటికి తోడ్కొని వచ్చే భాగ్యమబ్బిందన్న ఆనంద మింకొక వంక నన్ను ముప్పిరి గొన్నవి.

మర్నాడుదయం స్టేషనులో పచ్చని పండుతమలపాకులా సుకుమారమైన గాత్రంతో శోభిల్లే శర్మగారిని దర్శించి భక్తితో నమస్కరించాను. వారు దీవించారు నన్ను.

మా యింటనే బస... ఆ పిదప ఉత్సవ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. దేవస్థానం హైస్కూలు ఆవరణలో జరిగిన ఒకనాటి సభలో వారు కచేరీ చేశారు. ఆ సుకుమార గాత్రానికి తగిన గాత్ర సౌకుమార్యంతో నాడు వారు ''నిత్యాత్ముడై యుండి నిత్యుడై వెలుగొందు'' నన్న కీర్తననాలపిస్తుంటే సభాంగణ మంతా పరవశించి పోయింది. ఒక క్షణం నాకాయనలో అన్నమయ్యను దర్శించిన అనుభూతి కలిగింది. నాకే కాదు ఆ క్షణాన నా చుట్టూ

వున్న వారికీ అదే **అనుభూతి– అవును** కదూ! అనుకొన్నాము. అది నా జీవితంలో ఒక మరపురాని సంఘటన.

పిదప ఎన్నో తడవలు తిరుపతిలోను, వారు హైదరాబాదు వచ్చినప్పుడు, దర్శించి స్ఫూర్తిని పొందాను. ఆశీర్వదించి వారు తాళ్ళపాక కవులను గూర్చి నేను వెలువరించిన గ్రంథాలకు నా కోర్కెపై వ్రాసి పంపిన మున్నుడిని కన్నుల కద్దుకొని స్వీకరించాను.

రాళ్ళపల్లివారి పవిత్ర స్మృతికి అంజలి ఘటిస్తూ వారి లేఖలివి - నాయన గారికి వ్రాసినవి ప్రకటిస్తున్నాను– వేటూరి ఆనందమూర్తి.]

• •

బ్రహ్మశ్రీ మండితులు శ్రీ ప్రభాకరశాస్త్రిలవారి
సన్నిధిని ప్రణామ సహస్రములు. ఉభయకుశలోపరి.

తమ జాబు చేరినది. 'సుమారు రెండేండ్లు' కావు. మూఁడు నాలుగే అయియుండును తమ పుస్తకము తెచ్చి. క్షంతవ్యుడను. అప్పుడే కొన్నాళ్ళలో పూర్తిగా చూస్తిని. గ్రంథం గుణంలో సామాన్యం. వ్రాత తప్పులు, ఛాయా దోషాలు, గ్రంథ పాఠాలు నాకు చాలా చిరాకు చేసినవి. ఇటువంటి పనికి చేయి వేయడం ఇదం ప్రథమం గనుక– మీదు మిక్కిలి తాము గూడా దాని విషయంలో అంత ఉత్సాహాన్ని చూపలేదు. పై కారణాలతో గ్రంథాన్ని[1] మూలకు వేసితిని. కాని పోగొట్టలేదు. ఈనాడే రిజిస్టరు ద్వారా పంపుకొన్నాను. అందిన వివరం తెలుప వేడినాను.

అందందు నాకు తోచిన కొన్ని మార్పులు, ఛాయలు, సూచించినాను. అది యెందుకైనా తరమౌనో లేక గ్రంథాన్ని మరింత చిక్కు చేయునో తెలియదు. తాము నిర్ణయింప గలరు.

---

1. రసియపాసణమ్ అను ఈ గ్రంథము వ్రాత ప్రతి మాకడ నున్నది. అందందు రాళ్లపల్లివారి చేతివ్రాతను గుర్తింపనగును.
   చూ బ్లాకులు (1–3; 196–199 అంకములు.) (పుట 118)

శ్రీ

1135 కృష్ణమూర్తిపురం.
మైసూరు. 29.6

బ్రహ్మశ్రీ పండితులు శ్రీ ప్రభాకర శాస్త్రులు గారి
సన్నిధికి ప్రణామపూర్వకములు. ఉభయకుశలోపరి.


తమ జాబు చేరినది. 'సుమారు రెండు నెల్ల' కాదు. మూడు నెల
లకే [illegible] తమ పుస్తకము తెచ్చి ఇచ్చినందుకు కృతజ్ఞుడను. ఇప్పుడే క
న్నడములో [illegible] ముద్రించినారు. గ్రంథం నా దగ్గర [illegible]. [illegible]
లు, [illegible], గ్రంథ [illegible] కొరకు చాలా [illegible] చేసిన
[illegible] చేయుటకు [illegible] ఇరం ప్రథమం [illegible]. [illegible]
[illegible] చాల విషయములో ఇంత ఉపయోగించిన [illegible]. [illegible]
[illegible] గ్రంథాన్ని [illegible] చేసినది. [illegible]
[illegible] ఇంకా [illegible]. అందుకని [illegible] తెలుపు
[illegible].

అందుచేత నాకు తోచిన కొన్ని మార్పులు, ప్రాంతాలు, సూ
చనలు కూడా. అది తెలుగుననైనా తత్సంబంధమైన గ్రంథాన్ని [illegible]
త చెప్పి చేయుటకు తెలుపుచున్నాను. తాము క్షమించవలెను.

'లీలావతి' ప్రచురించు శుభవార్త చాలా సంతోష
మిచ్చింది. ఈ రోజుల్లో అది సామర్థ్యవంతమైన [illegible] అర వద
లు [illegible]. తమ ప్రయత్నానికి మరొక [illegible] దర్శనము [illegible].
తప్పక గ్రాంధిక [illegible] [illegible] దృష్ట్యా [illegible]
[illegible] [illegible] [illegible] [illegible].

సరస్వతీ ప్రసన్నురాలు కావున నా చేతిలో [illegible] దార [illegible]
చక్కగా [illegible] కొన్ని [illegible] మాత్రం [illegible]
పురాతనంబైన లభిస్తున్నవంతే. ఇవి ఇంకా పరిశ్ర
మాధారమే [illegible] [illegible] [illegible] భగవంతుని

'లీలావతి' ప్రతి చేయించే శుభవార్త చాలా సంతోష మిచ్చింది. ఈ యుగంలో అది సూర్యరశ్మిని చూడగల ఆశ వదలుకొని వుంటిని. తమ ప్రయత్నానికి మా అనంత ధన్యవాదాలు. తప్పక నా కొక ప్రతి తాము వ్రాయించ గల్గితే ధన్యుడను. దాని వ్యయమును వహించుకొందునని విన్నపింప బనిలేదు గదా!



(చూ. పాదసూచిక పుట. 116)

196.

అపరిచఅఉడసులఅణాణ చేంతి అసమఅం సణేహా పరి
వడ్ఢఇ
కులఅణాణం పుణ ణేహో అణ్ణారాఇణ్ణో తరంగోవ్వ
అపరిచయాత్ సుజనా స్నేహపరివృద్ధమ్
కుజనానాం పునః స్నేహః అబలాహ్నాక(ః) స్తరఙ్గ ఇవ.

197.

దంసణసముచ్చు ఆపి దట్ఠుమ్ పరిఅణాతిలోహిఆంగోప
సేహాణ్ణ సమ్వారణ ఛ్చిఅ పిఅసంగమలాలసం హిఅఅమ్
దర్శనసముత్సుకాయాః ద్రష్టుం పరిజనతిరోహితాఙ్గ్యాః
ప్రియసంగమలాలసం హృదయమ్

198.

హారిసంసురుద్ధలోఅణా జుఅతేహి ణాపేచ్ఛిఅం ముహఖర్తూ
అవ్వం
రోమంచఅంగిణే ఉ ఉఅజణణ లద్ధం సుహం ణ పరిరమ్బో
హర్షాశ్రురుద్ధలోచనయా న దృష్టం ముఖారూపమ్.
రోమాఞ్చకణ్టకోత్పీడితతన్వా లబ్ధం సుఖం న పరిరమ్భే.

199.

కహాతం సుణామి ణఆ పదీసఇ దంసణాఅంచఅదిట్ఠేఓ
జంపుణ హిఅఏణ సమం సుణామి పలోఏమి అంచేఅ
కథితం శృణోమి న తతః పశ్యామి దర్శితం చ దృష్ట్వైవ
అనుభూతహృదయేన సమం శృణోమి పశ్యామి తదేవ.

సరస్వతీ స్తన్యమునకు నోరువేసినాను గాని ధార ఎక్కడ చప్పరించినా వట్టిపోయి కొన్ని బిందువులు మాత్రం నాలుక తడపు మాత్రానికి లభిస్తూ వున్న వంతే. ఐతే ఇందాకా పరప్రేష్యతా భార మెక్కువ లేక నెమ్మదిగా నా కాలాన్ని భగవంతుడు త్రోసినాడు. కాని ఇక ఆరు మాసాలలో ఉద్యోగ నివృత్తి. ఇప్పుడు జరిగేదే 'బిషా' వర్షం. తరువాత ఆ నాల్గు బిందువులను కూడా 'దుష్పూరోదర' పూరణాయ, అంగడికె త్తవలసి వస్తుందేమో! ఎట్లో ఎక్కడనో ఏమీ పాలుపో కున్నది.

ఈ నడుమ తాళ్ళపాక అన్నమయ్యగారి పదాలను చూస్తున్నాను; వాటి రసభావములకు ముగ్ధడనైనాను. వాటికి వారిచ్చిన రాగాలలోనే— కొన్నిటి కైనా— మెట్లు అమరించే ప్రయత్నం చేస్తున్నాను. సుమారు ఒక శతకం ముగిసింది. దేవస్థానం Epigraphist మరి Archaeological Assistant- ఇద్దరు చేరి ఆ గ్రంథాన్ని గ్రచ్ఛపౌద చేసివేసినారు. ఎన్నియో సందేహాలు. ఈ సమయంలో తిరుపతిలో మీ వంటి వారివద్ద ఉండియుంటే ఎంతో లాభముండేది. నేనే యథాశక్తి యథౌచిత్యంగా కొన్ని మార్పులు చేసుకొన్నాను. శ్రీ వేంకటేశ్వరుల సంకల్పముంటే ఇక రెండు మూడు నెలల లోపల వారి దర్శనానికి రావలసి వున్నాను. అప్పుడు ఎన్నో సందేహాలు— అన్నీ కూడా— తీర్చుకోగలనని నమ్మినాను. ఇప్పటికి మరొక్కసారి క్షమాపణ వేడుతూ ఇవే నా నమస్కారాలు సమర్పిస్తున్నాను.

భవదీయుడు.

(సం॥) రా. అనంతకృష్ణశర్మ

(తా॥క)

అన్నమయ్య పదాల పునశ్శోధన ప్రయత్నం
ఏమైనా తలపెట్టినారా? కాని మీ వంటి పండిత
ప్రకాండుల శ్రద్ధాళుత్వాన్ని ఉపయోగించుకొనే
అదృష్టం తిరుపతి కోవెలవారి కున్నదనే నమ్మకం చాలదు.

• •

1136 కృష్ణమూర్తిపురం, మైసూరు
16—3—49

పూజ్యులకు ప్రణామ సహస్రములు
ఉభయకుశలోపరి

పీఠిక కన్నులు చల్లగా వచ్చింది. నేను రేడియో ప్రసంగానికై బెజవాడ వెళ్ళి మొన్న వచ్చినాను. ఇప్పటికి రెండుసార్లు సాంతంగా చదివాను. అన్న

మయ్యే కవిత దినే దినే నన్ను పరవశీకస్తూరి ఉన్నది. దానిని యథోచితంగా పొగడ్త అసాధ్యం... మరి మీకన్న చక్కగా ఎవరు గాని పొగడ లేరు. అందులో ఉదాహరించిన కొన్ని కీర్తనలను స్వరపరిచే ప్రయత్నం చేస్తాను. ఎన్ని చేయగలనో చెప్పలేను. ఒక్కొక్క పాట అరగంటలో ముగియును. మఱి కొన్ని వారాల తరబడిగా నెమరువేసినా చక్కబడవు.

మీవారు వైస్ఛాన్సలరు గారికి వ్రాసినారు. వారి నుండి నాకు జవాబు వచ్చింది. నాకు హక్కుగల రజా ఉపయోగించుకొని పోయి రాగలవా? అని అడిగినారు! నేను ఎక్స్టెన్షన్ కాలంలో ఉన్నాను. ఇప్పుడు నాకు సగం జీతం మీద ప్రివిలేజి సెలవు తప్ప వేరు సెలవుకు హక్కు లేదు. కనుక అది సాధ్యం కాదని, పనిపాటలులేని పరీక్షల కాలంలో నాయీ ప్రయాణమును O.O.Dగా భావించి ముదలయిస్తే సంతోషంగా పోయి రాగలననీ ప్రతి వ్రాసినాను. ఇది యిక్కడి కుమ్మరి తిమ్మక్క దానం కథ. నేనెవరికీ పూజారిగా ఇది వరకూ బ్రదుక లేదు. ఇప్పుడా ఆగమాన్ని నేర్చుకోలేను. ప్రిన్సిపాలు యోగ్య వ్యక్తి కనుక అట్లే నా కవకాశం లభిస్తుందని నమ్మినాను. ఇందుపై శ్రీ వేంకటేశ్వర సంకల్పం. ఎట్లూ ఏప్రిల్ ౨-౩-౪లో అక్కడికి నేను రావడానికి ఎవరి దాక్షిణ్యమూ పనిలేదు. సెలవు దినాలు గనుక. మరి ఆలోచించితే అంతకు ముందుగా నేను వచ్చినా మీకుకాగల ఫలము స్వల్పం; శ్రమయెక్కువ. నాకేమో కొన్నాళ్లు విరామంగా మీ సహవాసంలో ఉండగలిగే మహాఫలమున్నది. ప్రయత్నిస్తాను.

ముందుగా డబ్బు ఈ వరకూ నాకేమీ రాలేదు. కాని తొందర లేదు అక్కడనే తీసుకొందును. కాని ఒక్క మనవి. నేను నా భార్యతో రాగలనని వ్రాసితిని గదా! కుటుంబ స్వభావం పెరుగుట. నా దౌహిత్రుడు చిరంజీవికి తల నీలాల ముడుపు చెల్లించవలెనని; ఈ ఉత్సవం కూడా చూడవలెనని; నా కూతురు నిర్ణయించింది. కనుక నాది 'సకుటుంబ సపరివార సమేత' యాత్ర కాగలదు. కాబట్టి ప్రయాణ భృతిక్రింద కొంత ఉదారంగా మీరు నాకు డబ్బియ్య గలిగితే సంతోషింతును. ఏ పథకాన్నిబట్టి మీరు భృతిని నిర్ణయింతురో యెఱుగను. మేమంతా రాకపోకలు రెండవ క్లాసులో చేయక విధిలేదు. అందరి సెలవులూ భరింపుడని కాదు నా ప్రార్థన. నాకు మాత్రమే డబ్బల్ సెకండు క్లాసు ఖర్చు లిచ్చిన జాలును. ఈ మాట అడుగుట ఉచితమో కాదో నిర్ణయం మీది. బద్ధుడను.


అక్కడ లోకల్ ఫండు ఆఫీసులో ఆడిటరుగా మా బంధువు సి.ఎస్. రంగాచార్యులనే ఆయన కలడు. అతడు 'బ్రహ్మచారి'. లేకుంటే బస భోజనాదులకు నా వలన మీ కేతొందరా ఉండియుండదు. ఆ విషయమై మిమ్మును కలుసుకొని పై యేర్పాటులలో మీకు సహాయముగా పనిచేయుమని ఆయనకు వ్రాసినాను. మొత్తానికి మా వలన ఈసారి తమకు క్షోభ సుమారుగానే ఉండును. విధిలేదు యూనివర్శిటీవారి నుండి జవాబు రాగానే మనవి చేసికొందును.

సంకుసాల నరసయ్య తాళ్ళపాక వాడేమో అనే సందేహం నిజంగా సహేతుకమే. సంకుసాల— సుంకసాల— సుంకేసులల పరస్పర సామ్యం గమనింప వలసినదే. 'సుంకేసుల' అనే నిర్గంధమై వివిధ వర్ణాత్మకమైన పుష్పసమృద్ధి గల మ్రాను మన దేశంలో పలుచోట్ల తాము చూచి యుందురు. చింతలమఱ్ఱి మొదలగు వానివలె ఆమ్రాని పేర కొన్ని గ్రామాలు వెలసి యుండును. కాని కవికర్ణ రసాయనం రంగనాథుని కంకితం. కవి తాళ్ళపాకవాడైతే తిరుపతి దైవాన్ని స్మరించక పోవుటకు కారణ మూహింప వలసి యున్నాము. ఇట్టి మహానుభావుడగు తండ్రినైనా అతడు పేర్కొనలేదు. శ్రీరామకృష్ణ కవిగారి కిటువంటి విషయాలలో వార్ధకం చాలా ఏండ్ల క్రిందనే వచ్చింది. మాట మన్నించండి.

మరల విన్నవించుకొందును.

ఇత్యనంతనతయః

(సం॥) రా. అ.కృ. శర్మ.



తిరువూరు
16—9—30

బ్రహ్మశ్రీ వేదమూర్తులయిన వే. ప్రభాకరశాస్త్రులువారికి వేమూరి సీతారామ అనేక నమస్కారములు చేసి చేయంగల విన్నపములు. ఇంతకాలము ఉత్తరము వ్రాయకుండుటకు నన్ను క్షమింతురుగాక. ఇప్పటికి సుమారు నెల రోజుల క్రింద బదిలీయై నేను చి॥ పిల్లలతో సహా ఇక్కడకు వచ్చినాను. ఇప్పుడిప్పుడే నిల్కడ చిక్కుచున్నది. అనుదినము ఇరుప్రొద్దుల ప్రాక్టీసుకు ముందు మిమ్ము స్మరించుచునే యున్నాము. కాని యుత్తరము వ్రాయుటకు గొంచెము అశ్రద్ధయైనది. ఈ నెల రోజులలోనూ రెండు మారులు మా యధికారి ప్రసిడెంటు ఇక్కడికి రావటం తటస్థించెను. ఊరుకొత్త. మహారణ్య మధ్యము, సామాను వగైరాలు చేరుట కష్టమాయెను. ఈ నడుమ రెండుమూడు పూటలు, "ప్రాక్టిస్" కూడ చేయజాలకపోయినాను. చి॥ మీ గురుప్రసాద్, చి॥ సుందర శాస్త్రి, చి॥సౌ॥ మీ పెద్దమ్మాయి వగైరా మీరెల్లరు కుశలులుగదా? శ్రీశ్రీ ప్రణతార్తి హరాచార్యులుగారు, శ్రీశ్రీ శంకరముగారు వగైరా మిత్రులు సుఖులా? శ్రీ ఆచార్యులుగారికి నా నమస్కారములు దెల్పుడు. కుంభకోణము నుండి యుత్తరములు వచ్చుచుండెనా? విశేషములేమి? ప్రాక్టీసు ప్రారంభించిన తోడనే శరీరము ఊగుచుండును. ఈ సంగతి వెనుకనే తెలియపరచికొన్నాను. మరి విశేషములు లేవు.

"ప్రాతంప్రీతి తొలంగె, గ్రొత్త నరయన్ రాదయ్యె మేలింక నే
బ్రాంతిన్ నిశ్చలతైకతానతలు మత్స్వాంతమ్మునన్ హత్తవో
పాతక్య గణినో కతమ్ము తెలుపం బ్రార్థింతు నిక్కమ్ముగా
నా తండ్రీ నను నేల వచ్చిన జగన్నాథుండవే చూడగన్"

మీ ఆఫీసులో నొడుదుడుకులేమియు లేవుగదా? ఇది మన్యస్థలమని వాడుక. నాయారోగ్యము ఎట్లుండునో. చి॥ మా అమ్మాయి కులాసాగా నున్నది. చి॥ మా అల్లుడు ఈ ఏటికి నిర్వ్యాపారుడుగనే యున్నాడు. చి॥ మా తమ్ములు పిల్లలు సుఖులు. బ్రహ్మశ్రీ మీఅన్నగారియు మీతమ్ములయు క్షేమ సమాచారములు

తెలియుచుండెనా ? గం॥ మీ అమ్మగారు వగైరాలు కళ్ళేపల్లిలో సుఖముగ నున్నారుగదా ? విశేషములన్ని వివరముగా నొక యుత్తరము వ్రాయుడు. దయ యుంచుడు.

చిత్తగింపుడు
వే॥ సీతారామశాస్త్రి

Address :
బ్రహ్మశ్రీ వేదమూర్తులయిన వేటూరి ప్రభాకరశాస్త్రిలుగారికి,
15, వేంకటరంగపిళ్ళ వీధి,
ట్రిప్లికేన్, మద్రాసు

• •

భీమవరం
శ్రీగురువర్యులకు నమస్కారములు. 23జనవరి, 1934

మేము చెన్నపురి నుంచి వచ్చి యిప్పటికి తమకు ఉత్తరం వ్రాస్తున్నాము. ఆలస్యానికి క్షమించండి అని వేడుకొంటున్నాము. సుబ్బారావు గుంటూరులో ఆగి చి॥ సౌ॥ భార్యను బిడ్డలను భీమవరం తీసుకొనివచ్చినాడు. ఆమె కులాసాగా తిరుగుచున్నది అతను ప్రతిదినము రెండువేళలా ప్రార్థన చేస్తూ వున్నాడు. అతనికి ఇప్పుడిప్పుడు మనోహరమైన దృశ్యాలు కనుపిస్తున్నవి. కళ్లలో, తలలో ఏదో జరుగుతున్నది. ప్రార్థన అయ్యేటప్పటికి తల బరువెక్కుతూ ఉన్నది. కానీ చూపులో ఏమియు మార్పులేదు. అతని భార్యయు అతనితో కలసి చేస్తున్నది. ఆమెకు ఎంతయో నయముగా ఉన్నది.

రాను రాను మాకెంతయు గురి కుదురుతూ ఉన్నది. సత్యపుంజము ఏమి చేయునో ?

బాపిరాజు విషయములో ప్రార్థన సరిగా జరుగుట లేదు. ఇప్పుడు కొంచెము దీక్షగా చేస్తున్నాడు. అతనికి ఏ దృశ్యములు కనపడుట లేదు కాని ప్రార్థన జరిగిన వెనుక మనస్సు మాత్రము చాలా కుదుటపడి దేహారోగ్యము బాగా అవుచున్నట్టు కనబడుచున్నది.

తమరు మాకు ఏమి సలహా ఇచ్చెదరో ఎదురు చూస్తున్నాము. చలి తీవ్రముగా ఉండుటచే మేమిరువురము ఉదయమున కలిసి ప్రార్థన చేసికొనుటకు వీలుకాకున్నది. బాపిరాజు కుటుంబము గుంటూరులోనే ఉన్నారు. వారందరు కొద్ది దినములలో ఇచ్చటకు వస్తారు.

కమలాకరరావునకు, అంకినీడుగారికి, అప్పారావుగారి భార్యకు సంపూర్ణముగా నిమ్మదించుచున్నదని తలుస్తాను. వారి సంగతి వ్రాయించ ప్రార్థితులు. మన మిత్రులందరకు నమస్కారములు అఖండ సత్యము అందరినీ రక్షించుగాక అని ప్రార్థిస్తున్నాము.

మాయిరువురము దృఢదీక్షతోను, సంకల్పముతోను ఉన్నాము. మాకు మనస్సులో ఎట్టి అనుమానము ఆవంతయు లేదు తమ ఆజ్ఞ 'తూ చా' తప్పక పాలింప బద్ధకంకణులము, తమ ఆజ్ఞకు, మేము చేయవలసిన కర్తవ్యమునకు, తమ కడనుండి జాబుకు ఎదురుచూస్తున్నాము. మార్చినెల 22వ తారీఖునాటికి తాము సెలవిచ్చిన మార్పు జరుగునని నిశ్చయమైన, నిర్మలమైన నమ్మకము పూర్ణముగా సుబ్బారావుకు కలదు.

కంటిలో 'ఆట్రిఫిన్' మందు ఇదివరకు వేయుట ఎట్లాగో అలాగునే వేయవలసి వస్తున్నది. అదియైనను అత్యావశ్యకమైనప్పుడే వేసుకుంటున్నాడు.

నమస్కారములు తమ పాదములకడ
అడవి బాపిరాజు

తా॥క॥ సుబ్బారావుకు- 18-1-34 లక్ష్మివారం పగలు
2-30 గంటలకు సుబ్బారావు కష్టమగు
ప్రసూతికేసుకు వెళ్ళి పిల్లను లాగివేసినాడు. అప్పుడు
చేయి చీరుకొన్నది అందుచే దేహమునవిషముచే సెప్సిస్ 'వ్యాధి' అంకురించి
రాత్రి అంతయు బాధపడినాడు. మరునాడు వలయు చికిత్స రెండు
గాఢమైన (ఇంజక్షనులు) చేయించుకొన్నాడు. కాని Reaction వచ్చి
శుక్రవారం అంతయు బాధపడినాడు. రాత్రి మనస్సు ఎక్కడికో పోయి
నట్లు బాధపడినాడు. తెల్లవారి జ్వరము తగ్గి నయమైనది. (శనివారం)
ఖులాసాగా ఉన్నాడు. ఇంకను నీరసము కొంచెముగా ఉన్నది. (ఈ లేఖలో మీది భాగమునబాపిరాజుగారు ఒక చక్కని చూ.బ్లాక్(లైన్‌స్కెచ్ వేసినారు- సం॥)

23–1–42

అయ్యా! విజయనగరం

చాలా రోజులనుంచి మీ క్షేమ సమాచారము తెలియలేదు. వ్రాయించ కోర్తాను. భరత నాట్యశాస్త్రము అభినవ గుప్తుని వ్యాఖ్యానముతో నున్న మొదటి భాగము (7 అధ్యాయముల పర్యంతము) ఏ కంపెనీయందును దొరకలేదు. దానిని మానవిల్లి రామకృష్ణ కవిగారు ఎడిట్ చేసినారట. గనుక దాని కాపీలేమైన వారివద్దగాని వారి ఎరుకలోగాని ఉండవచ్చును. ఎలాగునైన ఒక కాపీ సంగ్రహించి వి.పి.పి ద్వారా పంపగోరెదను. మాకు కావలసినవి మొదటి ఏడధ్యాయములు మాత్రమే. మరియొక విషయము నేను ఇచట నద్వైతసభ నొకదాని నేర్పాటుచేసి దానిపక్షమున నొక గ్రంథాలయము స్థాపించితిని. అందుకు నా పుస్తకముల నన్నిటిని ఇచ్చితిని. మరికొందరు కూడ అట్లే ఇచ్చిరి. మొత్తముపై 700శాస్త్రగ్రంథములు కావ్యనాటకాలంకార గ్రంథములు సుమారు నూరు తెలుగు గ్రంథములు సమకూరినవి. మీరు మీ రచించిన గ్రంథముల కొక్కొక కాపి ఇంకా మీ దగ్గర సమకూరిన గ్రంథములలో రెండేసి మూడేసి కాపీలున్నచో వాటిలో నొక్కొక కాపీ చొప్పున పంపగోరెదను. నా మిత్రులందరి పేరులు ఈ గ్రంథాలయముతోసంబంధించి యుండవలెనని నా కోరిక. ఇటుల నా మిత్రులందరి పేరను వ్రాసితిని. కొందరు పంపియున్నారు. కొందరు పంపెదమని బదులు వ్రాసియున్నారు. మీ పిల్లల అందరి క్షేమములు వ్రాయించవలెను ఇచ్చట నందరు క్షేమము.

(సం॥) తాతా సుబ్బారాయశాస్త్రి

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు– శ్రీ వెంకటేశ్వర సంస్కృత పాఠశాల, తిరుపతి. చిత్తూరు జిల్లా.

కె. వెంకటస్వామినాయుడు
బి.ఏ.బి.యల్. ఎం.ఎల్.సి.
ఫోన్ 2132

అప్పాగార్డెన్సు
కిల్పాక్-మద్రాసు.
5-4-49

అయ్యా!

మేము సుఖముగా పట్నము చేరితిమి. మీ దయవలన, రెండుదినములు, బ్రహ్మానందముగా అనుభవించితిమి. తాము వైష్ణవలోకమునకు మహోపకార మొనర్చితిరి. శ్రీనివాసుని విఖ్యాతి హెచ్చుపరచితిరి మీ మహాశక్తి చేత వాన వలన ప్రమాదములేక, సభను, నిర్విఘ్నముగా జరిపితిరి. వయస్సుచెల్లిన వారైనను యువకునివలె సమస్త కార్యములు నిర్వహించితిరి. మీవంటి పరమ భక్తులు భాగవతాగ్రేసరులు దేవాలయ ఆస్థాన పండితులుగ నుండుట వేంకటేశ్వరుని భాగ్యము. ఆ కరుణామూర్తి మీకు ఆయురారోగ్యము లిచ్చుగాత.
"Gems from Telugu Poets" - ఈ రత్నములు సమకూర్చి మాకీపలసినది మీ భారము. అన్నమాచార్య చరిత్రము, ఈ రత్నమాల, తాము శ్రీనివాసుని కర్పించు అమూల్యాభరణములని దేశము మిమ్ముల నెప్పుడు నుతియించును.

తప్పులు మన్నించవలయును.

ఇట్లు దాసుడు
(సం॥) కె. వేంకటస్వామి.

* * *

TELEGRAM D. H. M
Kanchipuram 27 - 8.5 Received at 8-30
Reply Paid Date Stamp 27 Jan. 50.

To

Prabhakara Sastri Varu—TIRUPATI.

SON-IN-LAW DANGEROUS DELIRIUM. PRAY BLESSINGS.

KALYANAM C/O KANNAPPA MUDALIAR KANCHIPURAM.

Reply Sent

TREATING. INFORM PROGRESS BRING HIM HERE IF POSSIBLE

Telegram Dt. 27-1-50 PRABHAKARA SASTRI.

Time 1-30 P.M.

Kanchipuram
27-1-50

Dear Sastri Varu

My Son-in-Law came to his senses at 2 p.m. Now he is calm. But urine and bowels obstructed. Stomach becomes bloated if urine gas are not taken. Pray blessings & reply. With namaskarams. Thanks for your treatment.

Thanking you,
Kalyanam

Postal
Date Stamp
27 Jan. 50
5-15 P.M.

* *

Conjeevaram
31-1-50

Dear Sri Sastri Varu,

Safe. Glad to state my Son-in-Law is improving in health; with no troubles whatever but general weakness I can't find words to express my sincere feelings of gratitude to you for the wonderful treatment you have given which has a magic cure on my Son-in-Law's health. Even when he was unconscious he was uttering your name and now both mornings & evenings he begins his prayer with namaskaram to you. Pray blessings for complete cure. Doctor says he would not be in a position to move at least for a week and hence the dealy. With Pranams. Thanking you.

Yours Sincerely
Kalyanam

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT

NO. 7

X G - L 5 - 24 POSTAL STAMP
MADRAS - 22nd (22 Feb. 50)
TIRUPATI

PRABHAKARA SASTRY TIRUPATI

SON - IN - LAW VARADHADESIKACHARI
SUFFERING SAME ATTACK PRAY
BLESSINGS

KALYANAM

* *

3. Budriah garden street,
P.R. Sq. P.I. Madras.

Dear Sir,

I feel highly indebted to you for the wonderful treatment you gave which enabled my son-in-law to pass urine this morning. Now he is free from troubles. Thank you for your kindness & godspeed treatment.

Once again thanking you

Your Sincerely.
(Kalyanam) P.B. Srinivasaraghavan

• •

INDIAN POSTS AND TELEGRAPHS DEPARTMENT

Maharani Peta 21—9.45 21-6-50 (Stamp)
RP. Pd. Rs. Two.
VETURI PRABHAKARA SASTRY GARU - TIRUPATI

CONDITION AS PREDICTED HUNDRED SEVEN
SIXTH DAY, BOTH PRAYED, ANNAPURNA SAW YOU
BLESSING ADVISING TREATMENT IN PRESENCE
AT TIRUPATI. TREAT SAVE AND ADVISE
RAMAKRISHNA

Care Sriram
REPLY SENT : 21-6-50 2 P. M.
TREATING IMMEDIATE RELIEF BRING HER
TIRUPATI IF CONFIDENT. PRABHAKARA SASTRY

MADRAS 26 - 12.45 Stamp 26 JUN 50
XR P. Pd. Re. One Recd. 14 Hrs.

VETURI PRABHAKARA SASTRI -TIRUPATI
WIFE MENSES WIRE IF MAY
BRING TOMORROW BOMBAY EXPRESS.
RAMAKRISHNA

3 SOUTH STREET SRIRAMNAGAR
ALWARPET - MADRAS

REPLY SENT
SEE LETTER DOCTOR BALASUNDARAM

• •

MAHARANIPET 28 - 9.10 (Stamp) 28-6-50
X RP - Pd. Rs. Two
VETURI PRABHAKARA SASTRI GARU - TIRURATI

SALUTATIONS YESTERDAY NORMAL
MORNING HUNDRED SEVEN POINT FIVE.
PLEASE PRAY. SAVE BOTH PRAYING
STARTING AS EARLY AS POSSIBLE
RAMAKRISHNA

REPLY SENT
TREATING, INSTRUCTIONS ALREADY GIVEN.
PRABHAKARA SASTRI

* *

ఎమ్ కాళిదాసు బి.ఏ.బి.యల్ 3 సౌత్‌స్ట్రీట్ శ్రీరామ్‌నగర్
అడ్వకేటు ఆళ్వార్పేట. మద్రాసు
29.5.50

శ్రీశాస్త్రిగారికి,

బాపట్లలో ప్రాక్టీసుచేసే అడ్వకేటు కాళిదాసు నమస్కారములు. త.
నా భార్యకు 5 నెలలనుండి జబ్బుచేసి పై ఎడ్రసుగల ఇంటిలో నుంటు

న్నాము. నేను శ్రీశ్రీశ్రీ మాస్టరు సి వి.వి. వద్ద ఉపదేశము పొందినవాళ్ళలో నొకడను. తమకు జ్ఞాపకము ఉన్నానో లేదో సందేహము. నాతోపాటు శ్రీ వెలగపూడి సుబ్బారావుగారుకూడా శ్రీశ్రీశ్రీమాస్టరుగారివద్ద ఉపదేశము పొందియున్నారు.

నా కోడలుకి 15 రోజుల నుండి 104 మొదలు 107 వరకు జ్వరము వచ్చుచున్నది. అసలు లో ఆమె హిస్టీరియా.... అయివున్నది. తమను ట్రీట్ చేయమని కోరుచూ మొన్న wire పంపియున్నాను. ఏమియునయము కనుపడ లేదు. సం॥ కాళిదాసు

* *

దూర్వాసుల శీతారామమూర్తి

విశాఖపట్నం

ఆర్యా! 15.7.50.

తమవద్ద శలవు పుచ్చుకొని చెన్నపట్నం మీదుగా విశాఖపట్నం చేరినాను. చి॥ అన్నపూర్ణ క్షేమమని తలుస్తాను. మీరు ఆమెను పునర్జీవితురాలు చేసినారు. మేమందరము మీకు అనేకవందనములు చేయుచున్నాము. తమరు శలవిచ్చిన వస్తువులు శ్రీ దివాను (జయపురం)గారికి వ్రాసినాను. అవి రా వేగమే పంపించుతాను. డాక్టరుపేర్రాజుగారు మీరు చి॥ అన్నపూర్ణకు చేసిన మహోపకారం విని చాలాసంతోషించినారు. మేమందరము మీకు వందన సహస్రములు అర్పించుచున్నాము.

ఇట్లు విధేయుడు

(సం॥) దూ॥ సీతారామమూర్తి

బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు,
రామకోవిలవీథి (తూర్పు) తిరుపతి.

యం. రామకృష్ణ
అడ్వకేటు

7/15 ఎడ్వర్డ్ఎలియట్స్‌రోడ్డు
మద్రాసు 16.7 50

మాస్టరు C.V.V. నమస్కారములు

ఆర్యా! గురువరేణ్యా

తమ పాదములకు నమస్కరించి వ్రాయునది ఏమనగా— నిన్నసాయంకాలము అన్నపూర్ణయు నేను కులాసాగా చేరితిమి. ఇవ్వాళ ప్రొద్దున ఒక గంట ప్రార్థించగా తనకు రాజ్యలక్ష్మి కనుపింపలేదట, గాని, బావ ఎట్లు చూచుచున్నాడు అని మాటలు పలికినట్లు చెప్పుచున్నది. పొద్దున మంటలు వచ్చినట్లున్నూ దోకువచ్చి అంతలో వెళ్లి పోయినట్లున్నూ చెప్పుచున్నది. మరల ప్రార్థించాము.

తాము 18 ప్రొద్దున వచ్చెదరనుకొందును. 18 ప్రొద్దున స్టేషనుకు వచ్చెదను. తామంతయు కులాసా అని భావింతును.

భవద్విధేయుడు
(సం॥) మా. రామకృష్ణ

నార్లవారి లేఖలు

[ఇటీవల శ్రీ నార్లవారు మా 'మణిమంజరి' బ్రౌన్-ప్రభాకర వర్ధంతి సంస్మరణ సంచికను; ప్రస్తుతవారి ప్రచురణలను అందుకొని మాకృషిని ప్రశంసిస్తూ వ్రాసిన లేఖలివి.

ప్రభాకరుల యెడ నార్లవారికిగల గౌరవ భావాన్ని ఈ లేఖలు చాటుతున్నవి నార్లవారన్నా ప్రభాకరులకు ఎంతో ప్రీతి ఉండేది. ఇద్దరూ మానవతావాదులే. —సం॥]

1985

శ్రద్ధాంజలి

కవి, సహృదయుడు, నాటక రచయిత, విమర్శకుడు, వాఙ్మయారాధకుడు, ప్రపంచ ప్రఖ్యాతి నార్జించిన పత్రికా సంపాదకుడు అయిన నార్ల వెంకటేశ్వరరావుగారి మృతివల్ల తెలుగు దేశానికీ భారత భూమికీ కలిగిన లోటు ఎన్నటికీ తీరేదికాదు అక్షర ప్రపంచమున ఆయన కలం ఆగినా గళం మాత్రం మూగవోదు.

నార్ల వారిని స్మరించి కీర్తిస్తూ వారి మృతిపట్ల సంతాప సూచకంగా మణిమంజరి బాష్పాంజలి ఘటిస్తున్నది—సం॥

Nov. 20, 1984

Dear Dr. Murti,

I had cataract surgery early last month. As I have yet to set my new glasses my sight is still rather dim. And yet I read with keen interest big chunks of the latest issue of Manimanjari.

Though he was a pioneer, C. P. Brown was no match to Prabhakara Sastri either as a man or as a scholar. In fact there are many features in Brown's character which make me believe that he was highly opinionated, snobbish, arrogant and querulous. While I admire him for his services to Modern Language and Literature, he was basically, I think, a plodding sort of a man, a mediocre in intellect and very poor in his perception. To my mind he does not come any where near Prabhakara Sastri. While Brown was a pigmy, Sastri was a giant. If people ....think otherwise it only shows that their critical faculties are not of a high order.

with best wishes

Yours Sincerely
(Sd/-)
V. NARLA

* *

V.R. NARLA

LUMBINI
HYDERABAD
Dec. 27, 1984

Dear Sri Guruprasad,


What an invaluable New Year gift you have sent me! I have greatly enjoyed and largely benefited by reading తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర and కామధేనువు కథ, both by your illustrious father, Sri Prabhakara Sastri.

They have enabled me to see yet another dimension of that multifaceted genius. He was as I now see a great master of Telugu Prose. I am particularly struck by the amazing felicity with which he moulded his style to suit the subject...he with his intimate knowledge of the life and literature of the last phase of our medieval age could have given us an account of the wars of that period using the military nomenclature of the period.

You and your Trust are doing wonderful work in presenting to the world the works of Sri Prabhakara Sastri, old and new. I wish you and your colleagues all success in your noble venture.

with kind regards

Yours sincerely
(Sd/-)
V. NARLA



అడవి బాపిరాజుగారి లేఖ (చూ. పుట 124–125)